25-7Pg1exHMNWJQEf.qxd:25-7Pg1exHMNWJQEf.qxd 1/1/02 6:30 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 176 పేజీలు: 12 వెల: 6.50

ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలి: రైతుల డిమాండ్

కమలాహ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

4లో

## ఎక్సైజ్‌లో భారీ అక్రమాలు
## రూ. 18 వేల కోట్ల నష్టం
### తప్పుచేసిన వారిని వదలం: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి: ఎపిలో ఎక్సైజ్‌శాఖలో గుర్తింపులోకి రాని అక్రమాలు ఎక్కువగానే జరిగాయని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు విడుదల చేసిన శ్వేత పత్రంపై అసెంబ్లీలో మాట్లాడుతూ సిఎం తెలిపినట్లు రాష్ట్ర ఖజానాకు ఎక్సైజ్ శాఖ వల్ల రూ.18వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. మద్యం కుంభకోణం కారకాలను కచ్చితంగా శిక్షించాలన్నారు.

తప్పుచేసిన వారిని వదిలేస్తే ప్రజాప్రతినిధులకు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదన్నారు. అమరావతికి రూ.15వేల కోట్లు కేంద్రం కేటాయిస్తే ఎంతో సంబరపడ్డామన్నారు. అదే ఎక్సైజ్‌శాఖ నుంచి ఖజనాకు రావాల్సిన రూ.18వేల కోట్లు వచ్చుంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. రూ.20వేలు లంచం తీసుకున్న ఓ సాధారణ ఉద్యోగిని శిక్షించగలుగుతున్నామన్నారు. ఇంత భారీ మొత్తంలో దోపిడికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదన్నారు. రాజకీయ నేతలు తప్పుచేస్తే శిక్షలు ఉండవా? అనే ఆలోచన సామాన్యుడికి కలుగకుండా చేయాలన్నారు. మద్యం వ్యసనం తగ్గించేలా డీ- అడిక్షన్ సెంటర్లుకు బడ్జెట్ కేటాయించాలన్నారు.

ఎక్సైజ్‌పై శ్వేత పత్రంపై సభలో ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణ రాజు, ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుల మాట్లా డుతూ గత ప్రభుత్వం అమ్మిన లిక్కరుతాగి ఎందరో మరణించారని, కొందరికి కిడ్నీలు దెబ్బతిన్నాయని, ఇందుకు బాధ్యులపైన చర్యలు కఠినంగా ఉండాలన్నారు.

## 'లిక్కర్ అరాచకం'పై సిఐడి
# విచారణ జరిపిస్తా



- గత ప్రభుత్వ మద్యం పాలసీలో ఎన్నో అక్రమాలు
- శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు
- అక్రమ అమ్మకాలద్వారా రూ. 3వేల కోట్లు పైగా నష్టం
- దీనిపై అవసరమైతే ఇడికికూడా సిఫారసు చేస్తాం: సిఎం చంద్రబాబు

విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి: ఎపిలో గత ప్రభుత్వ అరాచక, దోపిడి విధానాలకు పరాకాష్ట ఆనాటి మద్యం పాలసీ అని సిఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. శుక్రవారం మధ్యాహ్నం తరువాత ఎక్సైజ్‌శాఖపై సిఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేసారు. ఆయా అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్దున్నవాడెవ్వడు గత ప్రభుత్వం మాదిరిగా మద్యం పాలసీని అమలు చేయరన్నారు. ఎంతగా మద్యం మాటున గత ప్రభుత్వం దోచుకుందో, ఎందరి ప్రాణాలను చవకబారు బ్రాండులతో తీసిందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో జరిగిన మద్యం అక్రమాలపై సిఐడితో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ అంశంలో లోతైన విచారణ తరువాత అవసరమైతే ఇడికి సిఫార్సు చేస్తామని స్పష్టం చేసారు.

నేరస్తులు రాజకీయాల్లో ఉంటే జరిగే అనర్ధం ఎక్కువన్నారు. రాజకీయాలే నేరాలమయంగా మారుతాయన్నారు. నేరస్తుడే రాజకీయనేత, సిఎంగా ఉంటే ఎంతటి ప్రమాదకర పరిస్థితులుంటాయో గత అయిదేళ్లలో స్వయంగా చూసామన్నారు, గత ప్రభుత్వ దుర్మార్గపు విధానాలపై మేము మొత్తం ఏడు శ్వేత పత్రాలు విడుదల చేయాలనుకున్నామని పునరుద్ఘాటించారు, వీటిలో ఇప్పటికి నాలుగు విడుదల చేసామన్నారు. నేడు అసెంబ్లీలో విడుదల చేస్తున్న మద్యంపై శ్వేత పత్రంలో అన్ని నిజాలను పొందుపరిచామన్నారు. మద్యపాన నిషేదం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి అన్నింటిని మరిచారన్నారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలన్నారు. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చిస్తే ధరలు విపరీతంగా పెంచారన్నారు. అయినప్పటికి మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయిందన్నారు. ఎందుకు ఎపిలో భారీ ధరలు పెంచినా, వినియోగం పెరిగినా మద్యంపై ఆదాయం తగ్గిందో అర్ధం చేసుకోవాలన్నారు. ఎందుకని ఆలోచిస్తే పెరిగిన ఆదాయం వైకాంగ్రెస్‌పార్టీనేతల జేబుల్లోకి వెళ్లిందన్నారు. దేశంలో ఎక్కడైనా దొరికే లిక్కరు ఎపిలో లభ్యం కాలేదు. అయిదు టాప్ బ్రాండ్లు తరిమేసారు. చెల్లింపులో ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో ఆ కంపెనీలను వేదించుకు తిన్నారు. లోకల్ బ్రాండ్లు తీసుకుని వచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవీ అమ్మితే అవే తాగి పరిస్థితికి మద్యం తాగేవారిని తీసుకుని వచ్చారు. మద్యం అనేది ఒక వ్యసనం, పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా మార్చి జగన్ దోచుకున్నాడన్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దాంతో ఆయా శాఖలను

>>2

## మత్స్యకారుల కోసం జీవో 217 రద్దు
### -మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ, జులై 24, ప్రభాత వార్త ప్రతినిధి: మత్స్యకారులకు ఉరి తాడులా మారిన జీవో 217 ను రద్దు చేస్తున్న నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీలో ప్రకటించిన రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో భాగంగా శాసన సభ్యులు వనమూడి వెంకటేశ్వర రావు అడిగిన ప్రశ్నలకు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధాన మిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కుల వృత్తులపై ఆధార పడి జీవిస్తున్న అనేక మందిలో మత్స్యకారులు ప్రధానమని, అటువంటి మత్స్యకారులను గత వైఎస్సార్సీ ప్రభుత్వం దుర్మార్గపు నిర్ణయాలతో ఇబ్బందులు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల మెడకు ఉరి తాడు వేసిన జగన్ రెడ్డి తెచ్చిన జీవో 217ని రద్దుచేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. శాసన సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ గత ప్రభుత్వంలో మత్స్యకారులను ఏ విధంగా ఇబ్బందులు పెట్టారో వివరించి మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేసారు.

## ఎపి రైల్వేలకు
# రూ. 9151 కోట్లు
### రాష్ట్రంలో 100 శాతం విద్యుదీకరణ పూర్తి: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



గుంతకల్లు రైల్వే, జులై 24 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 2024-25 వార్షిక బడ్జెట్‌లో గరిష్ట స్థాయిలో రూ.9,151 కోట్ల రూపాయలను కేటాయించినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వర్చువల్ మీడియా సమావేశంలో న్యూ ఢిల్లీ నుంచి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సికింద్రాబాద్ నుంచి జీఎం అరుణ్ కుమార్ జైన్‌లతోపాటు డిఆర్ఎం విజయకుమార్, అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యు దీకరణ పనులు వందశాతం పూర్తి అయ్యాయన్నారు. రాష్ట్రంలో నూతన రైలు మార్గాల నిర్మాణానికి రూ.73,743 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. భద్రతా చర్యలలోభాగంగా 743ఆర్‌ఓబి, ఆర్‌యుబి వంతెనలను పూర్తి చేశామన్నారు. అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఆదోని, అనకాపల్లి, అనంతపురం, అనపర్తి, అరకు, బాపట్ల, భీమవరం, బొబ్బిలి, చీపురుపల్లి, చీరాల, చిత్తూరు, కడప, కంభం, ధర్మవరం, డోన్, దొనకొండ, దువ్వాడ, యలమంచిలి, ఏలూరు, గిద్దలూరు, గుత్తి, గుడివాడ, గూడూరు, గుణదల, గుంటూరు, హిందూపురం, ఇచ్చాపురం, కదిరి, కాకినాడ, కొత్తవలస, కుప్పం, కర్నూలు, మాచెర్ల, మచిలీపట్నం, మదనపల్లె, మంగళగిరి, మంత్రాలయం, మార్కాపురం, నడికూడి, నంద్యాల, నర్సాపూర్, నరసారావుపేట, నౌసాడా, నెల్లూరు, నిడదవోలు, ఒంగోలు, పాకాల, పలస, పార్వతీపురం, పిడుగురాళ్ల, పీలేరు, రాజమండ్రి, రాజంపేట, రాయనపాడు, రేణిగుంట, రేపల్లె సామర్లకోట, సత్తెనపల్లి, సత్యసాయి ప్రశాంతి నిలయం, సింహాచలం, సింగరాయకొండ, శ్రీకాళహస్తి, శ్రీకాకుళం, సుల్లూరు పేట, తాడేపల్లిగూడం, తాడిపత్రి, తెనాలి, తిరుపతి, తుని, విజయవాడ, వినుకొండ, విశాఖపట్నం, విజయనగరం రైల్వే స్టేషన్‌లను అత్యాధునిక సదుపాయాలతో పునర్ నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు.

## జగన్ చరిత్ర ప్రజలకు తెలుసు
### -హోంమంత్రి అనిత



విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి: అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన మాజీ సిఎం జగన్ తమ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఆయన చరిత్ర జనం మరిచిపోలేదన్నారు. అందుకే అధికారం నుంచి దించేసారన్నారు. ఢిల్లీలో మాజీ సిఎం వైఎస్ జగన్ ధర్నాపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర అనిత మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు సిద్ధాంతాలు ఉంటాయన్నారు. ఎటువంటి సిద్ధాంతాలు వైఎస్సార్సీకి లేవన్నారు. వైఎస్సార్సీ అబద్ధపు, ప్రచారాలు నంగనాచి కబుర్లు చెప్పడమే వచ్చునన్నారు. అదే తమ సిద్ధాంతమని ఆ పార్టీ భావనన్నారు. వై నాట్ 175 అని కబుర్లు చెప్పి 11 సీట్లకు పరిమితమైంది వైఎస్సార్సీ అని ఆరోపించారు. రాష్ట్రంలో మొహం చెల్లడం లేదు. ప్రతిపక్షాలకు గౌరవం ఇవ్వకుండా మిడిసి పడ్డారు. రాజకీయాలకు సంబంధం లేని వినుకొండ హత్యను రాజకీయం చేస్తున్నారు. ఢిల్లీలో

>>2



బుధవారం ఢిల్లీలో జగన్ ధర్నాకు మద్దతు ప్రకటిస్తూ ప్రసంగిస్తున్న అఖిలేష్ యాదవ్

## రాష్ట్రంలో హింసాత్మక పరిస్థితిపై
# ఢిల్లీలో జగన్ ధర్నా
### కేంద్రం విచారణ జరిపించాలని డిమాండ్
### మద్దతు పలికిన అఖిలేష్ యాదవ్, శివసేన, అన్నా డిఎంకె పార్టీలు

విజయవాడ.మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో దాడులు, హింసాత్మక ఘటనలపై ఢిలీలో జంతర్‌మంతర్ దగ్గర ఎపి మాజీ సిఎం జగన్, ఆయన పార్టీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, ఎంపిలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు, ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సమాజ్‌వాదిపార్టీ,. శివసేన, ఎఐడిఎంకే పార్టీల ఎంపీలు మద్దతును ఇచ్చారు. వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలపై దాడులు, పలువురి హత్యచేసిన అంశాలు, వేధింపులపై కేంద్ర హోంశాఖ ప్రత్యేక బృందం పర్యటించి విచారణ చేయాలని ఈసందర్భంగా జగన్ డిమాండ్ చేసారు. వైఎస్సార్సీ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై

>>2



బుధవారం కఠ్మాండు విమానాశ్రయంలో కూలిపోయిన విమానం దృశ్యం

## టేకాఫ్ అవుతుండగా
# కూలిన విమానం
### 18 మంది దుర్మరణం, పైలట్‌కు తీవ్ర గాయాలు
### నేపాల్ ఎయిర్‌పోర్టులో ఘటన

కఠ్మాండు, జులై24: నేపాల్‌లో ఓ విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. శౌర్య ఎయిర్‌లైన్స్ కుచెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో ప్రమాద వశాత్తు కూలిపోయింది. రాజధాని నగరం కఠ్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. కఠ్మాండు నుంచి బల్దేరిన బొంబార్డియార్ సిఆర్ జె 200 విమానం టేకాఫ్ అయిన క్షణాల్లోనే కూలిపోయింది. దీంతో మంటలు చెలరేగి విమానం దగ్ధమైంది. ప్రమాద సమయంలో విమానం సిబ్బందితో సహా 19 మంది ఉన్నారు. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా పైలట్ తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే సహాయక సిబ్బంది రంగంలోకి దిగారు. గాయపడిన పైలట్‌ను విమానంనుంచి బయటకి తీసి ఆసుపత్రికి తరలించారు. రన్‌వే నుంచి విమానం కూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం సామజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. హిమాలయ పర్వతాల మధ్య ప్రకృతి అందాల్లో ఉండే నేపాల్‌లో తరచూ విమాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కఠ్మాండులోని త్రిభువన్


>>2

## లాండ్ టైట్లింగ్ చట్టం రద్దు,
# ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ
### బిల్లులు ఆమోదించిన అసెంబ్లీ

విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి: లాండ్‌టైటింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం ద్వారా పౌరుల ఆస్తిమొత్తం దోచుకునే ప్రయత్నాన్ని అడ్డుకున్నామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. శాసన సభలో లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ లాండ్ టైటిలింగ్ యాక్ట రద్దు, హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ బిల్లులను ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించింది. లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు బిల్లుపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చర్చను ప్రారంభించారు. గత ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించారు. గోర్లంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రశాంతిరెడ్డి, ఏలూరి సాంబశివరావు, గద్దెరామ్మోహనరావు తదితర శాసన సభ్యులు మాట్లాడిన అనంతరం రెండు బిల్లులు సభ ఆమోదం పొందినట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. అంతకు ముందు సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు కోసం రెవెన్యూ మంత్రి బిల్లు ప్రవేశపెట్టారు. ఈ చట్టాన్ని చూస్తే చాలా భయంకరమైన చట్టం. ఏమాత్రంకూడా ఆలోచించకుండా ఈ చట్టాన్ని తీసుకురావడం

>>2

# సామాన్యులకూ 'సంతోష దర్శనం'!
### మెరుగైన సౌకర్యాలతో తిరుమలలో ప్రత్యేక ఏర్పాట్లు
### ఆఫ్‌లైన్‌లో మరింతగా ఉచిత దర్శనం టోకెన్లు
### సమస్యను పరిష్కరించే ప్రక్షాళనలో ఇఒ శ్యామలరావు



పి.పద్మనాభమ్ / తిరుమల

"ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా... గోవింద" అంటూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఇష్టదైవం వడ్డీకాసులవాని క్షణకాలదర్శనం కోసం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు మరింత సంతోషంగా స్వామివారిని చూసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులు వేస్తోంది. ఆ దిశగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిరోజూ ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను మరిన్ని జారీచేసేలా టిటిడి కసరత్తు మొదలైంది. ప్రస్తుతం వారంలో ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 1.05లక్షలు జారీ చేస్తుండగా, ఈ సంఖ్యను పెంచి 1.47లక్షల టోకెన్లు జారీ చేస్తున్నారు. రానున్న రోజుల్లో అవసరమైతే ఈ టైమ్‌స్లాట్ టోకెన్లు పెంచేందుకు యోచిస్తున్నారు. కాలినడకన తిరుమలకు చేరుకునే వారికి దివ్యదర్శనం టోకెన్లు రోజుకు 15వేల వరకుజారీ అవుతున్నాయి. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతోషకర దర్శనం చేయించ డంలో ఇఒగా నెలరోజుల అనుభవంతో శ్యామలరావు

>>2

## మరో 5 రోజులు భారీ వర్షాలు

న్యూఢిల్లీ,జులై 24: తూర్పుమధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో అల్పపీడన ప్రాంతం పెరుగుతుండటంతో వాతావరణంలో శరవేగంగా మార్పులు నెలకొంటున్నాయి. దక్షిణ గుజరాత్; కేరళ కోస్తా ప్రాంతాల్లో కూడా వతావరణంలో మార్పుల కారణంగా ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనాలున్నాయి. ఉరుములు మెరుపులతోకూడిన వర్షాలు పశ్చిమ, మధ్య, దక్షిణ భారత్‌ప్రాంతంలో వచ్చే ఐదురోజులపాటు కురుస్తాయని వాతావరణశాఖప్రకటించింది. ఇక గుజరాత్‌తోపాటు కొంకణ్‌గోవా, మధ్యప్రదేశ్‌లలో 24వ తేదీ వర్షాలు విస్తారంగా కురిసాయని తెలిపింది. జులై 25,26 తేదీల్లో మధ్యప్రదేశ్, గుజరాత్‌రాష్ట్రాల్లో భారీ వర్షాలుంటాయి. 25నుంచి 28 తేదీ వరకూ మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలోను, కేరళ మాహే ప్రాంతాల్లో భారీ వర్షాలు ఉంటాయని వెల్లడించింది. ఇక హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పురాజస్థాన్, హర్యానా ఛండీఘర్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌రాష్ట్రాల్లో ఒకమోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనావేసింది. అలాగే జమ్ముకాశ్మీర్, లడక్, గిల్గిట్ బాల్టిస్తాన్, ముజఫరాబాద్, పశ్చిమ రాజస్థాన్‌లలో వచ్చే ఐదురోజులపాటు భారీ వర్షాలుంటాయని వెల్లడించింది.

వాతావరణ ప్రతికూల ఫలితాలప్రభావంగా ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, తూర్పురాజస్థాన్‌లలో బుధవారం భారీ వర్షాలు కురిసాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్‌లలో ఈనెల 24 నుంచి 28 తేదీవరకూ పశ్చిమ ఉత్తరప్రదేశ్, జమ్ములోకూడా భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే రానున్న 24 గంటల్లో పంజాబ్, హర్యానా, ఛండీఘర్, ఢిల్లీల్లో కూడా వర్షాలు ఎక్కువ కురిసే అవకాశం ఉంది.

25-7pg2exHMNWJQE.qxd:25-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1






కేంద్ర బడ్జెట్‌లో విపక్ష పట్ల నిరనగా పార్లమెంటు భవనం వద్ద ప్రదర్శన జరిపిన సోనియా, రాహుల్ తదితరులు

## మంత్రులను మాయ చేసేలా
# అధికారుల సమాచారం
### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తి!

**విజయవాడ,జులై 24,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారుల తీరు మీద రాష్ట్ర అసెంబ్లీ లాబీల్లో చర్చ కొనసాగింది. మంత్రులను మాయ చేసేలా సమాచారం ఇస్తున్నారని అధికారులపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వానికి సంబంధించి సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వడం లేదని మంత్రులు వాపోతున్నారు. ఇక గ్రామ పంచాయతీల నిధుల మళ్లింపుపై అధికారులు ఇచ్చిన సమాచారంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివరాల్లేకుండా అవును కాదు ఉత్పన్నం కాదనే రీతిలో అధికారులు సమాధానమివ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పొడి పొడిగానే సమాధానాలు చెప్పాలనే నిబంధన ఏమైనా ఉందా అని అధికారులను ఉప ముఖ్యమంత్రి అడిగారు. ఇక, అనుబంధ పత్రాల్లో కాకుండా సభ్యులకు ఇచ్చే సమాధానంలోనే వివరాలు ఉంచేలా చూడాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మళ్లింపు పైనా అధికారుల సమాచారంపై అధికార పక్షం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. గత ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎంత మాత్రం మళ్లించలేదని సదరు అధికారులు సమాచారమిచ్చారు. అధికారుల సమాచారానికి భిన్నంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సభలో సమాధానం ఇచ్చారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మళ్లింపు విషయంలో పూర్తి స్థాయి సమాచారం లేదని మంత్రి డోలా పేర్కొన్నాడు. సబ్ ప్లాన్ నిధుల మళ్లింపుపై పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులకు మంత్రి డోలా ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిస్థితిపై సమగ్రంగా చర్చించి చర్యలు తీసుకోవాలనే రీతిలో ఆయన వ్యాఖ్యానించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాచారం సేకరించి,మంత్రుల దృష్టిలో పెట్టి వివరణ ఇవ్వాల్సి ఉంటుందనే అభిప్రాయం పలువురు మంత్రులు వ్యక్తం చేసారు.

## ప్రజలకు తెలుసు

>> జంతర్ మంతర్ దగ్గర తుగ్లక్ రెడ్డి ధర్నా చేపట్టారు అని విమర్శించారు. జగన్ నిద్రలో కూడా రెడ్‌బుక్‌ను తలచుకుంటున్నాడు. జగన్‌కు పెట్టుబడులు తీసుకురావడం చేత కాలేదు అని హోంమంత్రి అనిత అన్నారు. ఇక పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కాలు పెట్టడానికి జగన్‌కు మొహం చెల్లడంలేదు అని మంత్రి అనిత తెలిపారు. సిఎం చంద్రబాబు పెట్టుబడులు తెస్తుంటే అడ్డుకోవడానికి జగన్ ఢిల్లీలో ధర్నాలు చేస్తున్నాడు జగన్ ఢిల్లీలో పెట్టిన ఎగ్జిబిషన్‌లో బాబాయ్ హత్య కేసు, తోటా చంద్రయ్య హత్య కేసుల ఫోటోలు కూడా పెట్టాలి అని డిమాండ్ చేశారు.

# సిఐడి విచారణ

>>దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు.ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు.సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటులో మద్యం లభించే విధంగా చూడటంతో పాటు డీఆడిక్షన్ సెంటర్లును ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పకుండా ఉంటుందన్నారు. మంత్రులు అంతా వారి శాఖల్లోని అవకతవకల్ని బయటకు తీయాలని చంద్రబాబు సూచించారు. మద్యం అమ్మకాల్లో ఇల్లీగల్ కలెక్షన్ల ద్వారానే మొత్తం రూ.3వేల కోట్లుకుపైగా నష్టం జరిగిందన్నారు.

రూ.లక్ష కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే కేవలం రూ.630కోట్లు మాత్రమే డిజిటల్ అమ్మకాలు జరిగా యన్నారు.నాసిరకం మద్యం ద్వారా కిడ్ని వ్యాధులు 54శాతం, లివరు వ్యాధుల 52శాతం పెరిగాయన్నారు.మద్యం నిషేదిస్తామన్నారు. మద్యం ఆదాయం తాకట్టు పెట్టారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద మద్యం కుంభకోణం ఎక్కడా జరుగలేదన్నారు.

# 'సంతోష దర్శనం'!

>>తిరుమలలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడంలో సఫలీకృతులయ్యారు. నామమాత్రంగా అందించే అన్నప్రసాదాల నాణ్యతను పూర్తిగా మార్పుచేశారు. భక్తులు సంతోషంగా, తృప్తిగా అన్నప్రసాదాలు స్వీకరించేలా తయారీ విధానంలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చారు. నూతన ఒరవడితో తీసుకువచ్చిన మార్పులతో నాణ్యతతో ఉన్న అన్నప్రసాదాలు అందేలా ఆయన తొలి అడుగు విజయవంతం కావడంతో,ప్రస్తుతం స్వామివారి దర్శనాలుసామాన్యభక్తులకు వీలైనంత సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలని ఆయన యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. ధార్మికసంస్థ, ప్రసిద్ధ హిందూ దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో నెలరోజుల అనుభవం ఉన్న టిటిడి ఇఒ శ్యామలరావుకు జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, సీనియర్ అధికారులు అన్ని విధాలా సహకారం అందించడంతో ఆయన మదిలో ఉన్న సామాన్యభక్తుల సంతోష దర్శనం నిజమయ్యే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయనేది అటు భక్తుల్లో ఇటు టిటిడి ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతున్న విశ్వాసం. తననెలరోజుల పాలనపై తిరుమలలో మీడియాప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా సమావేశం నిర్వహించారు. ఆయన చేపట్టిన నూతన కార్యాచరణ వెల్లడించడమేగాక మీడియా ప్రతినిధుల నుండి అభిప్రాయాలు,సూచనలు తీసుకున్నారు. రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు, సూచనలతో తిరుమలలో ప్రక్షాళన చేపట్టేదిశగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కిలోమీటర్లు దూరం విస్తరించిన క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందించేలా చూస్తున్నారు. క్యూలైన్లలో పారిశుధ్య నిర్వహణ,భక్తుల సమస్యలు తెలుసుకునేందుకు ముగ్గురు ఎఇఒ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. లక్షమందికిపైగా భక్తులు తిరుమలకు వస్తున్నా రోజుకు సరాసరి 75వేలమంది వరకు భక్తులకు మాత్రమే దర్శనం చేయించగలుగుతున్నారు. అయితే ఈ సంఖ్యను పెంచేందుకు వీలుగా పలురకాలుగా తిరుమలకు చేరుకున్నభక్తులు క్యూలైన్లలో వేచిఉండే సమయం తగ్గించేందుకు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆఫ్‌లైన్‌లో రోజువారీగా జారీచేసే అపరిమిత బ్రేక్ టిక్కెట్లను రోజుకు వెయ్యి టిక్కెట్లకు పరిమితం చేశారు. ఇందులో 100 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో, తిరుమలలోని జెఇఒ కార్యాలయంలోని కౌంటర్లలో 900 టిక్కెట్లు ముందువచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇంకా సామాన్యభక్తులకు మరింత త్వరగా దర్శనం కల్పించేందుకు ముందు ముందు ప్రణాళికలు మరింతగా రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా వేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ దేశం నలుమూలల రాష్ట్రాల నుండి వచ్చే స్వామివారి సేవకులకు ఏమేరకు సంతోష దర్శనమ్ చేయించగలుగుతామనే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారు. భక్తుల్లో తాను సేవకుడిగా పనిచేస్తానని ఆయనపనితీరు మారింది. సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం మరింత సంతృప్తికరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తాననేది ఆయన చేస్తున్న మార్పుల్లో ఒక భాగం. జూన్ 16వతేదీ బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు నెలరోజుల వ్యవధిలో ఎంతవరకు స్వామివారిని దర్శించుకున్నామనేది ముఖ్యంకాదని, క్షణకాలం పాటు మనల్ని భగవంతుడు చూస్తున్నాడనేది భక్తులు తెలుసుకునేలా ఆలయంలోపల విధానం అమలుచేస్తున్నానన్నారు. తిరుమలలో ప్రక్షాళనతో బాటు సామాన్యభక్తులకు ఏ ఇబ్బంది లేకుండా సులభతరంగా దర్శనం కల్పించగలమనేది ఇఒగా ఆయన మదిలో ఉన్న అంశం. రోజువారీగా సరాసరి 90వేలమంది భక్తులకు దర్శనమ్ చేయించాలనుకోవడం, అందుకు తగ్గట్లు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు పరిమితం చేయడం కోసం శ్రీకారం చుట్టారు. రానున్న రోజుల్లో సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాల జోలికెళ్ళేందుకు కూడా ఆలోచన చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు స్వయంగా వస్తుండటం, ఎన్ని లేఖలు నెలవారీగా పంపుతున్నారనే దానిపై అధ్యయనం చేయనున్నారనేది విశ్వసనీయ సమాచారం.



బుధవారం కురిసిన భారీ వర్షానికి ఢిల్లీ జలమయమైన దృశ్యం

## ఒకరాష్ట్రం పేరు చెప్పకపోతే వివక్ష చూపినట్లేనా?
### విపక్షాల నిరసనలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జులై 24:** విపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలపై కేంద్రం వివక్షచూపించిందన్న ఇండియా కూటమి తీవ్ర విమర్శలపైఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఎన్డీయే ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పార్లమెంటు లోపలా వెలుపల కూడా ఇండియా కూటమి వ్యక్తంచేసిన నిరసనలపై ఆమె స్పందిస్తూ బడ్జెట్‌ప్రసంగంలోనే అన్ని రాష్ట్రాలపేర్లను చెప్పలేమన్నారు. కేంద్రం ప్రవేశపెట్టే ప్రతి బడ్జెట్‌లో దేశంలోనిఅన్ని రాష్ట్రాల పేర్లనుప్రస్తావించే అవకాశం రాదని, మహారాష్ట్రలోని వందవన్‌లో పోర్టు ఏర్పాటుచేయాలని కేబినెట్ నిర్ణయించిందని కానీ నిన్నటి బడ్జెట్‌లో మహారాష్ట్ర పేరు చెప్పలేదని, అలాగని తమను విస్మరించారని ఆరాష్ట్రం భావిస్తోందా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో ఒకరాష్ట్రం పేరు ప్రస్తావించనంతమాత్రాన కేంద్రంనుంచి వారికి నిధులు వెళ్లవన్నది అసత్యమన్నారు. విపక్షాలది దారుణమైన ఆరోపణ అని తమ రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించాలని ప్రతిపక్షాలు ఉద్దేశ్యపూర్వకంగా ఇలాంటి కుట్రలుచేస్తున్నాయని నిర్మలసీతారామన్ దుయ్యబట్టారు. ఆమె సమాధానంపై విపక్షాలు సభలో అసంతృప్తి వ్యక్తంచేసాయి. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేస్తూ సభనుంచి వాకౌట్‌చేసాయి.

ఈ సందర్భంగా రాజ్యసభలోప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ బడ్జెట్‌లో రాష్ట్రాల మధ్య సమతుల్యత లేకపోతే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని దీన్ని మేం తీవ్రగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దీనిపై నిరసన తెలియజేస్తామని అన్నారు. ఇక సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్‌ప్రాంగణంలో ఇండియా కూటమి నేతలు బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు ఎంపి అఖిలేష్‌యాదవ్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతుధరపై చట్టబద్ధత కల్పించాలని ఎంతోకాలంగా డిమాండ్‌చేస్తున్నామని కానీ ఈ బడ్జెట్‌లో కేంద్రం తమ మిత్రపక్షాలకు మాత్రమే మద్దతు ధర ఇచ్చిందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

>> చాలా సమస్యలకు దోహదం చేసింది. ఎన్నో రోజులుగా లాయర్స్ అయితే ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఎక్కడికక్కడ ఆందోళనలు చేశారు. ఈ చట్టం కనుక వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మొత్తం మింగేసే పరిస్థితి వస్తుంది. ఇప్పటికీ అధ్యక్షా..రాష్ట్రంలో ఎప్పుడూ లేనంత ఈ భూవివాదాలు పెరిగిపోయాయి. నా కుప్పం నియోజకవర్గంలో నేచేస్తే ఎప్పుడూ నాకొక్క కంప్లైంట్ కూడా రాలేదు. 40 ఏళ్ల నుంచి నేను అక్కడ ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చిన్న చిన్న మీటింగ్‌లు పెట్టి మాట్లాడేటప్పుడు ఏదైతే 22ఎ ఎవరికైనా భూమి ఉంటే దాని పక్కన 22ఎ అని వేసేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది. అక్కడ నుంచి ఎవరైతే సెటిల్‌మెంట్ చేసుకోవాలని అనుకుంటారో వీళ్లందరూ రావడం నెగోసియేషన్స్ మొదలుపెడతారు. లేకపోతే ఇది గవర్నమెంట్ భూమి అవుతుంది. మనం కనుక ఒప్పుకుంటే వాళ్లు ఒప్పుకుంటే దాన్ని ఆటోమేటిక్‌గా మళ్లీ ప్రైవేట్ భూమి కింద సెటిల్‌మెంట్ చేసుకునే పరిస్థితికి వచ్చారు.అధ్యక్షా టెక్నాలజీ కూడా చాలా ప్రమాదం, నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే మొత్తం, రికార్డులు మార్చేయడం చాలా ఈజీగా అయిపోయే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు దానికి తోడు మీరు చేస్తే అధ్యక్షా ఇటీవల కాలంలో ఇవన్నీ తరతరాలుగా వారసత్వ ప్రకారం వస్తుంది. మా తాత, మా ముత్తాత ఇచ్చిన భూములు ఇప్పుడు కూడా మాకు కుటుంబం నుంచి వస్తుంటాయి. అలాంటి భూమిలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకుంటాం. రాజముద్ర వేస్తాం అంటే ప్రభుత్వ ముద్ర వేసి ఇస్తాం. అలాంటిది ముఖ్యమంత్రి ఫోటో వేసుకుని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం అంటే సెంటిమెంట్స్‌తో ఆడుకోవడం. అయితే ఇటీవల భూసర్వే అని కూడా అన్నారు. ఈ భూసర్వే కూడా మొత్తం సెటిల్‌మెంట్ చేస్తామనే ఉద్దేశంతో చేసి డబ్బులైతే ఖర్చుపెట్టి ఎక్కడికక్కడ వివాదాలు పెంచారు. కానీ ఎక్కడా వివాదాలు తగ్గించే పరిస్థితి లేదు. దానిపైన కూడా చాలా స్పష్టంగా చెప్పాను. హోల్డ్ చేశాం, స్టే చేశాం ఇవనీన క్షుణ్ణంగా స్టడీ చేసిన తర్వాతనే చేస్తామని చాలా స్పష్టంగా హామీ ఇచ్చాం. ఈ చట్టంవల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి వస్తుంది. ప్రజల ఆస్తులను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం

>> అంతర్జాతీయ విమానాశ్రయంలో టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకు విమాన కుప్పకూలి, 18 మంది మృతిచెందారు. గత ఏడాది యతి ఎయిర్‌లైన్స్ విమానం పొఖారా విమానాశ్రయం వద్ద కుప్పకూలీ 72 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం నేపాల్ చరిత్రలోనే మూడో అతి పెద్ద దుర్ఘటన. ఇక్కడ విమాన ప్రమాదాలకు భౌగోళిక, ఆర్థిక కారణాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన రన్‌వేలు నేపాల్‌లో ఉన్నాయి. ప్రమాదకరమైన రన్‌వేలపై విమానాల దింపడం నిపుణులైన పైలట్లకు కూడా చాలా కష్టం. మౌంట్ ఎవరెస్ట్‌కు వెళ్లేవారికి ఈ ఎయిర్‌పోర్టే చాలా కీలకం. సముద్రమట్టానికి చాలా ఎత్తులో పర్వతాల మధ్యలో ఈ ఎయిర్‌పోర్టు వుంటుంది. ఇక్కడ రన్‌వే చాలా చిన్నది. దీని పొడవు కేవలం 527 మీటర్లు మాత్రమే. ప్రపంచంలోనే 14 అత్యంత కఠిన పర్వతాల్లో 8 నేపాల్ లోనే ఉన్నాయి. వీటిల్లో ఎవరెస్ట్ కూడా ఒకటి. నేపాల్ పర్వత ప్రాంతం కావడంతో ఇక్కడ వాతావరణం చాలా వేగవతంగా మారిపోతుంది. దీనికి తోడు ఎయిర్‌పోర్టులు పర్వతాలపై సముద్రమట్టానికి ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ గాలి సాంద్రత తక్కువ వుంటుంది. దీంతో విమానాల ఇంజిన్ల సామర్థ్యం తగ్గిపోతుంది. హఠాత్తుగా వాతావరణం మారితే మార్గం కనిపించడం కష్టమైపోతుంది. దీనికి గాలి సాంద్రత తేడాలు కూడా తోడవడంతో ప్రయాణాన్ని కఠినంగా మార్చేస్తాయి. ఇక్కడ వాడే చాలా పాత విమానాల్లో వీటిని తట్టుకునే టెక్నాలజీలు లేవు. బ్రిటన్ వంటి దేశాలు దౌత్య కార్యాలయాలు నేపాల్ ప్రయాణించే తమ దేశస్తులకు ముందుస్తు సూచనలు కూడా జారీ చేస్తుంటారు. ఇక్కడ వాతావణం దెబ్బకు చిన్న విమానాలు తరచూ ప్రమాదాలకు గురవుతుంటాయి.

# ఢిల్లీలో జగన్ ధర్నా

>> దాడులు చేస్తున్నారని ఆరోపించారు., రాష్ట్రంలో వైఎస్సార్సీ ఎంపీ, ఎంఎల్ఏలుగా పోటీచేసిన అభ్యర్థులకు భద్రత కరువైందని రాశారు. 40-45 రోజులుగా రాష్ట్రంలో రెడ్ బుక్ ఆధారంగా పాలన సాగుతోంది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపిలో 31 హత్యలు, 300 హత్యాయత్నాలు, 35 ఆత్మహత్యలు జరిగాయనీ తెలిపారు.ఆఖరికి తమ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.27 ఐఏఎస్, 24 ఐపీఎస్‌లకు పోస్టింగులు ఇవ్వకుండా దూరం పెట్టారని జగన్ తన లేఖలో తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ఘటనలపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని జగన్ కోరారు. రాష్ట్రంలో హింసని వివరించడానికి ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇవ్వాలని జగన్ కోరారు. 560 వ్యక్తిగత ఆస్తులు,490 ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసారన్నారు.2700మంది ప్రజలను బలవంతంగా వారి స్వగ్రామాల నుంచి వెళ్లిపోవాలని తీవ్రస్థాయిలో వత్తిడి తెచ్చారన్నారని వివరించారు. అదనంగా మరో 1050 హింసాత్మక ఘటనలు, దాడులు జరిగాయన్నారు. రాష్ట్ర అంతరంగిక శాఖ అనుసరిస్తున్న విధానంతో లా అండ్ ఆర్డర్ సరిగా లేదన్నారు.వినుకొండలో రషీద్ హత్య అత్యంత దారుణమన్నారు.రాష్ట్రంలో గత 45 రోజుల వ్యవధిలో ప్రభుత్వ రాజ్యాంగ నిర్దేశిత అంశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు.లా అండ్ ఆర్డర్ అనేది లేదని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం జరుపుతున్న అరాచకాలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రజాస్వామిక వ్యవస్థ లేదని,ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు.చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆరోపించారురాష్ట్రంలో అరాచక పాలన సాగుతొందని ఆరోపించారు.ఈ అంశంపై ప్రధానికి లేఖ రాసినట్లు ప్రకటించారు.ఎవరైతే దాడులకు పాల్పడుతున్నారో వారిపై చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు అని తెలిపారు. నారా లోకేష్ రెడ్ బుక్ చూపిస్తున్నారు. ఇవాళ వారు అధికారంలోకి వచ్చారు మొన్న మేము అధికారంలో ఉన్నాము. రేపు మళ్లీ మేం అధికారంలోకి వస్తామన్నారు. మేము ఎప్పుడు దాడులను ప్రోత్సహించలేదు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల ధ్వంసాన్ని మేము ప్రోత్సహించలేదని ఆయన చెప్పుకొచ్చారు. ఏపిలో తమ పార్టీ నేతలు కార్యకర్తలపై జరిగిన దాడులు,ఇతర ఘటనలను ధర్నా శిబిరం వద్ద వైకాంగ్రెస్ పార్టీ ప్రదర్శించింది.జగన్ ధర్నా ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగింది.

## వారం - వర్జ్యం

తేది : 25-07-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా.1.59, పూర్వాభాద్ర సా.4.16
వర్జ్యం రా.1.09-2.38
దు.ఌ.10.12-11.04, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.20
సా.4.30-5.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** శ్రమ ఫలిస్తుంది. కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఎంత శ్రమపడ్డా ఫలితం కష్టమే.

**కర్కాటకం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు తొలుగుతాయి.ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలు రద్దు చేసుకొంటారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** నూతన వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం:** రుణ బాధల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మీనం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 24/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 593832
2nd Prize Rs.7000/- 71814
3rd Prize Rs.3500/-
05765 09917 17816 29397 33010
57654 61991 75257 79726 96551
4th Prize Rs.200/-
0877 2414 3873 3976 4706
5061 5097 5464 8522 9136
5th Prize Rs.100/-
0446 4067 4457 4766 5393
7378 8750 9161 9507 9547
6th Prize Rs.50/-
0050 2685 4183 5597 7070 8822
0179 2893 4213 5725 7147 8838
0221 2913 4280 5769 7355 8870
0758 2961 4366 5838 7422 8943
0914 2966 4460 5931 7569 9003
1107 3101 4711 5966 7570 9097
1123 3133 4767 5994 7639 9192
1481 3209 4789 6037 7650 9265
1549 3230 4799 6157 7800 9269
1737 3375 4831 6199 8005 9277
1936 3412 4999 6299 8057 9386
1989 3513 5051 6456 8279 9586
2005 3621 5115 6564 8342 9754
2236 3665 5279 6573 8411 9756
2309 3779 5412 6609 8449 9967
2544 3931 5449 6707 8685
2614 4055 5476 6967 8688

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 005171
2nd Prize Rs.7000/- 66468
3rd Prize Rs.3500/-
17938 22656 26522 29241 39187
52069 66551 84573 88970 92123
4th Prize Rs.200/-
1260 2116 2396 3359 3409
6458 7183 8121 9109 9462
5th Prize Rs.100/-
1968 3160 3644 4070 6471
7609 7726 8155 9213 9936
6th Prize Rs.50/-
0049 1606 2950 4673 5971 7962
0055 1651 3005 4908 6014 8380
0069 1753 3036 4947 6064 8414
0176 1768 3206 4976 6194 8530
0206 1793 3244 4989 6417 8543
0383 1908 3718 4992 6454 8775
0403 1982 3766 5088 6523 8840
0435 2045 3843 5129 6541 9106
0778 2293 3882 5168 6579 9159
0844 2323 3945 5199 6740 9252
0848 2328 3991 5334 6829 9336
0850 2419 4266 5392 7122 9445
0918 2480 4469 5428 7135 9635
1123 2507 4551 5431 7572 9667
1315 2586 4561 5464 7659 9686
1355 2618 4657 5547 7867
1357 2628 4665 5932 7933

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 513541
2nd Prize Rs.7000/- 26299
3rd Prize Rs.3500/-
03549 09560 12980 20851 27958
36577 63971 75896 94294 98209
4th Prize Rs.200/-
3047 3557 4579 4961 6388
7216 7259 8909 8956 9788
5th Prize Rs.100/-
0094 0256 1135 1404 3326
6072 7175 8384 9208 9550
6th Prize Rs.50/-
0088 1280 2376 3887 5714 8355
0280 1415 2559 3900 5895 8366
0291 1504 2699 4201 6121 8439
0311 1608 2724 4202 6158 8623
0354 1631 2852 4256 6227 8907
0509 1723 2885 4390 6457 8925
0526 1766 3033 4419 6546 8928
0589 1793 3142 4552 6724 9148
0627 1867 3170 4863 7105 9521
0765 1886 3196 4914 7334 9569
0900 1897 3223 5038 7515 9585
1012 2105 3264 5097 7558 9714
1042 2181 3538 5312 7714 9870
1089 2264 3603 5476 7742 9886
1099 2266 3682 5499 7764 9914
1244 2345 3732 5588 7918
1255 2352 3744 5659 8009

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 376819
2nd Prize Rs.7000/- 53394
3rd Prize Rs.3500/-
02825 36115 37744 38039 41701
54064 59107 62170 72880 94318
4th Prize Rs.200/-
1043 1735 3523 4707 6872
8389 9225 9246 9407 9777
5th Prize Rs.100/-
0296 1393 4715 4940 5584
6171 6782 6997 9435 9691
6th Prize Rs.50/-
0033 1023 2727 4449 6525 8374
0175 1085 2781 4550 6613 8492
0248 1101 2893 4841 6633 8561
0276 1117 2900 4913 6758 8655
0295 1148 2902 5364 6827 8804
0333 1260 2991 5435 7051 8985
0507 1373 3070 5605 7060 9417
0550 1423 3236 5745 7065 9440
0561 1476 3298 5956 7183 9453
0671 1521 3513 5982 7394 9507
0757 1541 3669 6037 7454 9525
0794 1791 3952 6065 7596 9593
0811 1994 4190 6162 7599 9820
0872 2077 4286 6214 8037 9848
0881 2503 4325 6362 8038 9986
0946 2536 4404 6435 8158
1009 2647 4443 6472 8284

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 185815
2nd Prize Rs.7000/- 74530
3rd Prize Rs.3500/-
01563 03540 12609 12847 26005
57936 66992 69593 81086 90389
4th Prize Rs.200/-
1456 1916 3441 4668 6275
7586 8104 9283 9558 9803
5th Prize Rs.100/-
0670 3173 3454 5654 5782
7674 8095 8685 9016 9732
6th Prize Rs.50/-
0164 2135 3827 5313 7174 9019
0239 2138 3975 5604 7427 9091
0432 2156 4025 5873 7590 9155
0466 2311 4081 5990 7721 9353
0478 2387 4296 5995 7725 9379
0482 2627 4373 6101 8007 9396
0646 2675 4390 6153 8031 9426
0877 2694 4633 6195 8071 9529
0997 2780 4783 6539 8075 9598
1106 2795 4827 6636 8193 9763
1136 2849 4835 6645 8451 9883
1580 2912 4842 6665 8459 9933
1660 2944 4875 6745 8503 9939
1671 3291 4915 6781 8519 9955
1837 3300 5200 6786 8768 9962
1884 3359 5223 6848 8835
1946 3600 5240 7010 8987

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 588233
2nd Prize Rs.7000/- 58435
3rd Prize Rs.3500/-
03101 22437 23445 43969 67769
72985 78117 78235 79632 85099
4th Prize Rs.200/-
0595 3002 4370 5318 5610
6782 8574 8823 9540 9687
5th Prize Rs.100/-
0676 0825 2013 2487 2497
2835 3414 5874 6655 8980
6th Prize Rs.50/-
0104 1896 3859 5274 6399 8385
0167 1941 3903 5368 6613 8484
0200 1961 3950 5423 6647 8655
0252 2078 3968 5444 6804 8717
0493 2079 3972 5490 6886 8976
0522 2105 3997 5524 6915 9065
0713 2148 3998 5653 7024 9183
0750 2212 4309 5796 7051 9272
0762 2239 4402 5866 7131 9363
0766 2285 4716 5899 7310 9545
1126 2343 4837 6061 7424 9570
1146 2620 4889 6121 7758 9571
1269 2643 4953 6173 7860 9881
1403 2645 5038 6179 8057 9978
1442 3739 5090 6180 8089 9993
1688 3814 5155 6236 8303
1714 3851 5157 6383 8362

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 24/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 643912
2nd Prize Rs.7000/- 36659
3rd Prize Rs.3500/-
01066 04685 16708 24789 38573
64103 66676 66996 71046 88525
4th Prize Rs.200/-
0093 2343 4670 5917 6212
6627 7000 7735 8461 9173
5th Prize Rs.100/-
0657 1011 1578 2678 2830
3299 6420 7102 7893 8682
6th Prize Rs.50/-
0448 2134 4323 6110 8090 9209
0643 2194 4374 6247 8141 9271
0716 2206 4427 6253 8199 9272
0932 3264 4454 6271 8205 9295
1147 3344 4482 6291 8217 9297
1293 3427 4495 6554 8327 9333
1341 3482 4586 6878 8373 9343
1372 3773 4846 7045 8427 9353
1388 3802 5063 7053 8646 9378
1728 3825 5262 7347 8888 9456
1733 3905 5321 7430 8949 9561
1765 3918 5580 7467 8968 9686
1776 3938 5590 7505 9000 9755
1804 4029 5634 7559 9019 9831
1905 4118 5641 7599 9040 9962
1930 4163 5975 7756 9189
1931 4252 6014 7868 9204

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 756429
2nd Prize Rs.7000/- 46718
3rd Prize Rs.3500/-
06688 19826 28240 29420 36078
42602 68947 84822 86956 93355
4th Prize Rs.200/-
0165 2766 5688 6206 6354
7156 7343 8913 9355 9680
5th Prize Rs.100/-
1617 1771 2861 3302 3390
4731 6077 8588 9002 9626
6th Prize Rs.50/-
0309 1443 3083 5102 6645 8392
0343 1629 3106 5299 6704 8473
0389 1698 3168 5472 6744 8546
0410 1740 3512 5483 6912 8667
0481 1935 3516 5536 6955 8678
0572 2018 3580 5561 6980 8750
0666 2290 3638 5669 7200 8852
0756 2362 4157 5709 7285 9086
0769 2708 4194 5713 7591 9143
0891 2735 4209 5892 7607 9294
1006 2768 4238 5929 7718 9506
1071 2827 4343 5995 7722 9583
1137 2842 4356 5998 7819 9707
1168 2847 4364 6014 7829 9711
1271 2862 4531 6147 7849 9894
1286 2904 4705 6528 7863
1442 2946 5034 6640 8153

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 187708
2nd Prize Rs.7000/- 32563
3rd Prize Rs.3500/-
19191 19434 21150 21415 43354
43841 54727 65452 76736 98194
4th Prize Rs.200/-
0421 0564 1770 2005 2653
4351 6257 6733 8986 9878
5th Prize Rs.100/-
0871 1912 2584 4169 5242
7512 7633 8222 9266 9793
6th Prize Rs.50/-
0078 1533 3079 4954 6824 8645
0143 1719 3319 5175 6883 8688
0149 1859 3323 5245 6887 8927
0157 1958 3394 5405 7012 8930
0209 2059 3540 5586 7038 9103
0526 2254 3571 5588 7064 9184
0640 2335 3678 5748 7071 9267
0662 2360 3711 5898 7078 9307
0678 2366 3712 5921 7226 9309
0681 2461 3724 5998 7254 9397
0759 2577 4160 6093 7365 9418
0938 2684 4281 6116 7563 9433
0947 2808 4420 6279 7914 9724
1134 2887 4477 6334 8052 9730
1160 2896 4706 6479 8196 9823
1322 2926 4799 6721 8273
1425 2957 4931 6745 8324

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 929995
2nd Prize Rs.7000/- 53238
3rd Prize Rs.3500/-
18258 18682 29265 31309 42343
53799 75241 75573 86115 97221
4th Prize Rs.200/-
0062 2533 4396 4720 5004
5586 6570 8260 9305 9684
5th Prize Rs.100/-
1636 2666 2800 2968 3332
3900 6760 8138 8989 9588
6th Prize Rs.50/-
0090 1460 2739 3979 6380 8061
0112 1530 2879 4171 6507 8114
0158 1566 3033 4228 6529 8154
0465 1877 3055 4364 6714 8296
0595 1929 3067 4691 6785 8362
0826 2173 3070 4717 6829 8619
0849 2268 3158 4823 6902 8702
1003 2274 3312 4923 6926 8974
1008 2321 3317 5055 6936 9211
1047 2363 3345 5098 7160 9236
1083 2539 3488 5261 7357 9297
1093 2586 3643 5346 7517 9441
1104 2592 3673 5389 7635 9520
1122 2634 3760 5488 7653 9754
1143 2654 3797 5580 7778 9850
1247 2672 3804 5991 7779
1317 2717 3890 6369 7990

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 24/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:24/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 558209
2nd Prize Rs.1000000/- 813104
3rd Prize Rs.7000/- 21377
4th Prize Rs.3500/-
01077 15599 25358 26669 41941
44526 46454 91223 91615 98502
5th Prize Rs.200/-
1234 2282 4473 5072 6336
6503 6943 7028 9511 9905
6th Prize Rs.100/-
1072 1099 1677 3800 4659
5084 5928 7936 8166 9014
7th Prize Rs.50/-
049 132 246 380 412
554 667 701 873 942
8st Prize Rs.100000/- 558209
9st Prize Rs. 50000/- 58209
10st Prize Rs. 30000/- 8209
11st Prize Rs. 1000/- 209
12st Prize Rs. 100/- 09
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 912169
2nd Prize Rs.1000000/- 455717
3rd Prize Rs.7000/- 88019
4th Prize Rs.3500/-
17480 18778 25684 26739 32903
52608 54550 56596 56804 65560
5th Prize Rs.200/-
0920 2200 3362 5063 5122
6446 8214 9363 9497 9850
6th Prize Rs.100/-
0112 1686 4671 5171 5246
6565 6877 7601 8040 8946
7th Prize Rs.50/-
042 167 237 350 429
505 603 765 892 961
8st Prize Rs.100000/- 912169
9st Prize Rs. 50000/- 12169
10st Prize Rs. 30000/- 2169
11st Prize Rs. 1000/- 169
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

# ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం అందించడం లేదు

## అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉచిత గ్యాస్ సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వం అందించడం లేదు అని తేల్చి చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఎంఎల్ఏలు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, డాక్టర్ దాసరి సుధ,రేగం మత్యలింగంలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నాదెండ్ల లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. 2016 నుంచి 24 వరకు ప్రధాన మంత్రి ఉజ్వల యువజనం పథకం కింద కొంత మందికి ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎంయూఐ పథకం కింద మొదటి ఉచిత ఎల్పీజీ కనెక్షన్, సిలిండర్ ఇవ్వడం జరుగుతున్నది అని చెప్పుకొచ్చారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా మా మ్యానిఫెస్టోలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ గురించి త్వరలో నిర్ణయం తీసుకొని వివిధ శాఖలతో చర్చించి సభా ముఖంగా మరోసారి వివరాలు తెలియజేస్తాం అని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఇక రాష్ట్రంలో త్వరలోనే 674 కోట్ల రూపాయల ధాన్యం బకాయిలు రైతులకు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గతంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను రైతు సహాయకేంద్రాలుగా మార్చుతున్నాం. తూర్పుగోదావరి, కాకినాడలో రైతులకు హామీ ఇచ్చాము టార్పాలిన్ లను కార్పొరేషన్ నుంచి ఉచితంగా అందిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్క రైతుకు ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు.

# పెద్దిరెడ్డి ఆస్తులపై హైకోర్టులో మరో పిటిషన్

## - మదనపల్లి రికార్డుల దగ్ధం..ఈ కేసుకు లింకు - నిజానిజాలు తేలితే అనర్హత వేటు

**పుంగనూరు, జూలై 24 ప్రభాతవార్త :** మాజీ మంత్రి,వైసీపి కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై హైకోర్టులో మరో పిటిషన్ దాఖలై బుధవారం విచారణ జరిగింది. వివరాలా ఉన్నాయి. ఇటీవల జరిగిన శాసనసభా ఎన్నికలలో పుంగనూరు నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. అయితే,ఈఎన్నికలలో పుంగ నూరు నుంచి పోటీచేసిన భారతచైతన్య యువజన పార్టీ అధినేత, ఆపార్టీ పుంగనూరు అభ ్యర్థిగా బోడే రామచంద్రయాదవ్ పోటీచేసి ఓటమి పొందారు. ఓడిపోయిన తరువాత ఆయన పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి అఫిడవిట్‌పై దృష్టికేంద్రీకరించారు. పెద్దిరెడ్డి తన ఎన్నికల అఫిడవిట్‌లో చూపించని తన సతీమణి పేరిట ఉన్న 142 ఆస్తుల వివరాలను పకడ్బందీగా సేకరించారు. ఈమేరకు హైకోర్టులో బోడే రామచంద్రయాదవ్ తరఫున సీనియర్ న్యాయవాది ఉమేష్‌చంద్ర ఈనెల 4న పిటీషన్‌దాఖలు చేశారు. ఈనెల 18న ఈ పిటీషన్ రిజిస్ట్రేషన్ కాగా బుధవారం విచారణకు వచ్చింది. హైకోర్టు ప్రిన్సిపల్ బెంచ్ న్యాయమూర్తి శ్రీనివాస్ బుధవారం ఈకేసు విచారణ చేపట్టారు. ఈవిచారణకు ఇరుపక్షాల న్యాయవాదులతో పాటూ పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి కూడా హాజర య్యారు. బోడే రామచంద్రయాదవ్ పిటీషన్ తీవ్రతను గమనించి హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ పిటీషన్ పరిశీలించిన తరువాత న్యాయమూర్తి, పెద్దిరెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లుగా వచ్చిన ఫిర్యాదుపై విచారణలో పెద్దిరెడ్డిపై ఓటమిపొందిన తెలుగుదేశం అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డిని కూడా భాగస్వామి చేస్తూ విచారణ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటి వరకు మదనపల్లి ఆర్‌డివో కార్యాలయంలో ఫైళ్ళ దగ్ధం విషయంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎన్నికల అఫిడవిట్ మరో విఘాతం కావచ్చు. గతంలో ఆయన 2019లో ఎన్నికయినపుడు కూడా అఫిడవిట్‌లో సంతకాలు చేయలేదని పేర్కొంటూ అప్పటి దేశం అభ్యర్థి ఎం. వెంకటరమణరాజు హైకోర్టులో పోరాడారు. చివరకు ఆయన రాజీ పడాల్సి వచ్చింది. కాగా మొన్నటి ఎన్నికలలో పెద్దిరెడ్డి తన సతీమణి పేరిట ఉన్న,అఫిడవిట్‌లో చూపని 142 కీలక ఆస్తుల వివరాలను పూర్తి ఆధారాలతో, భూరికార్డులతో బోడే రామచంద్రయాదవ్ హైకోర్టుకు సమర్పించారు. అందరూ అనుకున్నట్లుగా పుంగనూరు పరిధిలోని 942ఎకరాల విషయంలోనే మదనపల్లి ఆర్‌డిఓ కార్యాలయంలో రికార్డులు దహనమయ్యాయని భావించడం కొంత వరకు నిజమే అయినా, అసలు విషయం ఇక్కడే ఉంది. బోడే రామచంద్రయాదవ్ హైకోర్టులో వేసిన పిటీషన్‌లోని 142 ఆస్తుల వివరాల మదనపల్లి సబ్‌కలెక్టరేట్ పరిధిలోనే ఉన్నాయని తెలిసింది. ఎన్నికల అఫిడవిట్‌కు సంబంధించి ఈనెల 18న నమోదైన కేసు తీవ్రత కారణంగానే మదనపల్లి రికార్డులు దగ్ధమయ్యాయని బోడే రామచంద్రయాదవ్ పేర్కొన్నారు.

# ప్రజలను పక్కదోవ పట్టించడానికి జగన్ ఢిల్లీ డ్రామాలు

## - ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు

**చిత్తూరు, జులై 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలను ప్రక్కదోవ పట్టించడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు చేస్తూ నాటకాలకు తెర తీశారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విమర్శించారు. మాజీ సిఎం వైఎస్ జగన్ ఢిల్లీలో చేస్తున్న డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయని దేశ రాజధాని ఢిల్లీలో మాజీ సిఎం వైఎస్ జగన్ చేసిన ధర్నాను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తప్పుపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విలేకరులతో మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్య విలువలపై గౌరవం లేదని ఎంపీ విమర్శించారు. రాష్ట్రానికి ఐదేళ్ళ పాటు ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేదన్న విషయంను గుర్తించాలన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్ నియంతృత్వ పోకడలతో నిరుపేద ప్రజలు ఐదేళ్ళ పాటు అష్టకష్టాలు పడ్డారన్నారు. ప్రస్తుతం ఢిల్లీకి వచ్చి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేదని ఆరోపించడం విడ్డూరంగా వుందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిఎం హోదాలో రాష్ట్రాభివృద్ధి కోసం ఢిల్లీలో ధర్నా చేసి వుంటే బాగుండేదన్నారు. రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్ విషాదకర రీతిలో మృతి చెందినపుడు, డ్రైవర్ సుబ్రమణ్యంను డోర్ డెలవరీ చేసినపుడు అప్పటి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ వున్నారని ఆయన నిలదీశారు.

# ప్రజాప్రభుత్వంతో స్వాతంత్ర్యం తెచ్చుకున్న రాష్ట్ర ప్రజలు

## - కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి.. చంద్రబాబు హామీలిచ్చి కన్పించకుండాపోయే వ్యక్తి కాదు!! - కుప్పంలో రెండో రోజు పర్యటనలో నారా భువనేశ్వరి



కుప్పం మండలంపైపాళ్యం గ్రామంలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, జూలై 24 ప్రభాతవార్త** ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో కష్టాలు పడిన రాష్ట్ర ప్రజలు ఓట్లేసి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి స్వాతంత్ర్యం తెచ్చుకున్నారని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం కుప్పం మండలం ఎన్. కొత్తపల్లి, నడిమూరు, పైపాళ్యం, ఉర్ల ఓబనపల్లి, గుడ్లనాయనపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గత ఎన్నికల్లో తెదేపాకు అత్యధిక మెజార్టీ వచ్చిన పైపాళ ్యం గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు హామీలిచ్చి కన్పించకుండాపోయే వ్యక్తి కాదన్నారు. చంద్రబాబు తమ కుటుంబం కోసం ఆలోచించరని ఆయన ప్రజల మనిషి అని చివరి వరకు ప్రజల కోసమే కష్టపడతారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంతో పాటు యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు సైతం కల్పించేలా సిఎం చంద్రబాబు పనిచేస్తారన్నారు. వైఎస్సార్సీ పాలనలో అన్ని ప్రభుత్వ శాఖలను ఖాళీ చేశారన్నారు. రాష్ట్రం అప్పులపాలయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఐదేళ్లు అన్ని విధాలా నష్టపోయారన్నారు. కల్తీమద్యంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. తెదేపా కార్యకర్తలను పొట్టనపెట్టుకున్నారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా చేశారని పేర్కొన్నారు. పేదలకు కడుపునింపే అన్న క్యాంటీన్లను వైఎస్సార్సీ పాలనలో రద్దు చేశారన్నారు. మరలా సిఎం చంద్రబాబు నాయుడు ఆగస్టు 15న రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు తెరిపిస్తారన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పడుతున్న కష్టాలు తాను చూశానని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మహిళలకు సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తారని మహిళలకు అన్ని విధాలా రక్షణ కల్పిస్తారన్నారు. చంద్రబాబును 53 రోజులు వైఎస్సార్సీ ప్రభుత్వం జైల్లో నిర్బంధిస్తే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు రోడ్లపై వచ్చి పోరాడారన్నారు. తెలుగు ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.

# టిడిపి కార్యాలయానికి క్యూ కట్టిన వైఎస్సార్సీ బాధితులు

## - భూముల సమస్యలపైనే అత్యధిక అర్జీలు
## - ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి 'అనగాని'



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వీటిల్లో అత్యధిక భాగం గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జరిగిన భూ ఆక్రమణాలు, అక్రమాలకు సంబంధించిన వినతులేఉన్నాయి. తమ భూములను ఆక్రమించుకున్నారంటూ పేదలు, మహిళలు, వృద్ధులు పెద్దసంఖ్యలో వచ్చి వినతులు ఇచ్చారు. అలాగే తమ భూములను 22ఏ కింద చేర్చి అసైన్డ్ భూములు అంటున్నారని, తమకు న్యాయం చేయాలని మరికొంతమంది కోరారు. గ్రామ సహాయకుల సంఘం ప్రతినిధులు మంత్రి అనగానికి కలిసి గత వైసిపి ప్రభుత్వం తమకొస్తున్న డిఏను తొలగించిందని, అంతేకాక చెల్లించిన మొత్తాలను కూడా రికవరీ చేసిందని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. విద్య, విద్యుత్, ఇతర శాఖలకు సంబంధించి కూడా వినతులు వచ్చాయి. మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్ని వినతులు స్వీకరించి శాఖల వారీగా విభజించి ఆయా సంబంధిత అధి కారులకు పంపించి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. పిఠాపురంలో తనకున్న 4 సెంట్ల భూమిని వైసిపి నేత ఆక్రమించుకుని, పెన్సింగ్ వేసి ఇబ్బందులు పెడుతున్నారని రేపల్లె నియోజకవర్గం గూడవల్లికి చెందిన జి.వాణిశ్రీ చెప్పారు. తన తల్లిదండ్రులు తనకు పసుపు కుంకుమ కింద ఇచ్చిన 33 సెంట్ల స్థలంపైన వైసిపి నేతల కన్ను పడ్డాయని ఆ భూమిని చౌకగా కొట్టేసేందుకు తనకు అమ్ముకోనివ్వకుండా గత ఏడాది నుంచి ఇబ్బందులు పెడుతునానరని మాచర్లకు చెందిన బత్తుల

# దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 24, పభాతవార్త :** వరి ్సటీలోని దూరవిద్య కేంద్రం ఇన్‌చార్జీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వెంక టేశ్వర్లు, పరీక్షల ఇన్‌చార్జీ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ డి.రామచంద్రన్,రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్‌లు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఉదయం తాత్కాలిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం ఆచార్య వేంకటేశ్వర్లు,ఆచార్య రామచందర్,డాక్టర్ సుధా కర్‌లను ఈ సందర్భంగా అభినందించి శుభా కాంక్షలు తెలిపారు.ఆచార్య వేంకటేశ్వర్లుకు మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు,ఆచార్య రామచంద్రన్‌కు మాజీ కోఆర్డినేటర్ డాక ్టర్ సోమశేఖర్‌లు బాధ్యతలు అప ్పగించారు. డైరెక్టర్,కోఆర్డినేటర్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవి అవకాశం కల్పించిన రాష్ట్రప్రభుత్వానికి, తాత్కాలిక విసి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్టీసి ఇడిపై బదలీ వేటు

**విజయవాడ.జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్య పరిష్కారంపై రవాణాశాఖ మంత్రి ఆదేశాలను ఖాతరు చేయని ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారిపై బదిలీ వేటు పడింది. సమస్య పరిష్కార విషయమై కడప జోన్ ఈడి గిడుగు వెంకటేశ్వరరావుకు మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మూడుసార్లు ఫోన్ చేశారు. ఈడీ లెక్క చేయకపోవడంతో ఆయన తీరుపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

విజయవాడ లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో వెంటనే రిపోర్టు చేయాలని ఆదేశించారు. దీంతో ఈడీపై బదిలీ వేటు వేస్తూ రవాణాశాఖ ముఖ్యం కార్య దర్శి కాంతిలాల్ దండే ఆదేశాలు జారీ చేశారు.

# గత ప్రభుత్వం పోలవరాన్ని గోదాట్లో ముంచింది

## - మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు



**విజయవాడ.జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరాన్ని గత ప్రభుత్వం గోదాట్లో ముంచిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు,2014 నుంచి 2019 వరకు పోలవరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు 34 సార్లు పర్యటించారు అన్నారు.ఆయన హయాంలో 72 శాతం పోలవరాన్ని పూర్తి చేశారు. కానీ 2019 లో వైసీపీ అధికారంలోకి వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని గోదాట్లో ముంచింది అని ఆరోపించారు. రివర్స్ ట్రెండింగ్ వల్ల 3500 కోట్ల రూపాయల అదనపు భారం పడింది అని విమర్శించారు. ఏజెన్సీలను మార్చొద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటే చెబుతున్నా అప్పటి ప్రభుత్వం పెడ చెవిన పెట్టి రివర్ టెండరింగ్ కి వెళ్ళింది. ఫలితంగానే పోలవరం నిర్మాణం ప్రమాదంలో పడింది అని మంత్రి రామానాయుడు తెలిపారు. ఇక నిర్మాణ ఏజెన్సీల పర్యవేక్షణ లేకపోవడంతో 2020లో వచ్చిన వరదలు పోలవరాన్ని ముంచేశాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో కేవలం రెండు శాతం మాత్రమే పోలవరం పనులు జరిగాయి టీడీపీ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తే వైసీపీ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టును విధ్వంసం చేసింది. జలకళతో కళకళలాడే పులిచింతలలో నేడు అర టీఎంసీ కూడా నీరు లేని పరిస్థితికి వెళ్లింది. గుండ్లకమ్మ గేట్లు కూడా పెట్టలేని పరిస్థితిలో గత ప్రభుత్వం పని చేసింది. నీటిపారుదల శాఖలో 18 వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయి. అవి చెల్లిస్తే తప్ప కొత్త పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రారు అని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# కోటిపల్లి నరసాపురం రైల్వేలైన్ పూర్తిచేయాలి

## - లోక్‌సభలో గళమెత్తిన ఎంపి హరీష్‌మాధుర్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జూలై 24, (ప్రభా త వార్త):** కోటిపల్లి నరసా పురం రైల్వే లైన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్ కోరారు. బుధవారం లోక్‌సభలో ఆయన గళం వినిపించారు. దశబ్దాలుగా కోనసీమ ప్రాంత ప్రజలు ఈ వంతెన కోసం రైలు కూత కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. తన తండ్రి దివంగత లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన ఆశయం అయిన కోనసీమ రైల్వే ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. సుమారు 20 లక్షల ప్రజలు అవసరాలు తీరతాయని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సర్వతోముఖాభి వృద్ధికి కేంద్రం సహకారం అందించాలని కోరారు.

# శ్రీవారిని దర్శించుకున్న క్రికెటర్ ప్రసిద్ధ కృష్ణ



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు భారత క్రికెటర్ ప్రసిద్ధ కృష్ణ తెలిపారు. బుధవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమల సమాచారం

## నాణ్యమైన బియ్యం సరఫరా చేయండి

### - అన్నప్రసాదాల రుచి పెంపుకు కృషి :ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో నిత్యం అక్షయపాత్రలా తయారు చేస్తున్న అన్నప్రసాదాలు మరింత రుచి పెంచేందుకు రైస్‌మిల్లర్లు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామల రావు కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రా లకు చెందిన రైస్‌మిల్లర్లు ఆ దిశగా బియ్యం సేకరణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో దోహదపడే అంశాలను ఇవ్వాలని సూచించారు. తద్వారా టెండర్లకు ఆహ్వానించే సమయంలో వాటిని చేర్చవచ్చని అన్నారు. అన్నం రుచిని పెంచేందుకు రైస్ మిల్లర్లు పలు సూచనలు చేశారు. బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో సమావేశంమందిరంలో టిటిడికి బియ్యం సరఫరా చేస్తున్న రైస్‌మిల్లర్లతో సమావేశ మయ్యారు. టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్రకుమార్,
ప్రత్యేక అధికారి కేటరింగ్ శాస్త్రి, ఈఈ ప్రొక్యూర్‌మెంట్ మురళీకృష్ణ, ఉభయ తెలుగురాష్ట్రాల రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వంట పాత్రలు అత్యాధునికంగా ఏర్పాటు చేయాలని ఇఒ దృష్టికి తీసుకెళ్ళారు. అన్న ప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5 టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5 టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## శ్రీవారి సన్నిధిలో విద్యాదీశతీర్థస్వామి



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** చాతు ర్మాసదీక్షలో భాగంగా బుధవారం ఉదయం ఆలయం వద్దకు ఉడిపి పాలిమర్‌మఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి చేరుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్ర హ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు.

విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలి

### - వెంకన్న దర్శనంలో గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలంగాణా రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన స్వామివారికి మొక్కులు తీర్చుకున్నామని తెలిపారు. ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచిజరగాలి

### - శ్రీవారి సేవలో జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు



**తిరుమల,జులై 24 ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంక టేశ్వర స్వామి ఆశీస్సు లతో తెలుగు ప్రజ లకు శుభాలు కల గాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జెన్‌కో ఎండి చక్రధర్ బాబు తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి సమక్షంలో
డి.నెం. 31-31-21,(గ్రౌండ్ & 1వ అంతస్తు),నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
Case No.: O.A. 1154/2023
చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) (క్రింద సమన్లు, డెట్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని రూల్ 5 యొక్క సబ్-రూల్(2ఎ) తో చదవబడి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎమ్ఈ బి.హెచ్.పి.వి. బ్రాంచ్
వర్సెస్
[illegible]
Case No.: O.A. 1154/2023 [illegible]
అధీకృత అధికారి వారి సంతకము

25-7pg5.qxd:25-7pg5.qxd 1/1/02 5:49 AM Page 1





# అధ్యక్ష రేసులో కమలా హ్యారిస్

## పెరుగుతున్న మద్దతు

## జోరుగా అందుతున్న విరాళాలు

**వాషింగ్టన్,జులై 24:** అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హ్యారిస్ పేరు అధికారికంగా ఇంకా ఖరారుకానప్పటికీ ఆమెకు మద్దతు విపరీతంగా పెరుగుతోంది. బైడెన్ వైదొలిగి కమలా హ్యారిస్ పేరు ప్రచారంలోకి వచ్చినవెంటనే ఆమెకు విరాళాలు జోరుగా అందుతున్నాయి. పార్టీలోని మెజార్టీ నేతలంతా ఆమెకే మద్దతుప్రకటించడంతో త్వంలోనే అధికారిక ప్రకటన వెలువడుతుందని చెపుతున్నారు. ఈ క్రమంలో ఆమె తొలిసారిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె దేశభవిష్యత్తుకోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నట్లు ప్రకటించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమలా హ్యారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్దపెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలుచేస్తున్నారని ఎద్దేవాచేసారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చినవారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారని, కానీ మా పార్టీ అలా కాదని ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నామని అన్నారు. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే 24 గంటల్లో మాకు భారీ ఎత్తున విరాళాలు వచ్చాయని ప్రజలమద్దతుతోనే అది సాధ్యమైందని, ప్రజాప్రయోజనాలే తొలిప్రాధాన్యంగా మేం పాలన అందిస్తామని కమలా హ్యారిస్ అన్నారు.

ఈదేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారని కానీ మేం అలా జరగనీయబోమని అమెరికన్ల భవిష్యత్తు తరాలకోసం స్వేచ్ఛకోసం మేం పోరాడతామని అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని మాతృత్వపు స్వేచ్ఛను గౌరవిస్తామని తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుందని, వారేంచేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదని అన్నారు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటామని హ్యారిస్ అన్నారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అందుకే తాను అధ్యక్షరేసులోకి దిగానని ఆమె వెల్లడించారు.


# పకోడి చేసుకుని తిని, ఇల్లు గుల్ల చేసిన దొంగలు!

## ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఘటన!

**లక్నో, జులై 24:** చక్కగా పకోడీలు వేసుకుని తిని, బీడీలు కాల్చి, ఇలా నచ్చిన పనులన్నీ చేసుకుని, ఇల్లు గుల్ల చేసింది ఓ దొంగల ముఠా. ఒక్కో ఇంట్లో రూ.లక్షల విలువైన వస్తువుల్ని చోరీ చేసారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో జరిగిన దొంగతనం తీరు చూసి పోలీసులు విస్తుపోయారు. తమసామగ్రి పోయిందని తెలుసుకున్న యజమానులు లబోదిబో మంటున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే? పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం నోయిడాలోని పదులకొద్దీ ఇళ్లలో చోరీ జరిగింది. ఓ నివాస సముదాయంలో గంటల వ్యవధిలో ఆరు దొంగతనం కేసులు నమోదయ్యాయి.

సెక్టార్ 82కు చెందిన శ్రీరామ్ త్రిపాఠి ఇంట్లో రూ.40లక్షల విలువైన నగదు, బంగారం, ఇతర సామాన్లు చోరీ అయ్యాయి. ఆ సమయంలోవారు కుటుంబంతోకలిసి మధ్యప్రదేశ్ వెళ్లారు. ఎలాంటి శబ్దం రాని కొన్ని పరికరాలను ఉపయోగించి దొంగలు ఇంట్లోకి ప్రవేశించారు. అప్పుడే వారు వంటగదిలోకి వెళ్లి పకోడీలు చేసుకుని ఆరగించారు. తర్వాత చక్కా సామాన్లు సర్దేసుకుని వెళ్లిపోయారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన శ్రీరామ్ కుటుంబం ఇంట్లో దొంగతనం జరిగిందని గుర్తించి లబోదిబోమన్నారు. మరికొన్ని ఇళ్లల్లోనూ అదే పరిస్థితి. రిచా బాజ్‌పాయ్‌నివాసంలో రూ.3 లక్షల ఖరీదైన ఆభరణాలు పోయాయి. ఆమె ఇంట్లో దొంగలు బీడీలు తాగి, పాన్ నమిలినట్లు పోలీసులు గుర్తించారు. కొన్ని ఇళ్లల్లో దొరికిన ఆహారం తిన్నారు. ఒకరోజు వ్యవధిలోనే ఇన్నిచోరీలుజరిగేసరికి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ప్రస్తుతం పోలీసులు ఆ దొంగల ముఠా కోసం గాలిస్తున్నారు. సెంట్రల్ నోయిడా అడిషనల్ డిసిపి హ్రిదేశ్ కఠారియా మాట్లాడుతూ దొంగల గ్యాంగ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# శక్తిమంతమైన పాస్‌పోర్టు జాబితాలో 82వ స్థానంలో భారత్




**న్యూఢిల్లీ, జులై 24:** ప్రపంచంలోనే శక్తివంతమైన పాస్‌పోర్ట్ కలిగిన దేశాల జాబితాను హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ అనే సంస్థ విడుదల చేసింది. అంతర్జాతీయ విమానయాన రవాణా సంఘం నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. ఇందులో గతంతో పోలిస్తే భారత్ మూడు స్థానాలు మెరుగుపరుచుకుంది. తాజా జాబితాలో మన పాస్‌పోర్ట్ 82వ స్థానంలో ఉండటం గమనార్హం. సెనెగల్, తజకిస్థాన్ దేశాలతో కలిపి భారత్ ఈ ర్యాంకింగ్‌ను పంచుకుంది. మన పాస్‌పోర్ట్‌తో ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ వంటి ప్రపంచంలోని 58దేశాలకు వీసా లేకుండా ప్రయాణం చేయవచ్చు. ఇక, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 195 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చని నివేదిక తెలిపింది. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ స్పెయిన్, జపాన్ సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 192 దేశాలకు వీసా రహిత ప్రయాణం చేయవచ్చు. ఆ తర్వాత ఆస్ట్రియా, ఫిన్లాండ్, ఐర్లాండ్, లగ్జెంబర్గ్, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, స్వీడన్ పాస్‌పోర్టులు మూడో స్థానం దక్కించుకున్నాయి. వీటితో 191 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చు. 186 దేశాలకు వీసా రహిత ప్రయాణంతో అమెరికా ఈ జాబితాలో 8వ స్థానం దక్కించుకుంది. జాబితాలో అట్టడుగున 103వ స్థానంలో అఫ్ఘానిస్తాన్ ఉంది. ఆదేశ పాస్‌పోర్ట్ కలిగినవారు 26 దేశాలకు వీసా రహిత ప్రయాణాలు చేయవచ్చని పాస్‌పోర్ట్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది.

# సైన్యంలో చేరేందుకు యువతకు రష్యా బంపర్ ఆఫర్

**మాస్కో, జులై 24:** ఉక్రెయిన్ రష్యా యుద్ధం మొదలయి రెండేళ్లు దాటేసిందని, ఎప్పుడు ముగుస్తుందో తెలియనిపరిస్థితి నెలకొంది. ఉక్రెయిన్‌నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉండటంతో రష్యా పక్షాన కూడా ప్రాణనష్టం తీవ్రంగానే ఉంది. ఈక్రమంలోయువత సైన్యంలో చేరేలాప్రోత్సహించేందుకు క్రెమ్లిన్ కొత్త ఆఫర్ ప్రకటించింది. మాస్కో యువత సైన్యంలో చేరితే 1.9 మిలియన్ రూబుల్స్ సైనింగ్ బోనస్ కింద ఇస్తామని నగర మేయర్ సెర్గీ సోబియానిన్ ప్రకటించారు. భారత కరెన్సీలో ఈ మొత్తం 18 లక్షలరూపాయలుంటుంది. ఈ ఆఫర్ స్వీకరించినవారు ఏటా 5.2 మిలియన్ రూబుల్స్ అంటే 48.8 లక్షలరూపాయలు సంపాదించే అవకాశం లభిస్తుందని సెర్గీసోబియానిన్ తెలిపారు. ఎవరైనా ఉక్రెయిన్‌తో పోరాడుతూ గాయపడితే 5690-11,390 డాలర్లు పొందే అవకాశం ఉంటుంది. మరణించినసైనికుడి కుటుంబీకులకు 3,4150 డాలర్లుప్రభుత్వం చెల్లిస్తుంది. యుద్ధంలో ఇప్పటివరకూ రష్యన్ సైనికుల మరణాల సంఖ్యను గోప్యంగా ఉంచారు. ఒక్క మే, జూన్‌నెలల్లోనే సుమారు 70 వేలమంది సైనికులు చనిపోవడమో గాయపడటమో జరిగిందని యుకె రక్షణశాఖప్రకటించింది ఖర్కీవ్ ప్రాంతంలో రష్యాకు భారీగా ఎదురుదెబ్బలు తగిలాయి. కొన్ని అంచనాలప్రకారం యాక్టివ్‌గ్రౌండ్ డ్యూటీలోని 87 శాతంమందిసేనలను రష్యా ఇప్పటికే నష్టపోయిందన్న అంచనాలున్నాయని అమెరికా ఇంటెలిజెన్స్ తెలిపింది. ఈక్రమంలోనే క్రెమ్లిన్‌లో డిసెంబరులో దళాల సంఖ్యను మరో 1.70 లక్షలుపెంచాలనిన్ణియించింది. దీనితో రష్యా సైన్యం 22 లక్షలకు చేరనుంది.

# ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలి



## ప్రభుత్వంపై ఒత్తిడి తెండి: రాహుల్‌ను కోరిన రైతు నేతలు

**న్యూఢిల్లీ,జులై 24:** రైతు ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను నిర్ణయించి చట్టబద్ధంచేయాలని కోరుతూ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అలాగే ప్రస్తుత ఎంఎస్పీ వ్యవస్థనుప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ రైతు సంఘాలప్రతినిధులు ఎఐసిసి నాయకుడు ఇండియాకూటమినేత రాహుల్‌గాంధీని కలిసారు. బుధవారం పార్లమెంటు ఆవరణలో 12 మంది రైతునాయకులు ఆయన్ను కలిసారు. వీరిలో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కెసివేణుగోపాల్, దీపిందర్‌సింగ్ హూడాలు కూడా రైతునేతలతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. రైతులను పార్లమెంటు ఆవరణలోనికి అనుమతించరన్న అనుమానం ఉంది. దీనితో మేం వారిని ఆహ్వానించామని అయినా వారిని పార్లమెంటులోపలికి అనుమతించలేదని, ఎందుకంటే వారు రైతులు అందుకేనని రాహుల్ అన్నారు. రైతులవాణిని పార్లమెంటులో వినిపిస్తామని రాహుల్ అన్నారు.

రైతులంతా ఢిల్లీకి మళ్లీ మార్చి నిర్వహించాలని నిర్ణయించుకున్నారని వారి హక్కులను ఎవ్వరూ అడ్డగించలేరని అవసరమైతే ప్రైవేటు మెంబర్ బిల్లు అనుకుంటే మేం అందుకు కూడా సిద్ధమేనన్నారు. రైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం విఫలం చెందిందని, స్వామినాథన్ కమిటీ నివేదిక అమలు విధిగా చేపట్టాల్సిందేనని, మేం ఢిల్లీకి మార్చి నిర్వహించక తప్పదని అన్నారు. అంతకుముందు రైతు నాయకులు తమతమ రాష్ట్రాల్లో ఉన్న సమస్యలను రాహుల్‌కు వివరించారు. దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని వారు విజ్ఞప్తిచేసారు. 2020లో నిరస నలు చేసిన తర్వాత ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలుచేయలేదని రైతు ప్రతినిధులు చెప్పారు. రైతు సంఘాలు దేశవ్యాప్తంగా నిరస నలుచేస్తూ రైతు ఉత్పత్తులకు కనీస చట్టబద్ధత కల్పించాలని స్వామినాథన్ కమిషన్‌న ఇవేదికలు అమలుచేయాలని, సి2ప్లస్50ఫార్ములా అమలు చేయాలని మద్దతుధరలు లెక్కించే సమయంలో ఉత్పత్తి వ్యయం, భూమి ధరలనుకూడా పరిగణనలోనికి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మాత్రం ఎ2ప్లస్ ఎఫ్ఎల్‌ప్లస్ 50 శాతం అన్న విధానం అమలుకు మీనమేషాలు లెక్కిస్తోందని రైతునేతలు చెప్పారు. మద్దతుధర నిర్ణయ విధానం మార్పుతోపాటు కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని వారిప్రధాన డిమాండ్లుగా ఉన్నాయి. రెండేళ్లక్రితం ఇవే డిమాండ్లతో సుదీర్ఘంగా నిరసన నిర్వహించారు. ఈనిరసనలు నిరవధికంగా నిర్వహించేందుకు రైతుసైన్యం ట్రాక్టర్లలోనే తమ నిత్యావసరాలను తెచ్చుకున్నారు. ఢిల్లీ నగరంలోకి వచ్చే కీలక రోడ్లన్నింటినీ మూసివేసారు.

ఢిల్లీ సరిహద్దుల్లో బైఠాయింపుతోపాటు రాష్ట్రాల్లోపోలీసులకు రైతులకు మధ్యజరిగిన ఘర్షణలతో ప్రభుత్వం దిగివచ్చింది. వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కితీసుకుంటున్నట్లుప్రకటించింది. ఎంఎస్‌పికి సంబంధించి రైతులు ఫార్ములా మార్పుకోరడంతో పెండింగ్‌లోనే ఉంచింది. రెండోసారి కూడా ఢిల్లీచలో నిర్వహించారు. రైతురుణమాఫీ చేయాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు నిలిపివేయాలని డిమాండ్ చేసారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ఈధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనలకారణంగానే కీలక రాష్ట్రాల్లో బిజెపిసీట్లను కోల్పోయింది. ప్రభుత్వం ఐదేళ్ల ఎమ్మెస్పీ కాంట్రాక్టును ఆఫర్‌చేసింది. పాతపద్ధతిలోనే కొనసాగించేందుకు సూచిస్తే రైతులు నిరాకరించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్‌మజదూర్ మోర్చాలు ముందు రోజు ప్రధానిమోడీ దిష్టిబొమ్మను దహనం చేసాయి. అంతేకాకుండా ఆగస్టు 15వ తేదీ దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# హైవే బారికేడ్లు వెంటనే తొలగించండి

## హర్యానాకు సుప్రీంకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ,జులై 24:** సమస్యల పరిష్కారంకోసం ఆందోళన చేస్తున్న రైతులకు ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించినట్లు గుర్తించామని సుప్రీంకోర్టు ప్రకటించింది. వారి డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తంచేసింది. శంభూ సరిహద్దు వద్ద పరిస్థితులపై హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలుచేసింది. రైతుల సమస్యలను తీర్చేందుకు మీరు కొన్ని చర్యలుచేపట్టాలని లేదంటే వారు ఢిల్లీకి ఎందుకు రావాలని భావిస్తారు ఇక్కడినుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు సరే కానీ మీపై వారికి విశ్వాసం లోపించినట్లు కనిపిస్తోంది. స్థానిక సమస్యలు విస్మరించి మీరు స్వప్రయోజనాలగురించి మాత్రమే చర్చిస్తున్నారని రైతులు భావిస్తున్నారు. ఇలాంటిపరిస్థితుల్లో అన్నదాతలు ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్‌కావాలని అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించడంలేదని కేంద్రంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. రైతుల డిమాండ్ పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. ఈ కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని పంజాబ్, హరియానా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని అప్పటిదాకా శంభు సరిహద్దుల్లో యధాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది. సరిహద్దుల్లోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.

రైతుల ఉద్యమం సందర్భంగా హరియానాలోని అంబాలాకు సమీపంలోని శంభూ సరిహద్దువద్ద ఏర్పాటుచేసిన అడ్డుకట్టల్ని వారంలోగా తొలగించాలని ఇటీవలే పంజాబ్ హరియానా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్‌చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఇటీవల విచారణజరిపిన న్యాయస్థానం రాష్ట్రప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తంచేసింది. హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుందని, ట్రాఫిక్‌ను నియంత్రించడం రాష్ట్ర బాధ్యత అని జాతీయ రహదారిని తెరవాలని, కానీ రాకపోకలను నియంత్రించండి అని ధర్మాసనం ఆదేశించింది.

# పాలిగ్రాఫ్ పరీక్షలు నిరాకరించిన ఇమ్రాన్



**లాహోర్, జులై 24:** పాకిస్తాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ పాలిగ్రాఫ్ పరీక్షలకు తీవ్రంగా వ్యతిరేకించారు. గత ఏడాదిమే 9వ తేదీ జరిగిన దాడులకు సంబంధించి ఆయనపై డజనుకుపైగా కేసులునమోదయ్యాయి. వీటిలో విచారణ నిర్వహించేందుకు లాహోర్ పోలీసులు ఆయనకు పాలిగ్రాఫ్ పరీక్షలుచేయాలని నిర్ణఇంచారు. అయితే ఇందుకు ఇమ్రాన్‌ఖాన్ ససేమిరా అన్నారు. 12 మంది సభ్యులున్న ఫోరెన్సిక్ టీమ్ ఇమ్రాన్ ఉంటున్న ఆడియాలాజైలుకు వెళ్లారు.

71 ఏళ్లక్రికెటర్, రాజకీయ నాయకుడు ఈనిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 2023మేనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో దాడులు జరిగాయి. పిటిఐ వ్యవస్థాపకుడిని నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో అప్పటికే అరెస్టులు చేసింది. 190 మిలియన్ పౌండ్ల అవినీతికేసుకు సంబంధించి ఆయన్ను అరెస్టుచేయడంపై పిటిఐ కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహించారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్ 200కిపైగా కేసులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది ఆగస్టు నుంచి కూడా ఆయన జైలులోనే ఉన్నారు. డిఎస్‌పి ఆధ్వర్యంలోని లాహోర్ పోలీస్ బృందం జైలు ఆవరణకు వచ్చింది. పంజాబ్ ఫోరెన్సిక్ సైన్స్ ఏజెన్సీ నిపుణుల బృందం కూడా అక్కడకు వచ్చింది. నిపుణులు వాయిస్ మ్యాచింగ్, ఫోటోగ్రామెట్రీ పరీక్షలు నిర్వహించాలనియత్నిస్తే ఇమ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. 15నిమిషాలపాటు ఇమ్రాన్ పోలీసుల ప్రశ్నలకు స్పందించారు. అయితే పాలిగ్రాఫ్ పరీక్షలకు మాత్రం తీవ్రంగా వ్యతిరేకించారు. మే 9వ తేదీ దాడులకు సంబంధించి పోలీసులు ఆయనపై పలు ప్రశ్నలు సంధించారు. లాహర్ కార్ప్స్ కమాండర్ నివాసం, మిలిటరీ ఆవాసాలు, ప్రభుత్వ ఆస్తులు విధ్వంసంపై ఆయన్ను పలు ప్రశ్నలువేసినట్లు తేలింది. కాగా ఖాన్ సహాయనిరాకరణపై పోలీస్ బృందం డిఐజి జీషన్ అస్గర్‌కు నివేదిక ఇచ్చింది. సీనియర్ పోలీస్ అధికారులతో చర్చించి మరొక వ్యూహం అనుసరిస్తామని ఆ తర్వాతనే ప్రాసిక్యూషన్ విభాగంతో కలిసి జైలుకు వెళదామని ఆయన వివరించారు. ఆనాడు జరిగిన మిలిటరీ దాడులకు సంబంధించి 100 మందికిపైగా పిటిఐ కార్యకర్తలను మిలిటరీ కోర్టుల్లోనే విచారణ చేసారు. సివిల్, మిలిటరీ అధికారులు ఖాన్ ఈ కుట్రలుచేసారని అందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు చెప్పారు. అయితే ఖాన్ ఈ ఆరోపణలు కొట్టివేసారు. కార్యకర్తలనుతాను శాంతియుతంగా నిరసన తెలియజేయాలనిమాత్రమే కోరానని, అదికూడా జిహెచ్‌క్యూ వద్దనే చేయాలని సూచించినట్లు తెలిపారు. అత్యంతభద్రత ఉన్న ఆడియాల జైలులో ఇమ్రాన్‌ఖాన్‌ను ఉంచారు. తోషాఖానా అవినీతికేసు, సైఫర్‌కేసు, ఇస్లామికేతర వివాహంకేసు వంటివి ఉన్నాయి. ఆయన భార్య బుష్రా బీబీని కూడా అధికారులు జైలుకు పంపించారు. మాజీ ప్రధానికి బెయిల్‌మంజూరు అయినా కూడా ఆయన్ను జైలు అధికారులు విడుదలచేయలేదు. గత ఏడాది ఆగస్టు ఐదో తేదీ ఖాన్‌ను అరెస్టుచేసారు. తోషాఖానా అవినీతి కేసులోనే ఆయనకు ఈ శిక్షపడింది. ఈ కేసుతోపాటు మరికొన్ని కేసులకు సంబంధించి ఇమ్రాన్‌ప్రస్తుతం జైలులో ఉన్నారు.

# నేపాల్ విమానప్రమాదం భారత్‌కూ ఓ హెచ్చరిక

## దేశంలో ఐదు నగరాలలో టేబుల్ టాప్ రన్ వేలు

### తీవ్ర విషాదం నింపిన మంగళూరు, కోజీకోడ్ విమాన దుర్ఘటనలు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** నేపాల్ రాజధాని ఖాట్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో 18 మంది మరణించడం సంచలనం రేపగా టేబుల్ టాప్ రన్‌వే కారణంగా ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తేల్చారు. కాగా నేపాల్ దుర్ఘటన భారత్‌కూ ఓ హెచ్చరికలా విమానరంగ నిపుణులు చెబుతున్నారు. భారత్‌లోని ఐదు నగరాలలో టేబుల్ టాప్ రన్ వేలు వుండగా ఇందులో 2010లోకర్నాటకలోని మంగళూరులో జరిగిన దుర్ఘటనలో 158 మంది 2020 ఆగస్టులో కేరళలోని కోజీకోడ్‌లో చోటుచేసుకున్న ప్రమాదంలో 18 మంది ప్రయాణీకులు మరణించారు. టేబుల్ టాప్ రన్ వేల విషయంలో పౌర విమానాయాన సంస్థ తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా ఈ తరహా రన్ వేలను సమూలంగా మార్చాలని లేకుంటే భవిష్యత్తులో ఇటువంటి రన్ వేలు మరిన్ని ప్రమాదాలకు కేరాఫ్‌గా మారే వీలుందని నిపుణులు హెచ్చరించసాగారు.

టేబుల్ టాప్ రన్‌వేల గురించి మరోసారి ప్రపంచ వ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. అసలు టేబుల్ టాప్ రన్ వే అంటే ఏమిటనేది ఒక సారి చూద్దాం.. పేరుకు తగినట్లుగానే చిన్న టేబుల్ ఉపరితలం మాదిరిగానే ఇక్కడి రన్ వేలు ఏటవాలుగా వుంటాయి. ఈ తరహా రన్‌వేలు వున్న విమానాశ్రయాలు కేవలం ఎత్తయిన కొండలు, లోయల మధ్య మాత్రమే ఏర్పాటు చేస్తారు. ఈ రన్‌వేలకు రెండు వైపుల ఎత్తయిన కొండలు లేదా లోయలు వుంటాయి. సాధారణ విమానాశ్రయాలలో వున్నట్లుగా విశాలమైన రన్‌వేలు ఇక్కడ వుండవు. టేబుల్ టాప్ రన్‌వేలు వున్న విమానాశ్రయాలలో రన్‌వేలు చాలా తక్కువ నిడిది కలిగి వుంటాయి. కొన్నిచోట్ల రన్‌వేల దూరం కిలోమీటర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరం వరకే వుంటాయి. టేబుల్ టాప్ రన్ వేలు కలిగివున్న విమానాశ్రయాలలో షార్ట్ ఫీల్డ్ ఫెర్మార్మెన్స్ సాంకేతిక పరిజ్ఞానం వున్న విమానాలు మాత్రమే దిగేందుకు అనువుగా వుంటాయి. సాధారణ రన్‌వేల మాదిరిగా టేబుల్ టాప్ రన్‌వేలపై విమానాలను దించేందుకు యత్నిస్తే ప్రమాదం తప్పదని వైమానిక రంగ నిపుణులు చెబుతున్నారు. నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు వున్న ఏకైక రాష్ట్రం కేరళ కాగా ఇందులో టేబుల్ టాప్ రన్‌వే వున్న కోజీకోడ్‌లో ఉన్నంతలో అన్ని వసతులు వున్నా గల్ఫ్ దేశాలలో కరోనా సయయంలో చిక్కుకున్న కేరళ వాసులను తీసుకువస్తూ వర్షం సమయంలో ప్రమాదానికి లోనయ్యింది. ఈ దుర్ఘటనలో 18 మంది మరణించగా మరో 50 మంది గాయపడ్డారు. దీని తరువాత సిక్కింలోని పాక్యోంగ్, హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలోనూ టేబుల్ టాప్ రన్ వేలు కలిగిన విమానాశ్రయాలు వున్నాయి. అయితే భారత్‌లో టేబుల్ టాప్ రన్ వేలు కలిగిన విమానాశ్రయాలు ఐదు వుండగా ఇందులో ఒక్క కోజీకోడ్ విమానాశ్రయంలో మాత్రమే అంతర్జాతీయ విమానాల రాకపోకలు ఎక్కువగా సాగుతుండడం గమనార్హం.



# నీట్ అక్రమాలకు పాల్పడితే ఐదేళ్ల జైలు, పదిలక్షల జరిమానా

**పాట్నా,జులై 24:** నీట్ వంటిప్రతిష్టాత్మక పరీక్షాప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారం ఇటీవల దేశం మొత్తం సంచలనం కలిగించి దుమారం రేపింది. ఈ క్రమంలో ప్రశ్నాపత్రి లీకేజిలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ నియామక పోటీపరీక్షల్లో అవకతవకల్ని నియంత్రించేందుకు బీహార్ అసెంబ్లీలో కీలక బిల్లును బుధవారం ఆమోదించారు. బీహార్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అవకతవకల నిర్మూలన) బిల్లు 2024ను రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి విజయ్‌కుమార్ చౌదరి సభలోప్రవేశపెట్టగా ప్రతిపక్షాల వాకౌట్‌మధ్య మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం పొందింది. నీట్‌యుజి పరీక్షప్రశ్నాపత్రం లీక్ అక్రమాల ఆరోపణలపై చెలరేగిన వివాదానికి బీహార్ కేంద్ర బిందువుగా ఉన్న క్రమంలో పోటీ పరీక్షల్లో అక్రమాలను కట్టడిచేయడమే లక్ష్యంగా ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గమనార్హం. ఈ బిల్లుప్రకారం ఆయా పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి మూడేళ్లనుంచి ఐదేళ్లవరకూ జైలు శిక్ష రూ.10 లక్షల జరిమానాతోపాటు మరింతకఠిన శిక్షలు అమలుచేయాలని నిర్ణయించారు.

# నీట్ పరీక్షను వ్యతిరేకిస్తూ బెంగాల్ తీర్మానం!

**కలకత్తా, జులై 24:** నీట్ పరీక్షను వ్యతిరేకిస్తూ ఇప్పటికే తమిళనాడు తీర్మానం చేయగా .. తాజాగా ఆ జాబితాలో మరో రాష్ట్రం వచ్చి చేరింది. దేశవ్యాప్తంగా వైద్య విద్యాకోర్సుల్లో యూజీ ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరీక్షను వ్యతిరేకించే రాష్ట్రాల జాబితాలో మరో రాష్ట్రం చేరింది. ఇప్పటికే ఈ అంశంపై తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయగా.. తాజాగా పశ్చిమ బెంగాల్ సైతం అదే తరహా చర్యలు చేపట్టింది. నీట్ పరీక్ష రుద్ద చేసి అంతకు ముందు ఉన్న పద్ధతిని అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ, అక్రమాలు జరిగాయంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన వేళ.. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు మళ్లీ ఈ పరీక్ష నిర్వహించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పిన మరుసటి రోజే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

దేశంలో సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బ తీసేలా ఈ పరీక్షను కేంద్రానికి అప్పగించినప్పుడే నిరసనలు తెలిపామని, నీట్‌ను కేంద్రం నిర్వహించరాదని నాడు గుజరాత్ ముఖ్యమంత్రి ఉన్న నరేంద్ర మోడీ డిమాండ్ చేసిన అంశాన్ని బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా విద్యావ్యవస్థలో పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన వారు ఈ తీర్మానం తీసుకొస్తున్నారని బిజెపి మండిపడింది. తృణమూల్ కాంగ్రెస్, పారదర్శకతకు అస్సలు సంబంధమే లేదని బీజేపీ నేత శంకర్ ఘోష్ ధ్వజమెత్తారు. నీట్ పరీక్ష నుంచి తమిళనాడు మినహాయించాలని కేంద్రాన్ని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ జూన్ అఖరి వారంతో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. నీట్ పరీక్ష రద్దుచేయాలని ఒత్తిడి చేస్తూ శాసనసభలో తీర్మానాలు చేయాలని ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తెలంగాణ,పశ్చిమ బెంగాల్ శాసనసభల్లోనూ తీర్మానం చేయాలని కోరుతూ లేఖ పంపారు.

## ఒకేసారి మూడు సంక్లిష్ట న్యూరో వాస్క్యులర్ సమస్యలకు విజయవంతంగా చికిత్స

### పగిలి పోయిన బ్రెయిన్ ఎన్యూరిజం సీసీఎఫ్



విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

విశాఖకు చెందినొక వృద్ధురాలికి మెదడులో రక్తనాళాల ఎన్యూరిజం పగలడం కారోటిడ్ కావెర్నస్ ఫిస్టులా తో పాటు రక్తనాళాల్లో పూడిక కూడ ఏర్పడింది విశాఖ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో ఒకే సెషన్‌లో చికిత్స చేసి నయం చేశారు. ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డా.వెంకటేష్ పోతుల నేతృత్వంలో వైద్య బృందం ఈ ఘనత సాధించింది. ఎంఆర్ఐ స్కాన్‌లో ఆమె మెదడు రక్తనాళాల్లో ఎన్యూరిజం పగిలిపోయినట్టు తెల దంతో ఆమెకు స్ట్రోక్ రావడంతో కడి కాలు కదపలేని పరిస్థితి ఏర్పడిం ది. రక్తనాళాల్లో పూడిక రెండింటికీ ఒకేసారి చికిత్స చేశారు. ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ప్రొసీజర్లతో తగిన సమయానికి చికిత్స చేయడం ఎంతో ముఖ్యమన్న డా.వెంకటేష్ పోతుల వివరించారు. ఏమాత్రం అలస్యమైనా ఇతర సమస్యలతో పాటు మరణం కూడా సంభవించవచ్చు అందువల్ల ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తగిన వైద్యసాయం పొందాలి అని ఆయన తెలిపారు. ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వల్ల కలుగుతున్న సమయం గణనీయంగా తగ్గుతుం దన్నారు వేగంగా స్పందించి వెంటనే స్పందిస్తే రోగి ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు.

## జీవీఎంసీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈశ్వరరావు



విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

జీవీఎంసీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంపత్‌కుమార్ ని దక్షిణ నియోజకవర్గం జనసేన యువనేత జె.ఈశ్వరరావు వారి చాంబర్లో మర్యాదపూర్వంగా కలిశారు. ఈసందర్భంగా ఈశ్వరరావు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగిన 98వ వార్డు కూడా డ్రైనేజీ సమస్యను పూర్తిగా మెరుగుపరచాలని మంచినీటి కొరత లేకుండా చూడాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారని తగు విధమైన చర్యలు జీవీఎంసీ తీసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా కమిషనర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని తక్షణమే అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు సయ్యద్ ముస్తఫా, డిడిసెల సూరిబాబు సోమేష్ పాల్గొన్నారు.

## వార్షిక బడ్జెట్‌లో విద్యావ్యవస్థకు మొండిచేయి

### ఏపీ టీచర్స్ ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఏఎస్‌నాయుడు



మాధవధార, జూలై 24, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో విద్యావ్యవస్థకు మొండి చేయి చూపించిందని ఏపీ టీచర్స్ ఫెడరేషన్ విశాఖ గౌరవ అధ్యక్షులు ఏఎస్ నాయుడు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్ 9ప్రధానమైన అంశాలకు విద్యావ్యవస్థ చోటు చేసుకోవడం చాలా నిరాశగా ఉన్నదన్నారు. వార్షిక బడ్జెట్లో 3.07శాతంగా ఉన్న విద్యా కేటాయింపులు చాలా నిరాశ జనకంగా ఉన్నాయి. 1923-24బడ్జెట్ కంటే కొద్ది శాతం పెరుగుదల ఉన్నప్పటికి కొఠారి కమిషన్ చెప్పిన జీడిపిలో 6శాతం కేటాయింపులు విద్యారంగానికి లేకపోవడం కనీసం వార్షిక బడ్జెట్లో కూడా 6శాతం కేటాయింపులు లేకపోవడము శోచనీయం వేతన జీవులకు ఆదాయపన్నులో రాయితీ కూడా నిరాశ జనకంగానే ఉన్నది ప్రామాణిక తగ్గింపు 50వేల నుండి 75వేలకు పెంచినప్పటికీ పాత పన్ను విధానాన్ని కొనసాగిస్తూ అంతర్గత స్లాబుల మార్పుతూ పన్ను చెల్లించే విధంగా ఉండటం నిరాశను కలిగిస్తుంది. కనీసపు పన్ను మినహాయింపు ఆదాయాన్ని ఐదు లక్షల వేస్తారని వేతన జీవులు ఆశించారు. కానీ ఆ విధంగా జరగకపోవడం నిరాశను కలిగిస్తుందని ఏఎస్ నాయుడు తెలిపారు.

## వ్యవసాయ రంగానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బడ్జెట్ బలోపేతం



అల్లిపురం, జూలై 24, ప్రభాతవార్త

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన కేంద్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలోపేతం చేస్తుందని కోర మాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అరుణ్ అలగప్పన్ అన్నారు. వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మిగిలిపోయినందున భరోసాపై కేంద్ర బడ్జెట్‌లోని ప్రాధాన్యతను స్వాగతిస్తున్నామన్నారు. కోటి మంది రైతులను సేంద్రియ వ్యవసాయంలోకి తీసుకురావడానికి రాబోయే రెండేళ్లలో పెద్ద ఎత్తున ఉద్యానవన ఉత్పత్తి ప్రోత్సహించాలనే ప్రభుత్వం నిబద్ధత వ్యవసాయ ఉత్పాదకత స్థిరత్వాన్ని గణనీయంగా పెంచుతుందన్నారు.

## అక్రమ బడ్డీలను తొలగించిన జీవీఎంసీ



ఆరిలోవ, జూలై 24, ప్రభాతవార్త

రోడ్లను ఆక్రమించి అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇష్టానుసారంగా నడిపేందుకు వీలులేకుండా బడ్డీలను ఏర్పాటు చేయడం మరల ఆ బడ్డీలే వేల రూపాయలకు అమ్ముకుం జరుపడంతో జీవీఎంసీ అధికారులు కొరడ విప్పారు. స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్ నుండి ఆరిలోవకు వెళ్లే దారిలో కోట్ల ఖర్చు పెట్టి నూతన బ్రిడ్జి ఏర్పాటు చేసి విషయం తెలిసిందే. అయితే కొంత మంది అధికారపార్టీ నాయకుల అండదండలతో రోడ్డు ఇరు వైపుల బడ్డీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమయారు. దీంతో వాహానాలు రాక పోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో స్థానికులు పిర్యాధు మేరకు జీవీయంసీ అధికారులు ఆదేశాలు మేరకు బుధవారం జీవీయంసీ స్కాడ్ సిబ్బంది అడ్డుకట్ట వేసి అక్రమ బడ్డీలను తొలగించారు. ఎవరైనా అనాధికారికంగా బడ్డీలు ఏర్పాటు చేసినట్లేయితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నూతన చట్టాలపై అవగాహన



అనకాపల్లి, జూలై 24, ప్రభాతవార్త

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న మిషన్ శక్తి వంద రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం అనకాపల్లి మండలం కోడూరు గొలగాం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ జిల్లా డైరెక్టర్ అనంతలక్ష్మి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పని ప్రదేశాల్లో స్త్రీలతో పాటు పిల్లలపై జరిగే అత్యాచారాలు ఇతర నేరాలపై ప్రభుత్వం తీసుక వచ్చిన మూడు చట్టాలపై అవగాహన కల్పించారు. మిషన్‌శక్తి కార్యక్రమం వంద రోజులపాటు నిర్వహించ బడుతుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమం ప్రారంభమైందని జరుగుతుందని అన్నారు. సిపిడిఒ ప్రభావతి, సెక్టర్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## 10,707 మంది పాఠశాలలు మారిన విద్యార్థులు

### వివరాలను ఆన్‌లైన్ చేసే ఏర్పాట్లు : జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు



రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో గల 2,972 పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో 1 లక్ష 73 వేల 735 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు అన్నారు. ఇంకా 10,707 మంది విద్యార్థులు వారు చదివిన పాఠశాల నుండి వేరొక పాఠశాలల్లో చేరడంతో వారిని సంబంధిత పాఠశాలల్లో వారి పేర్లు ఆన్‌లైన్ చేసి రెండు రోజులల్లో పూర్తి చేసే ప్రక్రియ వేగంగా జరుగుతుందని డిఇఒ అన్నారు. 6.16 శాతం బడిబయట ఉన్నారన్నారు. రంపచోడవరం, అడ్డతీగల, రాజ వొమ్మంగి మండలకేంద్రాల్లో గల విద్యాశాఖ కార్యాలయాల్లో ఆన్‌లైన్ వివరాలపై తనిఖీలను చేసామన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు. విద్యార్థులు వివరాలను యూడైస్ ప్లస్‌లో ఆన్‌లైన్ చేయాలన్నారు. శిధిలావస్థస్థితిలో ఉన్న పాఠశాలల భవనాల్లో విద్యాబ్యాసాన్ని సాగించవద్దని యంఇఒ.2 సూరయ్యరెడ్డికి సూచించారు. జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు, మండల విద్యాదికారి.2 తూము సూరయ్యరెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, సతీష్, మంగరాజు, విష్ణు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష,అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## నీటమునిగిన జాతీయ రహదారులను పరిశీలించిన ఏఎస్‌పి



చింతూరు, జూలై 24 ప్రభాతవార్త

చింతూరు ఎఎస్‌పి రాహులమీనా బుధవారం వరదల కారణంగా నీటమునిగిన చింతూరు భద్రాచలం యన్.హెచ్.30,చింతూరు ఒరిస్సా యన్.హెచ్.326 రహదారులను పరిశీలించారు.చింతూరు వి.ఆర్.పురం రహదారిపై నీటమునిగిన రోడ్లను పరిశీలించి వరద నీటిలో రహదారులపై ఎవరు దాటకుండా పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బందితో నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.అనంతరం ఫ్లడ్ షల్టర్‌లో ఆశ్రయం పొందుతున్న కుటుంబాలతో ఆయన మాట్లాడి క్యాంపుల్లో ఉన్న సౌకర్యాలు తదితర అంశాల గురించి ఆరాతీశారు.ఆయన వెంట చింతూరు సి ఐ గజేంద్రకుమార్,యస్.ఐ.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ముంపు బాధితులకు పరిహారం అందించాలి

### పోలవరంకు బడ్జెట్ కేటాయించటం పట్ల హర్షం



చింతూరు, జూలై 24 ప్రభాతవార్త

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పోలవరం నిర్మాణానికి అవసరమైన రూ॥12వేట కోట్లరూపాయలను బడ్జెట్‌లో కేటాయించటం పట్ల బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, మండల అధ్యక్షులు రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.పోలవరం ముంపు బాధితులకు ఆ బడ్జెట్ నుండి పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఈ విషయంపై ముఖ్యమంత్రి వర్యులు చోరవ చూపాలని వారు కోరారు.కేంద్రం ఇచ్చే బియ్యాన్ని వరద బియ్యంగా చూపవద్దని,ముంపు మండలాల్లో ఆగష్టు,సెప్టెంబర్ నెలలకు ఇవ్వాల్సిన గరీబ్ కళ్యాణ్ యోజన క్రింద ఫ్రీగా వచ్చే బియ్యాన్ని అధికారులు పంచుతూ వరద భాధితులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇచ్చే బియ్యాన్ని ఇవ్వకుండా ఆపుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని,వెంటనే వరద బియ్యాన్ని, నిత్యావసర సరుకులను అందజేయాలని వారు డిమాండ్ చేశారు.

## చంద్రబాబు వల్లే కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు : విశాఖ తెలుగు మహిళలు



విశాఖపట్నం,జూలై 24 ప్రభాతవార్త

కేంద్రంవిడుదల చేసిన 2024-25 బడ్జెట్‌లో అమరావతి రాజధానికి 15వేల కోట్ల రూపాయలు విడుదల చేయటం హర్షనీయమని సర్వసిద్ధి అనంతలక్ష్మి అన్నారు. బుధవారం జీవిఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి కోసం నిధుల చేయటం, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందించేందుకు సుముకత తెలపడం, వైజాగ్ చెన్నై ప్రత్యేక కారిడార్‌కు నిధులు మంజూరు చేయడం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం, కేంద్రం నుండి నిధులు విడుదల చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఆంధ్రరాష్ట్రానికి శుభపరిణామం అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ.సుజాత, రామాలక్ష్మి, కాసులమ్మ, సౌజన్య, గోవిందమ్మా, వేని,దవాలా, లలిత, తదితరులు పాల్గొన్నారు.

### వరదల సమయంలో ఆసుపత్రికి ముందస్తుగా తరలించిన

## గర్భిణులకు మెరుగైన వైద్యసేవలందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి జమాల్ పాషా




కూనవరం, జూలై 24, (ప్రభాతవార్త)

గోదావరి వరదల సమయంలో కూనవరం సిహెచ్‌సీకి, చింతూరు ఏరియా ఆసుపత్రులకు ముందస్తుగా తరలించిన గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ధికారి డాక్టర్ జమాల్ పాషా తెలిపారు. బుధవారం నాడు ఆయన కూనవరం మండలం కోతులగుట్ట వద్ద సిహెచ్‌సిలో ఉన్న గర్భిణీలతో ఆయన మాట్లాడారు. వరదల సమయంలో చింతూరు డివిజన్లో అన్ని రహదారులు వరదకు మునిగిపోవడంతో గర్భిణీలకు వైద్య సేవలు అందించేందుకు వారికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పలువురిని చింతూరు ఏరియా ఆసుపత్రికి, కోతులగుట్ట సిహెచ్‌సికి తరలించడం జరిగిందన్నారు. వైద్య సేవలు అందించేందుకు గైనకాలజిస్టులు, ఎనస్తీషియా ఇతర స్పెషలిస్టు వైద్యులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పి.పుల్లయ్య, కూనవరం సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేష్‌బాబు, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ టివీ శేషిరెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ పి.శ్వేత, ఎనస్థీషియా డాక్టర్ పి.పద్మావతి, డాక్టర్ హారిక, డాక్టర్ సి తేజ, డాక్టర్ వివేక్ నాయక్, డాక్టర్ సుభాష్, కూనవరం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ కె.సునీల్‌కుమార్, డాక్టర్ రాజీవ్, హెడ్‌నర్స్ బి.బొజ్జి, హెల్త్ సూపర్‌వైజర్ డి.శ్రీనివాస్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ విడుదల చేయటంపై హర్షం

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్



విశాఖపట్నం,జూలై 24 ప్రభాతవార్త

లోక్‌సభలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ పై నజీర్ స్పందిస్తూ అమరావతి నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయలు కేటాయించడంతో పాటు రానున్న రోజుల్లో ఏపీకీ పెద్దఎత్తున నిధులు కేటాయిస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం కట్టు బడి ఉందని ప్రకటించి రాష్ట్ర ప్రజల్లో అనందం నింపారన్నారు. ఇతర సంస్థల నుంచి రాష్ట్రానికి వనరులను తీసుకొచ్చేలా కేంద్రం గ్యారంటీ ఇస్తామని ఆర్థికశాఖ మంత్రి ప్రకటించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతున్నారు. గత ప్రభుత్వ పెద్దలు మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేశారని నజీర్ ధ్వజమెత్తారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు అందిస్తామని నిర్మలసీతారామన్ ప్రకటించడం పట్ల నజీర్ కృతజ్ఞతలు తెలిపారు.

## వీఎంఆర్‌డిఏ కమిషనర్ కెఎస్ విశ్వనాథ్‌కు అభినందనలు



జగదాంబ, జూలై 24, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఎ కమిషనర్‌గా భాద్యతలు చేపట్టిన కెఎస్ విశ్వనాథన్‌కు తెలుగదేశం పార్లమెంటరీపార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి బుధవారం కమిషనర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛా న్నిచ్చి అభినందనలు తెలిపారు. నిజాయితీ నిబద్ధత కలిగిన అధికారి అని కొనియాడారు. జాయింట్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడు వెంకటేశ్వరమెట్ట దేవాలయ భూముల సర్వేనెంబర్ 1450 విషయంలో ఆయన పనితీరును పరిశీలించామని పారదర్శంగా విచారణ జరిపి భాధితులకు భరోసా ఇచ్చిన యువఅధికారి కెఎస్ విశ్వనాథన్ అని విల్లూరి చక్రవర్తి పేర్కొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వడం హర్షనీయం : వడ్డీ శిరీష



విశాఖపట్నం,జూలై 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి 15వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం, విభజన హామీలపై ప్రత్యేక దృష్టిపెట్టడం, విశాఖ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్, విశాఖ స్టీల్ ప్లాంట్ క్యాపెక్స్‌కు 620 కోట్లు ,పోలవరం ,అమరావతి నిర్మాణం పై పూర్తి బాధ్యతలు కేంద్రమే చూసుకుంటున్నందుకు వడ్డీ శిరీష హర్షం వ్యక్తంచేశారు. మహిళలు, బాలికల కోసం 3 లక్షల కోట్ల తోపథకాలు, విద్యా,ఉపాధి,నైపుణ్యాభివృద్ధికి 1.48 లక్షల కోట్లు కేంద్రం బడ్జెట్ ప్రధాన అంశంగా ఉంచడం అనేది చాలా ఆనందదాయకమైన విషయమని దీనిపై కూటమి ప్రభుత్వం మొదటిగా సాధించిన విజయం అని రాష్ట్ర భవిష్యత్తు ఇంక చూడవసరం లేదని ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన ప్రాధాన్యత చెప్పుఓ తగ్గిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, పవన్‌కళ్యాణ్‌కు, పురందేశ్వరికి అభినందనలు తెలియజేశారు. కూటమికి ఎన్నికల్లో మద్దతు ఇచ్చిన తాను ఈ కేంద్ర బడ్జెట్ స్వాగతిస్తున్నామని తెలియజేశారు.

## కష్టకాలంలో బాసటగా నిలుస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే దంపతులు



రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

కష్టకాలంలో ఉన్న వారిపట్ల రంపచోడవరం ఎమ్మెల్యే దంపతులు మేమున్నా మంటూ బాసటగా నిలుస్తున్నారు. మేము మీకుటుంబ సభ్యులమే అంటూ భరోసాని ఇస్తున్నారు. ఇటీవల రంపచోడవరం మండలం ఐ.పోలవరం కాలువలో వాగు ప్రవాహానికి వెలమలకోట గ్రామానికి చెందిన సారపు వెంకన్నదొర మరణించిన విషయం తెలిసిందే. వారి కుటుంబానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్‌బాస్కర్‌లు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని పంపించారు. బుధవారం ఆనగదుని పార్టీ నాయకులు సలాది బాపిరాజు, పార్టీ ప్రదాన కార్యదర్శి పి.మోహన్ అందించారు. ఈకార్యక్రమంలో బాపిరాజు, మోహన్, వెంకటరమణ, ఎస్.వెంకన్న పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, లైన్ డిపార్ట్‌మెంట్స్ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం



మధురవాడ, జూలై 24, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన డా.పి జగదీశ్వరరావు జిఆలలవైద్య ఆరోగ్యశాఖాధికారి, విశాఖ లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో జిల్లా సమన్వయకమిటీ సమావేశం జరి గింది. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి మాట్లాడుతూ ఏపీలో మలేరియా కేసులు లేకుండా చేయాలని ఇది సాదించాలంటే అన్ని డిపా ర్ట్మెంట్స్ తాలుకా హాస్పిటల్స్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, కేజీహెచ్, విజిహెచ్ మొదలగు వారి సహకరంతోనే సాద్యమవుతుందన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని డిపార్ట్‌మెంటు అధికారుల వారి వారి కార్యాలయాల పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ముఖ్యంగా స్కూల్స్ హాస్టల్స్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ దోమలు వృద్ది చెందకుండా చూసుకోవాలని ఆదేశించారు. డిఆర్ఓ అన్ని డిపార్ట్మెంట్స్‌కు సర్క్యులర్ విడుదల చేస్తామని తెలిపారు. డిఈఓ, ఏపిఆర్ఓ (పిఆర్ అండ్ ఆర్‌డి) ఆర్‌డబ్ల్యుఎస్, ఏపిఎన్‌ఏ, ఫిషరీస్ డిపార్టుమెంటు సూపరింటెండెంట్ కేజీహెచ్ పిడి, ఐసిడిఎస్, పిడి డిఆర్‌డిఏ డా. బి ఉమావతి, డిపిఎంఓ బి నాగేశ్వరరావు డెమో డా.సమత ఆర్‌బిఎస్‌కె సమన్వయకర్త వైద్యాధికారులు మలేరియా సిబ్బంది నాగభూషణం ఎంపిహెచ్‌ఈఓ పాల్గొన్నారు.

## వైభవంగా అగనంపూడి ఓం శాంతి బ్రహ్మకుమారీస్ వార్షికోత్సవం



అగనంపూడి, జూలై 24, ప్రభాతవార్త

ఆగనంపూడి దివ్యజ్యోతి భవన్ 11వ వార్షికోత్సవ సందర్భంగా జూలై 20వ తేదీ నుంచి 24తేదీ వరకు అఖండ పరివర్తన బట్టి ముగిసింది. ముఖ్య అతిధిలు జ్యోటి ప్రజ్వలన చేసి పిల్లల్చే కూచిపూడి ముత్లాయ ప్రదర్శించడం జరిగింది.అనకాపల్లి వర్తక సంగం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ దివ్యజ్యోతి భవన్ ఆయన జన్మదినోత్సవంగా కేక్ కట్‌చేసారు. ముంబాయి నుంచి విచ్చేసిన రాజయోగి బికే గణేష్ భాయిజీ మాట్లాడుతూ ప్రజాపితా బాబా లోకకళ్యాణ నిమిత్తం తన 86కోట్ల ఆస్తిని త్యాగం చేసి 140దేశాల్లో బ్రహ్మకుమారి సంస్థలు ఏర్పాటు చేయడం జరిగింది. ఏరియా ఆసుపత్రి సూపర్టెంట్ డా.జెఓ భారతి మాట్లాడుతూ మనిషి ఒత్తిడి వల్ల వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారని సంస్థ చేస్తున్న సేవలు ఎనలేనివి అని ఆన్నారు. కొణతాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నా పుట్టినరోజు ఇటువంటి సేవా సంస్థ వార్షికోత్సవంలో చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సంస్థ అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని అన్నారు. విశాఖ జిల్లా బ్రాహ్మకుమారిస్ కోఆర్డినేటర్ రాజయోగి బికే సోమేశ్వర్ అక్కయ్యసభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అగనంపూడి దివ్యజ్యోతి భవన్ ఇంచార్జి బీకే రామకోటి 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, 85వ వార్డు ఇంచార్జి ఇల్లపు ప్రసాదరేడిసి చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డా.ఈతలపాక సుజాత

జగదాంబ, జూలై 24, ప్రభాతవార్త

జివిఎంసి నూతన జివిఎంసి కమిషనర్‌గా పదవీ భాధ్యతలు చేపట్టిన డా.పి.సంపత్‌కుమార్‌ని ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్చం అందచేసి స్వాగతాభినందనలు తెలిపిన రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత.

## రైతు బజార్‌లలో రూ.48లకే టమాట

విశాఖపట్నం,జూలై 24 ప్రభాతవార్త

రైలుబజార్‌లలో రూ.48లకే టమాట అందిస్తున్నాట్లు సంయుక్త కలెక్టర్ ,చైర్మన్ రైతు బజార్సు తెలిపారు. ప్రస్తుతం టమాటో ధర విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశానుసారముగా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా నుండి టమోటాలను కొనుగోలుచేసి వినియోగదారులకు బహిరంగ మార్కెట్లో ధర కన్న తక్కువగా ఆయా రోజుల్లో కొనుగోలు చేసిన ధరలకు అనుగుణంగా అన్ని రైతు బజార్‌లలో అందుబాటులో ఉంచుతారని తెలిపారు.

## వైభవంగా సంకటహర చతుర్థి పూజ

జగదాంబ, జూలై 24, ప్రభాతవార్త

జాతీయరహదారి పోర్టు ఆసుపత్రి ఎదురుగా గల శ్రీలక్ష్మి వినాయక ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజ అత్యంత వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు శ్రీబాలానాంద శివాచార్య స్వామి వారు శైవ ఆగమ సాంప్రదాయంలో ఘనంగా నిర్వహించారు.పూజలో పాల్గొన్న భక్తులందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ ఉపాధ్యాయుల సుబ్రమణ్యశర్మ, కెవి రమణ, శ్రీగురుపాద సేవాసమితి సభ్యులు భక్తులు, సేవకులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ (13844)
హెచ్.నెం.49-52-5/4, శ్రీ కన్య టవర్స్, శాంతిపురం, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, విశాఖపట్నం వారికి ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1) M/s శ్రీకాంత్ ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ అమ్ము శ్రీకాంత్, పార్టనర్: శ్రీ అమ్ము కీర్తి, 2) శ్రీ అమ్ము శ్రీకాంత్, తండ్రి: శ్రీరామ్ ప్రసాద్, 3) అమ్ము కీర్తి, భర్త: ఎ. శ్రీకాంత్ మరియు 4) శ్రీ వివిఎస్ఎస్ మూర్తి, తండ్రి: రామారావు వారు 21.07.2024 తేదీ నాటికి చెల్లించవలసిన బకాయి రూ.12,34,70,200.50/- (అక్షరాల పన్నెండు కోట్ల ముప్పై నాలుగు లక్షల డబ్బై వేల రెండు వందల రూపాయలు మరియు యాభై పైసలు) + వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం-I అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని 28.08.2024 వ తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 28.08.2024 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు | ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 26.08.2024, సా॥ 5.00 గం.ల లోపు

అమ్మకానికి పెట్టిన స్థిరాస్తి పూర్తి వివరములు:

(1). శ్రీ అమ్ము శ్రీకాంత్, తండ్రి: శ్రీ రామ్ ప్రసాద్ పేరునగల ఆస్తి: విశాఖపట్నం జిల్లా మరియు అనకాపల్లి ఎస్ఆర్ఒ, కొత్తపూరు, సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, బ్లాక్ డి, ఎస్.నెం. 417/10 & 417/8, "సత్య శ్రీనగర్" లే-అవుట్ (ఉడా ఎల్ఆర్ఎస్ ఆర్‌సి నెం. 7540/08/ఎల్3, తేది. 09-07-2010 ప్రకారం), మొత్తం ఎ. 17.33 సెంట్లు విస్తీర్ణంలో 3982.14 చ॥గ॥ లేదా 3329.58 చ॥మీ॥ స్థలం (దిగువున 16 ఐటమ్‌లులో వివరించబడినవి).

| ఆస్తి వివరాలు | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము |
|---|---|---|
| ఆస్తి నెం-1: మొత్తం 200.00 చ॥గ॥ లేదా 167.22 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి1. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-20ఎ, దక్షిణం: ప్లాట్ నెం. డి-1ఎలో ఖాళీ భూమి, పడమర: 40 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఆస్తి. | రూ. 10,80,000/- | రూ. 1,08,000/- |
| ఆస్తి నెం-2: మొత్తం 160.00 చ॥గ॥ లేదా 133.78 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి1ఎ. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-20, దక్షిణం: ప్లాట్ నెం. డి-2, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-1. | రూ. 8,64,000/- | రూ. 86,400/- |
| ఆస్తి నెం-3: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి2. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-19, దక్షిణం: ప్లాట్ నెం. డి-3, పడమర: 40 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-1ఎ. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-4: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి3. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-18, దక్షిణం: ప్లాట్ నెం. డి-4, పడమర: 40 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-2. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-5: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి4. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-17, దక్షిణం: ప్లాట్ నెం. డి-5, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-3. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-6: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి5. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-16, దక్షిణం: ప్లాట్ నెం. డి-6, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-5. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-7: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి6. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-15, దక్షిణం: ప్లాట్ నెం. డి-7, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-5. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-8: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి7. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-14, దక్షిణం: ప్లాట్ నెం. డి-8, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-6. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-9: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి8. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-13, దక్షిణం: ప్లాట్ నెం. డి-9, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-7. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-10: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి9. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-12, దక్షిణం: ప్లాట్ నెం. డి-10, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-8. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-11: మొత్తం 266.66 చ॥గ॥ లేదా 222.96 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి10. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.డి-11, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-9. | రూ. 14,39,964/- | రూ. 1,43,996/- |
| ఆస్తి నెం-12: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి11. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.డి-10, ఉత్తరం: ప్లాట్ నెం. డి-12. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |
| ఆస్తి నెం-13: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి12. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.డి-11, పడమర: ప్లాట్ నెం.డి-9, ఉత్తరం: ప్లాట్ నెం. డి-13. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |
| ఆస్తి నెం-14: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి13. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-12, పడమర: ప్లాట్ నెం. డి-8, ఉత్తరం: ప్లాట్ నెం. డి-14. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |
| ఆస్తి నెం-15: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి14. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-13, పడమర: ప్లాట్ నెం. డి-7, ఉత్తరం: ప్లాట్ నెం. డి-15. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |
| ఆస్తి నెం-16: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి15. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-14, పడమర: ప్లాట్ నెం. డి-6, ఉత్తరం: ప్లాట్ నెం. డి-16. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |

(2). శ్రీమతి అమ్ము కీర్తి, భర్త: అమ్ము శ్రీకాంత్ పేరునగల ఆస్తి: విశాఖపట్నం జిల్లా మరియు అనకాపల్లి ఎస్ఆర్ఒ, కొత్తపూరు, సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, బ్లాక్ డి, ఎస్.నెం. 417/10 & 417/8, "సత్య శ్రీనగర్" లే-అవుట్ (ఉడా ఎల్ఆర్ఎస్ ఆర్‌సి నెం. 7540/08/ఎల్3, తేది. 09-07-2010 ప్రకారం), మొత్తం ఎ. 17.33 సెంట్లు విస్తీర్ణంలో 2088.84 చ॥గ॥ లేదా 1764.54 చ॥మీ॥ (దిగువున 9 ఐటమ్‌లులో వివరించబడినవి).

| ఆస్తి వివరాలు | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము |
|---|---|---|
| ఆస్తి నెం-17: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి16. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-15, పడమర: ప్లాట్ నెం. డి-5, ఉత్తరం: ప్లాట్ నెం. డి-17. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |
| ఆస్తి నెం-18: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి17. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-16, పడమర: ప్లాట్ నెం. డి-4, ఉత్తరం: ప్లాట్ నెం. డి-18. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |
| ఆస్తి నెం-19: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి18. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-17, పడమర: ప్లాట్ నెం. డి-3, ఉత్తరం: ప్లాట్ నెం. డి-19. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |
| ఆస్తి నెం-20: మొత్తం 244.44 చ॥గ॥ లేదా 204.38 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి19. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-18, పడమర: ప్లాట్ నెం. డి-2, ఉత్తరం: ప్లాట్ నెం. డి-20. | రూ. 13,19,976/- | రూ. 1,31,998/- |
| ఆస్తి నెం-21: మొత్తం 146.66 చ॥గ॥ లేదా 122.62 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి20. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-19, పడమర: ప్లాట్ నెం. డి-1ఎ, ఉత్తరం: ప్లాట్ నెం. డి-20ఎ. | రూ. 7,91,964/- | రూ. 79,196/- |
| ఆస్తి నెం-22: మొత్తం 152.77 చ॥గ॥ లేదా 127.73 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి20ఎ. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. డి-20, పడమర: ప్లాట్ నెం. డి-1, ఉత్తరం: ఇతరుల ఆస్తి | రూ. 8,24,958/- | రూ. 82,496/- |
| ఆస్తి నెం-23: మొత్తం 291.66 చ॥గ॥ లేదా 243.86 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి21. హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: ప్లాట్ నెం. డి-22లో ఖాళీ భూమి, పడమర: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఆస్తి | రూ. 15,74,964/- | రూ. 1,57,496/- |
| ఆస్తి నెం-24: మొత్తం 265.55 చ॥గ॥ లేదా 222.03 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి22. హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: ప్లాట్ నెం. డి-23లో ఖాళీ భూమి, పడమర: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-21లో ఖాళీ భూమి | రూ. 14,33,970/- | రూ. 1,43,397/- |
| ఆస్తి నెం-25: మొత్తం 254.44 చ॥గ॥ లేదా 212.74 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ భూమి ప్లాట్ నెం. డి23. హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి, దక్షిణం: ప్లాట్ నెం. డి-24లో ఖాళీ భూమి, పడమర: 30 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. డి-22లో ఖాళీ భూమి | రూ. 13,73,976/- | రూ. 1,37,398/- |

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, ఛీఫ్ మేనేజర్ గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 9440905181. ఇమెయిల్: cb13844@canarabank.com.
ఇ-వేలం విధానం కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 22.07.2024, ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# క్రమశిక్షణతో విధులు నిర్వర్తించండి

**మౌలిక సదుపాయాల్లో లోపాలు ఉంటే వెంటనే తెలియజేయండి**

**జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అన్ని విభాగాలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ .సంపత్ కుమార్**



విశాఖపట్నం, జూలై, 24, ప్రభాతవార్త

ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని జీవీఎంసీ కమిషనర్ .పి . సంపత్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో అన్ని విభాగాలను, సెల్లార్ ఫ్లోర్ లో బ్యాటరీ కార్ పార్కింగ్ అవరణ, సౌకర్య, సచివాలయ కేంద్రం మొదలైన విభాగాలను, ఉన్నతాధికారుల గదులను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి ఉద్యోగి క్రమశిక్షణ కలిగి పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్యాలయం కూడా పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, వాతావరణం లో విధులు నిర్వహించాలన్నారు. అందరు అధికారుల గదులలో వాష్ రూమ్ సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పలు విభాగాల్లో ఉద్యోగులతో మాట్లాడుతూ విధుల నిర్వహణకు అనుకూలంగా గాలి, వెలుతురు కలిగి ఉన్నదీ, లేనిదీ అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో ఉద్యోగులకు కల్పించిన మౌలిక సదుపాయాల్లో లోపాలు ఉంటే వెంటనే ఆఫీసు ఇంచార్జ్ కు తెలియపరచాలన్నారు. పలువొట్ల ఉద్యోగులకు కల్పించిన మరుగుదొడ్డు పరిశుభ్రంగా లేవని, వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రపరిచేటట్లు పర్యవేక్షణ చేయాల్సిన ఆఫీస్ ఇంచార్జ్ డి.శశి వెంకటేశ్వరరావు ను ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో ఆవరణలో నీడనిచ్చే మొక్కలను నాటాలని డిడిహెచ్ ఎం.దామోదర రావు ను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ సరిచేయాలని, కార్యాలయంలో అస్తవ్యస్తంగా ఉన్న వ్యర్థాలను తొలగించి వినియోగానికి పనికిరాని వస్తువులను వేలం వేయాలని, కార్యాలయంలో పలువొట్ల చీకటిని గమనించి విద్యుత్ బల్బులను ఏర్పాటు చేయాలని, తదుపరి తన పర్యవేక్షణకు వచ్చేటప్పటికి అన్ని సమస్యలు పరిష్కరించి కార్యాలయంలోని అన్ని విభాగాలలో సమస్యలు లేకుండా అందంగా తీర్చిదిద్దాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణరాజును కమిషనర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఎస్. ఎస్.వర్మ, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ వాసుదేవ రెడ్డి, కార్యదర్శి పి.నల్లనయ్య, పర్యవేక్షక ఇంజనీర్లు కే.వి.ఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల్, కృష్ణారావు, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంవిడి ఫణి రామ్, తదితర అధికారులు పాల్గొన్నారు

## చిరు ఉద్యోగులను, కార్మికులను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్ : సిఐటియు



అరకులోయ, జూలై, 24, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ చిరు ఉద్యోగులను, కార్మికులను నిరాశపరిచే విధంగా ఉందని సిఐటియు జిల్లా తీసింది జోసింగి చిన్నయ్య పడాల్, ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు లు అన్నారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి. లక్ష్యాలను సాధించడానికి ఉపయోగపడే జాతీయ ఆరోగ్య మిషన్, ఐసిడిఎస్, సర్వ శిక్ష అభియాన్, మధ్యాహ్న భోజనం, ఆయుష్మాన్ భారత్ ,తదితర కేంద్ర పథకాలకు కేటాయింపులు పెంచలేదన్నారు. బడ్జెట్ అభివృద్ధికి తోడ్పడకపోగా పథకాలలో పనిచేసే కోట్లాది మంది చిరు ఉద్యోగులకు వేతనాలు పెరిగే అవకాశం లేదని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులను చిరు ఉద్యోగులను నిరాశ కలిగించే విధంగా ఉందని అన్నారు. అదేవిధంగా 2022-2023 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ఉపాధి కి ఖర్చు చేసిన మొత్తం కంటే ఈ బడ్జెట్లో చేసిన కేటాయింపులు తక్కువగా ఉందని, ఇలా అయితే ఉపాధి ఎక్కడ పెరుగుతుందని అన్నారు. విద్య, వైద్యం పై ఖర్చు పెంచలేదని, పైగా జీఎస్టీ లో ఆరోగ్యానికి 2.5 కేటాయింపులు ఉండాలని కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. సంపన్నుల కట్టే ప్రత్యక్ష పన్నుల్లో 29 వేలకోట్లు రాయితీలు ప్రభుత్వం ప్రకటించిందని, అదేవిధంగా సామాన్య ప్రజలు కట్టే పరోక్ష పన్నుల్లో 8 వేల కోట్లు రాయితీలు మాత్రమే ఇచ్చిందని అన్నారు. ధనవంతులకు మేలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఉందని అన్నారు. కార్మికులకు సంక్షేమం, కనీస వేతనాలు మరియు ఇతర సమస్యలపై కార్మిక సంఘాలు కార్మిక మంత్రి కి ముందుగా సమస్యలపై కోర్కెల పత్రం ఇచ్చినా, ప్రభుత్వం కార్మిక సమస్యలపై స్పందించకపోవడం విచారకరమన్నారు. కేంద్రం ప్రకటించిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ ను సిఐటియు తిరస్కరిస్తున్నట్లు తెలిపారు.

## తగరపువలసలో 15 ఏళ్లగా అభివృద్ధికి నోచుకోని పాచిమెట్ల



భీమునిపట్నం జూలై, 24, ప్రభాతవార్త

తగరపువలస జీవీఎంసీ 1వ వార్డు స్థానిక బాలాజీ నగర్ పాచిమెట్ల 2008 వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల నివాసాల కొరకు ప్రభుత్వ స్థలంపై పాచిమెట్ల మంజూరు చేయడం జరిగింది. అనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఎటువంటి అభివృద్ధి జరగలేదు, లబ్ధిదారులు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక జీవీఎంసీ 1వ వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు దృష్టికి తీసుకురాగా అభివృద్ధి పై దృష్టి సారించి తక్షణమే సచివాలయ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తో మాట్లాడడం జరిగింది. జీవీఎంసీ ఏఈ తో మాట్లాడి లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా కోరడం జరిగింది. లైన్ మాన్ వెంకట్ రెడ్డి వచ్చి ఎన్ని లైట్లు వదవాయ పరిశీలించడం జరిగింది . ఈ కార్యక్రమంలో తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో మా ప్రభుత్వంలో పాచి మెట్ల అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు దొంతల సూర్య విశాఖ జిల్లా పార్లమెంటరీ యూత్ సెక్రెటరీ పిల్ల రాజేష్ జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ యూత్ సెక్రటరీ దంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రేన్ ఢీకొని వృద్ధుడు దుర్మరణం



ఆనందపురం, జూలై, 24, ప్రభాతవార్త

ఆనందపురం జంక్షన్ లో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు దుర్మరణం చెందాడు. మండలంలోని వేములవలస పువ్వుల మార్కెట్ కాలనీకి చెందిన ఎస్.కే అలీ (63) ఇంటివద్ద నుంచి ఆనందపురం జంక్షన్ కు నడుచుకొని వస్తున్నాడు. ఈ లోగా అతని వెనుక వైపు నుంచి వస్తున్న క్రేన్ కు (బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపు తప్పి అలీని బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో అలీ కి తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం తగరపువలస ఆస్పత్రికి తరలించారు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. విద్యుత్ శాఖలో లైన్ మెన్ గా పని చేసి పదవీ విరమణ చేసిన ఆయన ఆనందపురం పువ్వుల మార్కెట్ పక్కన మనీదు నిర్మాణానికి తీవ్ర కృషి చేశారు. ఆయన మృతి పట్ల నాయకులు ముస్లిం మత పెద్దలు తమ సంతాపం వ్యక్తం చేశారు.

## ఒరిగిన విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం



ఆనందపురం, జూలై, 24, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని చందక పంచాయతీ జగన్నాథపురంలో విద్యుత్ స్తంభం ఒరిగి పోవడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామ మధ్యలో నుంచి ఉన్న విద్యుత్ లైన్ స్తంభం గత కొన్ని రోజులుగా పక్కకు ఒరుగుపోయి ఉంది. దీంతో ప్రమాద భరితంగా మారడంతో స్థానికులు స్తంభం మొదట మట్టి గ్రావెలు వేసి ఉంచారు. కాగా ఇటీవల వర్షాలకు మట్టి కొట్టుకు పోయి స్తంభం ఒక పక్కకు బాగా ఒరిగి పోయింది. దీంతో స్తంభం ఎప్పుడు కూలిపోయి ప్రమాదం సంభవిస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి స్తంభాన్ని సరిచేయాలని కోరుతున్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



పాడేరు, జూలై, 24, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఈ క్రింది పోస్టులకు: కామర్స్-1 కంప్యూటర్ సైన్స్-1 కంప్యూటర్ అప్లికేషన్-1 హార్టికల్చర్-1 హిస్టరీ -1 ఫిజికల్ డైరెక్టర్ -1 లైబ్రరీ సైన్స్-1 మ్యాథ్స్ -1 సంబంధించి అతిథి అధ్యాపకులను నియమిస్తున్నట్లుఆయన తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 27 సాయంత్రం ఐదు గంటలలోపు ఆఫీసులో దరఖాస్తులను అందజేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ పై బీజేపీ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ హర్షం



పాడేరు, జూలై, 24, ప్రభాతవార్త

బిజెపిప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు అమరావతికి రూ.15వేల కోట్ల ప్రత్యేక సాయం ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ అల్లూరి జిల్లా ప్రధానకార్యదర్శి సల్ల రామకృష్ణతెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతి అభివృద్ధికిరూ.15 వేల కోట్ల ప్రత్యేక సాయంఅవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని నిధులు పోలవరానికి పెద్దపీట త్వరితగతిన పూర్తిచేయడానికి కృషిచేయడం పై అభినందనలుతెలిపారు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేకప్యాకేజీ కింద నిధులువిశాఖ- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్లో కొప్పర్తి, హైదరాబాద్ బెంగళూరు కారిడార్ లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించడం పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు రామకృష్ణ తెలియజేశారు.

## పంటపొలాలు, నారుమడులు సస్యరక్షణపై రైతులకు అవగాహన



ఆనందపురం, జూలై, 24, ప్రభాతవార్త

ఆనందపురం మండలం బోని వరి పొలాలను, నారు మడులను వ్యవసాయ శాఖ అధికారులు బృందం సందర్శించింది. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎం.విశాలాక్షి, మరో శాస్త్రవేత్త పద్మావతి, విశాఖ జిల్లా వనరుల కేంద్రం అధికారి సి హెచ్. సుబ్రమణ్యం, భీమిలి సహాయ సంచాలకుడు బి.విజయ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.సంధ్య రత్న ప్రభ సందర్శించిన వారిలో ఉన్నారు. నారు మడులలో నిలిచిన నీటిని త్వరగా బయటకు తీసి వేయాలని, 3 రోజులు కన్నా ఎక్కువ నిల్వ ఉంటే 5 సెంటుల నారుమడికి 1 కిలో యూరియా 1 కిలో పొటాష్ వేయాలని, జింక్ లోపం గమనిస్తే 1 లీటర్ నీటిలో 2 గ్రాములు జింక్ సల్ఫేట్ కలిపి పిచికారి చేయాలన్నారు. ఆఖరి దమ్ములో ఎకరానికి 20 కిలోల యూరియా, 150 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల పొటాష్ వేసుకోవాలని సూచించారు.

# అయ్యా కలెక్టర్ సారూ.. విద్యుత్ సౌకర్యం కల్పించండయ్యా..

**పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది**





ముంచంగిపుట్టు, జూలై, 24, ప్రభాతవార్త

గడిచిన నెల రోజులుగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం బూసి పుట్టు, పెదబయలు మండలం గిన్నెలకోట, జామి గూడా పంచాయితీ గ్రామాల్లో ప్రజలు విద్యుత్ లేక నెలరోజులుగా అంధకారంలో మగ్గిపోతున్నారు. అందుకు సంబంధించి బుధవారం ఆయా గ్రామాల ప్రజలు స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఏ విధంగా ఉన్నాయి. బూసి పుట్టు, జామి గూడా, గిన్నెలకోట పంచాయతీ గ్రామాల్లో నెల రోజులుగా విద్యుత్తు లేక తామంతా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని నెలరోజులుగా విద్యుత్ శాఖ అధికారుల చుట్టూ సిబ్బంది చుట్టూ తిరిగిన వారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఏ ఒక్కరూ కనీసం స్పందించడం లేదని దూరసుగా సమాధానం చెబుతున్నారని ఆయా గ్రామాలకు చెందిన కె. ధనుర్జయ్, పి.డెవిడ్, బి.బాలు, కె. మిన్నారావు, కె. భీమన్న, వి.మదు,బి.సోమేస్ తోపాటు ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న తామంతా విద్యుత్తు సౌకర్యం లేక అంధకారంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బూసి పుట్టు గ్రామంలో రెండు పాఠశాలలు ఉన్నాయని ఆయా పాఠశాల వసతీగృహాల్లో చదువుకునే విద్యార్థులు విద్యుత్తు లేక రాత్రి వేళల్లో గుడ్డి దీపాలు, కొవ్వొత్తుల వెలుగుల మధ్య ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మారుమూల అటవీ ప్రాంతం కావడంతో రాత్రి సమయాల్లో క్రూర మృగాలు ,విష సర్పాల సంచారం అధికంగా ఉందని విద్యుత్ సదుపాయం లేకపోవడంతో రాత్రి సమయంలో బయటికి రావాలంటేనే భయంగా ఉందని ఏ సమయంలో ఏ క్రూరమృగాలు విష సర్పాలు ఇళ్లల్లో చొరబడి దాడి చేస్తాయో కాటు వేస్తాయో నన్న భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నామని, పాఠశాల వసతీ గృహాల్లో ఉన్న విద్యార్థులు సైతం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం గడిచిన కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో తమ పంచాయతీ గ్రామాల్లో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ఈ సమయంలో తమకు ఎటువంటి ప్రమాదం జరిగిన ఏ ఆసుపత్రికి వెళ్లాలన్న మండల కేంద్రానికి చేరుకోవాలని రాత్రి సమయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో,ఉన్నతాధికారులు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది స్పందించి తమ పంచాయతీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.


## ప్రమాదంలో గాయపడ్డ జనసైనికునికి 50వేల చెక్కు కంపెనీ



గొలుగొండ జూలై, 24, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జనసైనికునికి 50వేల భీమా చెక్కును బుధవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అందజేశారు. మండలంలో చీడిగుమ్మల గ్రామానికి చెందిన షేక్ రహమతుల్ల ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడ్డాడు. ఈయన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడంతో 50వేలు ప్రమాద బీమా చెక్కు మంజురైంది. ఈ మేరకు ఆ చెక్కును బాధితునికి బుధవారం అందజేశారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రం అంతట 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్క జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు అందరు సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. సభ్యత్వం నమోదుతో మీకు మీకుటుంబానికి భరోసాగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ డాక్టర్ కోనా నారాయణరావు, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, మాకవరపాలెం నాయకులు సప్పా నానాజీ, నాయకులు మారిశెట్టి రాజా, కొప్పాక కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెప్టెన్ లక్ష్మీ సేహగల్ 12వ వర్ధంతి వేడుకలు



కసింకోట జూలై, 24, ప్రభాతవార్త

మండలంలోని తేగాడ గ్రామంలో బుధవారం ఘనంగా కెప్టెన్ లక్ష్మీ సేహగల్ వర్ధంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి. ప్రభావతి పాల్గొని కెప్టెన్ లక్ష్మీ సేహగల్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళు లుఅర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 24 అక్టోబర్ 1914లో ఆమె జన్మించారని ఆమె తండ్రి స్వామినాథన్ మద్రాస్ లో ప్రముఖ న్యాయవాదని తల్లి ఎం . వి. అమ్మకుట్టి సామాజిక సేవా కార్యకర్త చిన్నతనంలోనే సెహగల్ విదేశీ వస్తువులు బహిష్కరణ. మద్యపానం నిషేధ,వంటి జాతీయ పోరాటాల్లో పాల్గొన్నారు. 1938లో మద్రాసు వైద్య కళాశాలలో ఎం.బి.బి.ఎస్ గైనకాలజిస్ట్ పూర్తయిన తర్వాత 1940 సింగపూర్ వెళ్లి అక్కడ భారతీయ నిరుపేద ల వాడల్లో వైద్య సాలలు స్థాపించారు భారతీయ కార్మికులకు సేవలు అందించారని తెలిపారు. అక్కడే నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రసంగాలకు ప్రభావితరాలై స్వాతంత్ర ఉద్యమంలో చేరి కెప్టెన్ హోదా పొందారు డాక్టర్ గా వైద్య సేవలు కూడా అందజేశారని, ఆయన స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఆధ్వర్యంలో ఝాన్సీ రెజిమెంట్ కు ప్రాతినిధ్య వహించారన్నారు. 1942లో లహర్ కు చెందిన కర్న్ ప్రేమ కుమార్ సెహగలను లాహర్ లో వివాహం చేసుకొని కాన్పూర్ లో స్థిరపడి కాన్పూర్ లో ప్రజలకు వైద్య సేవలు అందించారని తెలిపారు. 1998లో ఈమెకు పద్మ విభూషణ్ అవార్డు భారత ప్రభుత్వంప్రదానం చేసిందని తెలిపారు. 2002 లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ఆమె వామపక్షాల మద్దతు లో బరిలో దిగారని తెలిపారు. ఎన్నికల్లో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు 97 సంవత్సరాల వయసులో జూలై 23వ తేదీన కాన్పూర్ లో మరణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి .ప్రభావతి,ఐద్వా జిల్లా సెక్రెటరీ డి.డి.వరలక్ష్మి, ఐద్వా జిల్లా నాయకులు యు. నాగమణి. ఎం.శ్రీదేవి, జి. వెంకటలక్ష్మి. పి .అమ్మాజీ, ఎం. ఉమా, ఏం మాణిక్యం, ఎం. వెంకటలక్ష్మి, ఎం .లక్ష్మి, చిన్న నాగమణి, జీ. లక్ష్మి,ఎస్. రవణమ్మ పాల్గొన్నారు

## చెట్టంత పుట్టు



ముంచంగిపుట్టు, జూలై, 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల అటవీ శాఖ కార్యాలయం అనుకొని రోడ్డు పక్కన భారీ చెటంఅంత పుట్ట అందర్నీ ఆకర్షిస్తోంది. గడచిన కొద్ది రోజులుగా ఈ పుట్ట క్రమేపీ పెరుగుతూ వస్తోంది. ఈ భారీ పుట్ట చెట్టునే మించిపోయే విధంగా పెరుగుతుండడంతో అటుగా వెళ్లే వాళ్లంతా ఒక నిమిషం అక్కడ ఆగి ఆ భారీ పుట్టను చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ వెళుతున్నారు.

## ఈదురు గాలులు, భారీ వర్షాలకు నేలకూలిన పలు ఇల్లు


**అప్రమత్తతతో తప్పిన ప్రాణ నష్టయి నిరాశ్రయులైన రెండు పీవీ.టీజీ కుటుంబాలు**



ముంచంగిపుట్టు, జూలై, 24, ప్రభాతవార్త

అల్ప పీడన ద్రోని ప్రభావం కారణంగా గడిచిన వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు మండలంలోని పలు ప్రాంతాల్లో గడ్డలు వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో పాటు కల్వర్టులు వంతెనలు రోడ్లు కొట్టుకుపోవడంతో ఆయా ప్రాంతాలకు రాకపోకలు స్తంభించిపోవడమే కాకుండా మండల కేంద్రానికి సంబంధాలు తెగిపోయాయి ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారుజాము వరకు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడడంతో మండల కేంద్రంలో పలువురు నిరుపేదల ఇల్లు కూలిపోగా విద్యుత్ వైర్లపై భారీ వృక్షాలు కోలడంతో మండల కేంద్రంలో సుమారు నాలుగు వరకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి . దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. వెంటనే స్పందించిన విద్యుత్ సిబ్బంది హుటాహుటిన ఆయా ప్రాంతాలకు చేరుకుని నేల కూలిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నారు. పోలీస్ స్టేషన్, ఎంపీడీవో క్వార్టర్స్, తదితర ప్రాంతాల్లో భారీ వృక్షాలు తోపాటు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి అదే విధంగా మండల కేంద్రంలో గల వైయస్సార్ కాలనీలో నివాసముంటున్న పివిటిసి గిరిజనులైన పాంగి సొమ్ర, గొల్లూరి శిబోలకు చెందిన ఇంటి గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వారు అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా గోడ కూలడంతో వారంతా అప్రమత్తమై బయటకు పరుగులు తీయడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. అదేవిధంగా స్థానిక సంతబయలు ప్రాంతంలో నివాసముంటున్న నాయకం. యశోదకు చెందిన పూరిపాక పూర్తిగా ధ్వంసమై నేలమట్టం కావడంతో వారంతా తీవ్ర ఆందోళన వ్యక్తం నిరుపేదలైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. గడిచిన వారం రోజులుగా విద్యుత్ కు పూర్తి అంతరాయం కలగడంతో పాటు మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారుజాము వరకు వీచిన ఈదురుగాలులకు భారీ వర్షాలకి విద్యుత్ స్తంభాలు ధ్వంసం కావడంతో వాటిని మరమ్మత్తులు చేసి విద్యుత్ పునరుద్ధరణకు విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం రెయిన్బావలు వర్షంలో తడుస్తూ యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు.


## గ్రంథాలయ పితామహుడు అయ్యంకికి ఘన నివాళి



కసింకోట జూలై, 24, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి వేడుకలు బుధవారం గ్రంథాలయ అధికారి కే జగన్నాథ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయం కి కృషిచేసిన విశేషాలను విద్యార్థులకు తెలిపారు. అనంతరం అయ్యంకి వెంకట రమణయ్య జీవిత చరిత్ర అను అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన కేఎన్ఆర్



గాజువాక, జూలై, 24,ప్రభాతవార్త

న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం గాజువాక బిజెపి కన్వీనర్,విశాఖ విమానాశ్రయ సలహాదారు కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిసారు. బోగాపురం,విశాఖ విమానాశ్రయాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి ధన్యవాదాలు తెలియజేసారు. కె ఎన్ ఆర్ వెంట చినగంట్యాడ మండల ఉపాధ్యక్షుడు బొత్స దిలీప్,అశోకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు



గాజువాక, జూలై, 24,ప్రభాతవార్త

విశాఖ జీవీఎంసీ కమిషనర్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన సంపత్ కుమార్ ను పారిశ్రామిక ప్రాంత కార్పొరేటర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలుపుతూ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న సమస్యలను కమిషనర్కి వివరిస్తూ కూటమి ప్రభుత్వంలో పారిశ్రామిక ప్రాంతం మరింత ప్రగతి బాటలో నడుస్తాయని విశ్వాసన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, 57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణినానాజీ , 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, 60వ వార్డు కార్పొరేటర్ పి వి సురేష్ ,62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, నాయకులు పుర్రి సురేష్ యాదవ్, గులిగిందల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పితామహుడు అయ్యంకికి నివాళులు



అనకాపల్లి, జూలై, 24, ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి సందర్భంగా గ్రంథాల అధికారి కే శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య 1916లో గ్రంథాలయ సర్వసరం పత్రిక స్థాపించారని అన్నారు . తర్వాత భారతదేశం అంతట ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో వేలాది పబ్లిక్ లైబ్రరీ స్థాపించారని అన్నారు . విజయవాడ నుండి లైబ్రరీ సైన్స్ పై మొదటి ప్రొఫెషనల్ జర్నల్ ప్రచురించారని, 1912 నవంబర్ 12న మద్రాసులో ఆల్ ఇండియా లైబ్రరీ సమావేశాన్ని నిర్వహించారని తెలిపారు. 1992లో పద్మశ్రీ పరిష్కారం గ్రంథాలయ విశారద, గ్రంథాలయ పితామహ పురస్కారాలతో భారత ప్రభుత్వం ఆయనను సత్కరిం చిందని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జి రాంజీ, కిరణ్, నూక రత్నం, పాఠకులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయికి నాలుగేళ్ల 5 నెలలు కారాగార శిక్ష

అనకాపల్లి, జూలై, 24, ప్రభాతవార్త

గంజాయి కేసులో ఒక ముద్దాయి కి 4 సంవత్సరాల 5 నెలల కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా అనకాపల్లి, 10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు విధించినట్లు జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. 2020 లో పరవాడ పోలీస్ స్టేషన్ వారికీ రాబడిన సమాచారం మేరకు ఎస్సై గోపి వారి సిబ్బంది తో ఉదయం 06.30 గంటలకు లంకెలపాలెం జంక్షన్ వద్ద అనుమానాస్పద వ్యక్తి బ్యాగ్ ను తగిలించుకుని వెళ్ళుచుండగా పోలీసులను చూసి తప్పించుకునే క్రమంలో పట్టుబడ్డాడు. బ్యాగ్ ను తనిఖీ చేయగా 4 కేజీలు గంజాయి లభ్యమయింది. మధ్యవర్తుల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకుని, పరవాడ పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసారని, తదుపరి విచారణ పూర్తయిన తర్వాత అనకాపల్లి,10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు గౌరవ న్యాయమూర్తి నందనవనం శ్రీవిద్య ముద్దాయి అయిన నీలకాయల మోహన్ కు శిక్ష మరియు రూ.1,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## మూడు పంచాయితీలలో జల జీవన్ మిషన్ బృందం పర్యటన



ఆనందపురం, జూలై, 24, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో జాతీయ జల జీవన్ మిషన్ బృందం బుధవారం పర్యటించింది. బృంద సభ్యులు కణమాం, వెంకటాపురం, గొట్టిపల్లి, గిడిజాల ప్రాంతాలలో పర్యటించి ప్రజలతో సమావేశమయ్యారు. గ్రామాల్లో అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ పథకాలను పరిశీలించారు. ఆయా పథకాల పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలు సమక్షంలో నీటి నాణ్యత, శుద్ధి పరీక్షలు చేసి ఫలితాలు వివరించారు. మంచినీటి పథకాలు క్లోరినేషన్ చేయించి నీటి నిల్వలు లేకుండా చూడాలని చెప్పారు. వాటర్ క్వాలిటీ జిల్లా ఇంచార్జి స్వప్న, జెజెఎం జిల్లా కో-ఆర్డినేటర్ పుల్లయ్య, వైస్ ఎంపీపి పాండ్రంకి శ్రీను, సర్పంచ్ లు షిణగం అప్పలరాజు, గంటా జగదీశ్, ఆబోతు అప్పలరాము, ఎంపీడీవో ఎన్. అప్పల నాయుడు, నీటి సరఫరా విభాగం ఈ ఈ ఎం.దుర్గాంబ పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయశాఖ అధికారులు

**జిల్లాలో 480 హెక్టార్లలో వరి, వేరుశనగ, చిరుధాన్యాలు, ప్రతి, మొక్కజొన్న, కందులు వంటి పంటలకు నష్టం**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.బి.ఎస్.నందు**





ముంచంగిపుట్టు, జూలై, 24, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో ఏ మేరకు పంట పొలాలకు నష్టం వాటిల్లిందో ప్రాథమిక అంచనా వేయడం జరుగుతుందని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ .బి.ఎస్.నందు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా లోగల తుఫాను ప్రభావిత మండలాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి పంట నష్టాన్ని ప్రాథమిక అంచనా వేశామన్నారు. జర్జుల, బొదిలిగూడ, సంత వీధి, కులబీరు, గుర్రాల బైలు, పెద్దాపుట్టు తదితర గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీంచామని ఇప్పటివరకు ముంచంగి పుట్టు మండలంలో 25 గ్రామాల్లో 280 హెక్టార్లలో పంటలు నీట మునిగి నాట్లు గుర్తించామన్నారు. 254 హెక్టార్లలో వరి, 140 హెక్టార్లలో వేరుశనగ, 20 హెక్టార్లలో చిరుధాన్యాలు, 63 హెక్టార్లలో ప్రతి, మూడు హెక్టార్లలో మొక్కజొన్న, 1 హెక్టార్లో కందులు ఇలా జిల్లా వ్యాప్తంగా వారం రోజుల్లో 480 హెక్టార్లలో పంట పొలాలు ముంపునకు గురైనట్లు ప్రాథమికంగా అంచనా వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.బి.ఎస్. నంద్ తోపాటు అల్లూరి జిల్లా వ్యవసాయ శాఖ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్. తేజేశ్వరరావు, పెదబయలు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ. శ్రీనివాస్ తో పాటు రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## శిక్ష సప్తావ్‌లో విద్యార్థులకు ఆటల పోటీలు



గొలుగొండ జూలై, 24, ప్రభాతవార్త

విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఆటలు పోటీలు ఎంతో దోహదపడతాయని చురుకైన ఆలోచన విధానం కూడా అలవడుతుందని చోద్యం ప్రధాన ఉపాధ్యాయులు జి రమణి అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు బుధవారం శిక్ష సప్తావ్ కార్యక్రమం ద్వారా గత మూడు రోజుల నుండి పలు విధాలైన కార్యక్రమాల్లో విద్యార్థులను పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు తొక్కుడు బిల్ల, కర్ర బిళ్ళ, పెంకులాట, చెస్ గొలిలాట తో పాటు పలు ఆటలు నిర్వహించామన్నారు. వీటితో విద్యార్థులు మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం ఏర్పడుతుందని పి ఈ టి ఉపాధ్యాయులు నూకరాజు అన్నారు. కార్యక్రమంలో రమణ వాసు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.


## కౌలు రైతులు పంట హక్కులపై అవగాహన



గొలుగొండ జూలై, 24, ప్రభాతవార్త

కౌలు రైతు పండించే పంటలపై పూర్తి హక్కు కలిగి ఉంటాడని ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరిగే నష్టం కౌలు రైతుకే హక్కు ఉంటుందని డిప్యూటీ తాసిల్దార్ భారత్ అన్నారు. కౌల రైతుల అవగాహన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌల రైతులు పండించే పంటలకు నష్టం కూడా వర్తించేలా ఏర్పాటు చేస్తున్నారన్నారు. అలాగే కౌలు రైతులు నమోదు ప్రస్తుతం వీఆర్వో లాగిన్ లో వివరాలు నమోదు చేస్తున్నారని వీఆర్వోలను సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని సుధారాణి తెలిపారు. భూమి యజమాని పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, కౌలు ఆధార్ కార్డు తోపాటు నమోదు చేసుకొని నమోదు పత్రం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రీస్ సర్వే డిటి పడాల్, ఆర్ ఐ కొండబాబు, వ్యవసాయ శాఖ సహాయక సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఎన్ కంఠవరంలో వైద్య శిబిరం



గొలుగొండ జూలై, 24, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహనతో మెలగాలని జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. ఎన్ కంఠంవరం పంచాయతీ అడ్డల్లోవ, సుద్దల పాలెం గ్రామాల్లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జ్వరాలు తో బాధపడే రోగులను జెడ్ పి టి సి, గిరిబాబు స్థానిక సర్పంచ్ బిడిజాన రాజేశ్వరి, ఎమ్ పి టి సి లు పరామర్శించారు. వైద్య శిబిరంలో లో వైద్య సిబ్బంది ఎమ్ ఎల్ హెచ్ పి, హెల్త్ అసిస్టెంట్, ఏ ఎన్ ఎమ్ లు ఈ సీజన్ లో వైద్య సిబ్బంది సూచనలు తప్ప కుండా పాటించాలని సూచించారు. వేడి నీళ్లు తాగాలని, అత్యవసరమైతే దగ్గర లో గల చీడిగుమ్మల పీ హెచ్ సి కి వచ్చి సేవలు పొందాలని గ్రామాల ప్రజలకు తెలిపారు. అనంతరం జ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను అందజేశారు.

## గిరిజన బాలుడు వైద్యానికి జనసేన నేతలు ఆర్థిక సహాయం



అడ్డతీగల, జూలై, 24, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం కిర్రాపు గ్రామానికి చెందిన 9 సంవత్సరాల గిరిజన బాలుడు కాకర వర ప్రసాద్ ఊపిరితిత్తులు కిడ్నీ సమస్యతో రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు అని తెలుసుకొని రంపచోడవరం నియోజకవర్గం జనసేన నేతలు పరామర్శించారు. ఆ బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం వారి తల్లిదండ్రులకు 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు జనసేన నేతలు తెలిపారు. పరామర్శించిన వారిలో రాజవొమ్మంగి, గంగవరం అడ్డతీగల దేవీపట్నం మండలాలకు చెందిన జనసేన నాయకులు గోపికృష్ణ, రాజు, సింగోజి శ్రీనుబాబు, రాయుడు తదితర నాయకులు పరామర్శించారు.

## భూలోక మాత ఆలయంలో చోరీ



విశాఖ క్రైమ్, జూలై, 24, ప్రభాతవార్త

విశాఖ నగరంలో దొంగలు మరోసారి తమ చేతివాటాన్ని ప్రదర్శించారు . ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధి కొత్త వెంకోజి పాలెం జాతీయ రహదారి పై గల శ్రీ భూలోక మాత ఆలయం లో బుధ వారం తెల్ల వారుజామున రూ.8 లక్షల విలువైన నక్లేస్ చోరీ అయ్యింది. ఇక్కడ మంగళ వారం రాత్రి అమ్మవారు పండగ ఘనంగా జరిగింది. తెల్ల వారిజామున గ్రామ సేవా సంఘం నాయకులు చూసే సరికి అమ్మవారి మెడలో నక్లేస్ కనిపించలేదు. చుట్టు పక్కల ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో కాలనీ అధ్యక్షుడు పీలా కనక రాజు ఎం వి పీ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎం వీ పి స్టేషన్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం, 25 జూలై, 2024




9లో

## కేంద్ర ప్యాకేజీతో ఉత్తరాంధ్ర అభివృద్ధి

- సిఎం చంద్రబాబు కృషి, పట్టుదల వల్లే ఇది సాధ్యం
- విశాఖ ఎంపి శ్రీభరత్

## కేంద్రబడ్జెట్‌తో ఏపి అభివృద్ధి సాధ్యం

కన్స్యుమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చాప్టర్ అధ్యక్షుడు ఆదపురెడ్డి గోవిందరావు



విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ 2024-25లో రూ.15 వేల కోట్ల ప్రత్యేక సహాయంతో పోలవరం ప్రాజెక్టు పూర్తికి హామీ ఇచ్చారని కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షుడు అదపురెడ్డి గోవిందరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ - చెన్నై, ఓర్వకల్లు - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడారులు కూడా ఉన్నాయన్నారు. అలాగే యువ తరానికి మేలు కలిగే విధంగా దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10 లక్షలు, నెల జీతం బోనస్, విద్య ఉపాధి, తదితర అభివృద్ధికి దోహదపడిన బడ్జెట్ రూపొందించినందుకు కేంద్రానికి కృతజ్ఞత, అభినందనలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు.

## ఏపికి కేంద్ర సాయం.. ఎందుకు అవసరమంటే..?

- పార్లమెంట్‌లో ప్రసంగించిన ఎంపి శ్రీభరత్
- అభినందించిన తోటి పార్లమెంట్ సభ్యులు


9లో

## కొనసాగుతున్న... గోదావరి ఉధృతి




- ముంపులోనే చింతూరు ప్రాంత ఏజెన్సీ గ్రామాలు
- సహాయక చర్యల్లో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్
- పడవలు, ట్రాక్టర్ల సాయంతో పునరావాస కేంద్రాలకు జనాల తరలింపు
- బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ
- స్వల్పంగా తగ్గుతూ .. రెండవ ప్రమాద హెచ్చరికకు నీటిమట్టం



9లో

## స్వరూపానందేంద్ర స్వామీజీకి భద్రత కుదింపు

- రాష్ట్రప్రభుత్వం నిర్ణయం - గనెమెన్లు, ఎస్కార్టు వాహనాలు వెనక్కి


9లో

## పోర్టు కాలుష్యంపై గళం విప్పిన వంశీకృష్ణ

- నిబంధనలు పాటించడం లేదంటూ అసెంబ్లీలో చర్చ


9లో

## ఈవిఎంల గోదాములు తనిఖీ

సిబ్బందికి తగు సూచనలు ఇచ్చిన అనకాపల్లి కలెక్టర్


9లో

## మార్చి కల్లా 10 వేల మందికి ఉపాధి కల్పన

- విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్


9లో

## వస్త్ర సంచుల వినియోగం పర్యావరణ హితం

- జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్



9లో

## మాస్టర్ ప్లాన్ రహదారుల పనులు చేపట్టాలి

- పెండింగ్ పనుల పూర్తికి ప్రణాళికలు రూపొందించండి - విఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్


9లో

## పెళ్లికాని అబ్బాయిలే టార్గెట్

- మ్యాట్రిమోని పేరుతో నయా మోసం
- గిఫ్ట్ రూపంలో రూ. 22 లక్షలు చీట్ - కిలాడీ లేడీ అరెస్ట్


9లో

## మైనర్ బాలికను వేధిస్తున్న.. యువకుడిపై పోక్సో కేసు




ఎలమంచిలి, జూలై 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కట్టుబోలు గ్రామంలో మైనర బాలికను వేధిస్తున్న యువకుడు పై రాంబిల్లి పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. కట్టుబోలు గ్రామానికి చెందిన ఇతను తరచూ మైనర్ బాలికను వేధిస్తున్నాడని బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని నిందితుడు ఎల్లపు గణేష్ కోసం గాలిస్తున్నారు. ఈరోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. నిందితుడు వయసు సుమారు 22 సంవత్సరాలు ఉంటుందని వివరించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- అధికారుల సమావేశంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్



9లో



## ఆ కాలనీకి వెళ్లాలంటే నరకమే..

ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు..

నక్కపల్లి, జూలై, 24, ప్రభాతవార్త

ఊరు గొప్ప పేరు దిబ్బ అన్న చందంగా ఉంది ఆ కాలనీ పరిస్థితి నక్కపల్లి కి అర కిలోమీటర్ దూరంలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీ కి సమీపంలో ఉన్న జగనన్న కాలనీకి వెళ్లాలంటే సక్రమమైన రహదారి మార్గం లేక ఆ కాలనీవాసులు నానా అవస్థలు పడాల్సిందే. కూలి పనులకు వెళ్లి వారి ఇళ్లకు వెళ్లాలంటే రాత్రి సమయంలో విద్యుత్ సౌకర్యం లేక ఒక పరిస్థితి ఎదురైతే మరో ప్రక్క సక్రమమైన రహదారి లెక్క మట్టి రహదారిలో అటు ఇటు మునిగిపోలాడుతూ వెళ్లాల్సిన దుస్థితి ఆ జగనన్న కాలనీ కి వెళ్లే రహదారి మట్టి రహదారి కావడం వారం రోజుల కురుస్తున్న వర్షాలకు వారి రాకపోకలకు నానా అవస్థలు పడ్డారు అర్ధరాత్రి అయినా అపరాత్రి అయిన ఏదైనా కష్టం వస్తే ఎక్కడికైనా వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సిందే. అటువంటి రహదారి సక్రమం లేకపోవడంతో ఆ కాలనీవాసులు నానా అవస్థలు పడుతూ తక్షణమే రహదారి నిర్మాణం చేపట్టాలని లేకపోతే మా గృహాలకు వెళ్లేందుకు ఏదో విధంగా పక్కా రహదారి అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఎవరికైనా అనారోగ్యం వస్తే ఆ బురద రహదారిలో వెళ్లాలంటే చాలా ఇబ్బంది ఎదురుకోవాల్సిందే.! అటువంటి రహదారిని అధికారులు స్పందించి తక్షణమే నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. బురద మైన రహదారి ఒకపక్క ఆందోళన గురి చేస్తుంటే మరో ప్రక్క రాత్రి సమయంలో కాలనీకి వెళ్లాలంటే విద్యుత్ సౌకర్యం లేక ఎక్కడ ఎటువంటి విష సర్పాలు మా పైకి వస్తాయని భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. మరి అధికారులు జగనన్న కాలనీ కి రహదారి నిర్మాణం చేపడతారో లేక మనకెందుకులే అని వదిలేస్తారో వేచి చూడాల్సిందే.!

## రహదారులు కోసం కలెక్టర్‌కు వినతి.. స్పందించిన కలెక్టర్..

నక్కపల్లి, జూలై, 24, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణానికి చెందిన రాజీవ్ నగర్ కాలనీలో సక్రమమైన రహదారులు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్పందనలో జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను రహదారుల పరిశీలించి ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపాలని ఆదేశించిన మేరకు బుధవారం ఇంజనీరింగ్ అధికారులు నరేంద్ర వెంకటేశ్వలు కలిసి పరిశీలించారు. దీంతోపాటు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు నాని బాబు నకురు స్వామి, నడిగట్ల అప్పన్న, కర్రి నాదు, రవి తదితరులు ఉన్నారు.

## ఇల్లులు కూలిపోయి, పంట నష్టం జరిగిన గ్రామాల్లో పర్యటించిన అధికారులు



గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ:

పాడేరు, జూలై, 24, ప్రభాతవార్త

పది రోజుల నుండి ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ఆదివాసి ప్రాంతంలో అనేకమంది ఆదివాసుల ఇల్లులు కూలిపోయి పంటలు పూర్తిగా నష్టపోయిన ఆ గ్రామాలకు పర్యటించి నష్టం అంచనా వేయటంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ బుధవారం పెదబయలు మండలం కుంతర్ల పంచాయతీ బర్రె మామిడి తదితర గ్రామాలకు గిరిజన సమాఖ్య %ఐ% సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. బర్రె మామిడి గ్రామంలో కించాయి సింహాచలం తండ్రి గుండు దొర భారీ వర్షాలకు ఇల్లు సగం కూలిపోయి, ఇరు బస్తాల ధాన్యము ఇంటి సామాగ్రి ధ్వంసవడం జరిగింది. అదేవిధంగా ముంచంగి రాజు బాబు తండ్రి బోంజుబాబు, ఇంటి సగం గోడ కూలిపోయింది. లోచలి నుకలమ్మ భర్త బల్ నాయుడు. గోడ కూలిపోయింది. మరియు వంతల చిట్టి నాయుడు. అరటి తోట ,మొక్కజొన్న, కొండకంది చెట్లు గాలివానకు చెట్లు పూర్తిగా విరిగి, నేలకొరిగిపోయి నేలమట్టమయింది. మరియు చుట్టుపక్కల గ్రామాలలో పంట పొలాలు కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు గ్రామాల్లో తిరిగి ఇల్లులు కూలిపోయిన, పట్టలు నష్టపోయిన వాటిపై గ్రామాలలో పర్యటించి అంచనా వేయటంలో అధికారులు పూర్తి విఫలమవుతున్నారని వారు అన్నారు. ఆదివాసి ప్రాంత మారుమూల గ్రామాలకు అధికారులు పర్యటించి ఇల్లులు కూలిపోయి పంట నష్టం కలిగిన రైతులకు తక్షణమే ఆదుకొని నష్టపరిహారం అందించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తారు.ఈ కార్యక్రమంలో వంతల బాలనాయుడు, సిరగం రమణదొర , కించాయి సింహాచలం, పూటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'నేతల' కు ఘన నివాళులు



నక్కపల్లి, జూలై, 24, ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఉద్యమ నేత స్వర్గీయ నేతల నాగేశ్వరరావు మాస్టర్ కు రెండవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు పలు ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, విశ్రాంతి ఉపాధ్యాయులు శేఖర్ మాస్టర్ తో పాటు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా వరద ముంపు గ్రామ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి....

గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ప్రభు..

పాడేరు, జూలై, 24, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండల కేంద్రాలలో ఈ నాలుగు రోజులు పాటు భారీ వర్షాలకు వరదలు పొంగి వాగులు నిండుగా నీరు పారడంతో, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముందస్తు చర్యలు తీసుకుని పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారని, ప్రభు ఓ ప్రకటనలో తెలియజేశారు.. వరదలు ఎక్కువగా పొంగి నీరు పారడంతో గ్రామాలకు కనీస అవసరాలు కోసం సంతలకు వెళ్లి,కూరగాయలు తెచ్చుకునే పరిస్థితి లేదని,అలాగే జ్వరాలు బారిన పడిన బాధితులు ఆస్పత్రికి పోయి సకైన వైద్యం పొందలేకపోతున్నారని బాధితులు ఆందోళన చెందుతున్నారని ప్రభు డిమాండ్ చేశారు..ఇటువంటి వాతావరణంలో పాఠశాల కళాశాలల వసతి గృహంలో ఉండే విద్యార్థిని విద్యార్థులకు చల్లదనం మార్పుల వల్ల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ప్రభు చెప్పారు. ఈ కారణంగా ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రామాలకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభు కోరారు.. అనేక గ్రామాల్లో రోడ్లపై చెట్లు నేలకొరగాయని అటువంటి బాధితులందరూ కూడా ప్రభుత్వం ఆదుకొని అందగా ఉండాలని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పాపారావు, రాజకుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన "బోడపాటి"

నక్కపల్లి, జూలై, 24, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు అనారోగ్యంతో ఉన్న పలువురి జనసేన పార్టీ కుటుంబాలకు చెందిన వారిని బుధవారం ఆయా గ్రామాలకు వెళ్లి పరామర్శించారు. అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు తల్లి అనారోగ్యానికి గురవడం ఇంటి వద్ద చికిత్స పొందుతున్న ఆ కుటుంబాన్ని ?జీవేక్ష తండ్రిని కోల్పోయిన అర్లులుకోట జనసేన పార్టీ సర్పంచ్ పులగపూరి అప్పలరాజు , ?కాలుకు సర్జరీ చేసుకున్న నక్కపల్లి జనసైనికుడు రాజు కుమార్తె లను ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు పిక్కి స్వామి, పాము గణేష్, చంద్రరావు, సత్య, సాయి తదితర నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎలమంచిలి లో 2024- 2025 సంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియమకానికి దరఖాస్తులు ఆహ్వానం... ప్రిన్సిపాల్ పి.చంద్రశేఖర్..



ఎలమంచిలి,జూలై, 24, ప్రభాతవార్త

కమిషనర్ కళాశాల విద్య ఆదేశాలు అనుసరించి ఎలమంచిలి గుర్జాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీలో బీఎ కోర్సులు బోధించడానికి ఇద్దరు లెక్చరర్స్, కంప్యూటర్ సైన్స్ యూజీ కోర్స్ బోధించడానికి ఒక్క లెక్చరర్ , ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 55 శాతం , ఎమ్మెస్సీ కంప్యూటర్స్ లేదా ఎంసీఏ లో 55 శాతం మార్కులు వచ్చి నెట్ లేదా సెల్లెట్ కలిగినటువంటి అభ్యర్థులు తమ సర్టిఫికెట్స్ తో 26 జూలై న కళాశాలలో హాజరు కావలసిందిగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ కోరారు.


## గ్రంథాలయ పితామహుడు వెంకటరమణయ్య జయంతి'

నర్సీపట్నం, జూలై, 24, ప్రభాతవార్త



గ్రంథాలయోద్యమం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమానికి తోడ్పాటునందించిన గొప్ప వ్యక్తి, స్వతంత్ర్య సమరయోధుడు, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కె.త్రిమూర్తులురెడ్డి కొనియాడారు. బుధవారం నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో వెంకటరమణయ్య 134వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ చదువు అభివృద్ధికి మూలం అని గ్రహించి అందరూ చదువుకోవాలని అందుకు గ్రంథాలయాలు అవసరమని భావించి దేశమంతా గ్రంథాలయాలు ఏర్పాటుకు చేశారన్నారు. గ్రంథాలయాలను కేంద్రాలుగా చేసుకుని వ్యతంత్ర్య పోరాట యోధులను తయారు చేశారన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలలో గ్రంథాలయ మహాసభలు నిర్వహించారన్నారు. అనకాపల్లి శాఖ గ్రంథాలయం కూడా ఆయనే భాగమన్నారు. అనంతరం విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ పి.ప్రభాకర్ మాట్లాడుతూ అయ్యంకి వారి త్యాగనిరతిని కొనియాడారు. ఇదే రోజు తల్లిదండ్రుల దినోత్సవం కావడంతో ఆ విషయాన్ని కూడా ప్రస్తావిస్తూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. ప్రారంభంలో గ్రంథాలయాధికారిణి పి.దమయంతి స్వాగతం పలికి చివరలో వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు చదవరులు పాల్గొన్నారు.

## రమణకి నివాళులు



ఎలమంచిలి,జూలై, 24, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో గల ఎంపీడీవో కార్యాలయంలో నరసాపురం ఎంపీడీవో కార్యాలయం ఎం వెంకటరమణ ఆత్మహత్యకు కారణమైన పరిస్థితులను నిరసిస్తూ రమణ కి నివాళులర్పించారు, శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అయ్యంకి వెంకట రమణయ్య మహోన్నత వ్యక్తి

గాజువాక, జూలై, 24,ప్రభాతవార్త



గ్రంథాలయ ఉద్యమ పిత, స్వాతంత్ర సమరయోధుడు అయ్యంకి వెంకట రమణయ్య ప్రజలందరికీ ఆదర్శనీయుడని ప్రముఖ కవి కె.సత్తిరాజు అన్నారు. మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో అయ్యంకి వెంకట రమణయ్య జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తూ- అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయ ఉద్యమానికి, పత్రికా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రంథాలయాధికారుణిగా వి.అజయ్ కుమార్ జి. శిరీషలను గ్రంథాలయాల అభివృద్ధికి ,ప్రచారానికి కృషి చేస్తున్న కె.సత్తిరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు వై.అనసూయా దేవి,ఎన్ ఎస్ ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయాధికారి జి. శిరీష, మల్కాపురం శాఖ గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## వరద నష్టాలపై పూర్తి సమాచారం సేకరించండి, బాధితులకు నిత్యావసరాలు 80 శాతం పంపిణీ పూర్తి

అధికారులతో టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్:

పాడేరు, జూలై, 24, ప్రభాతవార్త



వరద ప్రభావిత గ్రామాలలో జరిగిన నష్టాలపై పూర్తి సమాచారం సేకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. అధికారులు గుర్తించిన బాధితులకు పూర్తి స్థాయిలో నిత్యావసర సరుకులు అందించాలని చెప్పారు. బుధవారం చింతూరు కమాండ్ కంట్రోల్ రూం నుండి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా ఈనెల 25 నాటికి పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. కూనవరం వెళుతున్న రోడ్డు తెగిపోయిందని అది మినహా మిగిలిన అన్ని రోడ్లు వినియోగం లోకి వచ్చాయని ట్రాక్టర్లు పెట్టుకుని అన్ని గ్రామాలకు సరుకులు చేరవేసి నిత్యావసర సరుకుల పూర్తి చేయాలన్నారు. బాధితులు దోమతెరలు అడుగుతున్నారని, కాకినాడ, విశాఖపట్నం నుండి సేకరిస్తున్నామని రావడానికి రెండు రోజులు పడుతుందని వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామన్నారు. 10 వేల లీటర్ల పాలకు ఇండెంట్ పెట్టడం పంపిణీ చేయాలన్నారు. ఆదేవిధంగా కిరోసిన్ను అందించాలన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా తాగునీటి సరఫరా చర్యలు చేపట్టాలన్నారు. అరకొరగా మంచి నీటి సరఫరా చేస్తే సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. మంచినీటిని వేడి చేసుకుని వినియోగించాలని అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీ ఇంటికి 10 క్లోరిన్ మాత్రలు పంపిణీ చేయాలని, మంచినీటిలో క్లోరిన్ మాత్రలు కలుపుకుని తాగటం పై అవగాహన కల్పించాలని అన్నారు. నిత్యావసర సరుకులు, డీజిల్, కిరోసిన్, పెట్రోలు దుర్వినియోగం జరగకుండా అధికారులు పర్య వేక్షణ ఉండాలన్నారు. కొంత మందికి ఇస్తున్నారు, కొంత మందికి ఇవ్వడం లేదనే మాట రాకూడదన్నారు. బియ్యం అందరికి పారదర్శకంగా పంపిణీ చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల విష్ణజ్వరాలు నమోదవుతున్నాయని వైద్య సిబ్బంది మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యాధికారులు వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. అవసరమైన చోట జనరేటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రానున్న 12 గంటల్లో గోదావరి వరద ప్రవాహం తగ్గు ముఖం పడుతుందన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్, రంపచోడవరం, పాడేరు, చింతూరు ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారులు సూరజ్ గనోరే, వి. అభిషేక్, కాపూరి చైతన్య, తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మిడివరంలో గోదావరి వరద బాధితులకు బరకాల పంపిణీ



వి.ఆర్.పురం, జూలై, 24, ప్రభాతవార్త

మండలంలోని ఉమ్మిడివరం గ్రామం గోదావరి వరద బాధితులకు ప్రభుత్వం నుండి వచ్చిన బరకాలను బుధవారం స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, వీఆర్వో చిన్నబాబు, విజయలక్ష్మి ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్.పి.టి.సి రంగారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని,ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, ఆ పార్టీ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, టిడిపి,జనసేన, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా కోసం...సిబ్బంది ఇబ్బందులు...

ఎటపాక, జూలై, 24, ప్రభాతవార్త



ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు గోదావరి వరద ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయాలి ఆదేశాలను పాటిస్తూ వరదలను సైతం లెక్క చెయ్యకుండా బోట్లు లో తిరుగుతూ గుండాల 11 కె వి పురుషోత్తపట్నం ఫీడర్ ,వీరయ్యగూడెం 11కె వి లక్ష్మీపురం ఫీడర్ మరియు 11 కె వి తోటపల్లి ఫీడర్ తదితర గ్రామాల లో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగిన చోట త్వరితగతిన విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించాలని చేసి మరమ్మత్తులు చేస్తూ జే ఈ రజాకాపూర్ ల్ ఏ ఎం నాగేశ్వరావు ఏ యల్ ఎం దేవేంద్ర ఏ యల్ ఎం సూర్యనారాయణ మరియు గ్రేడ్ 2 జే యల్ ఎం లు ఫ్రాంచైజింగ్ వర్కర్స్ విద్యుత్ ను ఎటపాక మండలంలో అన్ని గ్రామాలకు ఇవ్వడం కోసం సిబ్బంది శ్రమిస్తున్నారు.

## నక్కపల్లి చేనేత కాలనీలో చోరీ.. రంగంలోకి దిగిన పోలీసులు...



నక్కపల్లి, జూలై, 24, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చేనేత కాలనీలో ఉన్న ఒక ఇంటిలో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. సీఐ అంజని విజయకుమార్ అందించిన వివరాలలో ఉన్నాయి కాలనీకి చెందిన కొమరకుల సత్యనారాయణ భార్య తో మూడు రోజుల కిందట కుమార్తె ఇంటికి జోగంపేట వెళ్లాడు. వారు అటు వెళ్ళగా కుమారుడు అంజి తన భార్యతో అనకాపల్లి లో చూపించేందుకు మంగళవారం ఉదయం అనకాపల్లి వెళ్లి అక్కడి నుంచి మాడుగులలో ఉన్న అత్తారింటికి వెళ్లారు. సత్యనారాయణ బుధవారం మధ్యాహ్నం ఇంటికి రాగా అప్పటికే ఇంటి తలుపుల తెరచి ఉండడంతో పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారని ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. సత్యనారాయణ ఫిర్యాదులో బీరువాలో దాచి ఉంచిన రెండు తాళ్లు , ఉంగరాలు, చైను కలిపి సుమారు 7 తులాల బంగారం ఎత్తుకుపోయారని ఫిర్యాదులు పేర్కొన్నట్లు సీఐ చెప్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ అంజనీ విజయకుమార్ సంఘటన స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా కుటుంబ సభ్యులు వివరాలు అడిగి తెలుసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అన్ని వివరాలు సేకరించి దర్యాప్తులో పరిశీలించి క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేస్తామని తెలిపారు సత్యనారాయణ ఇంటి వద్ద జరిగిన సంఘటన తెలుసుకున్న టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన పార్టీ నాయకులు కోసూరి నాని బాబు, బర్రి తదితరులు చేరుకుని పరిస్థితి అడిగి తెలుసుకున్నారు .

## వరద బాధిత లారీ డ్రైవర్లకు భోజనం ఏర్పాటు చేసిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

చింతూరు, జూలై, 24, ప్రభాతవార్త



నదులు ఉప్పొంగి, రహదారులు నీటమునిగి గమ్యం చేరటానికి దారిలేక 6రోజులుగా ఇబ్బంది పడుతున్నారు వందలాది లారీ డ్రైవర్లు. విషయం చింతూరు కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు లారీ డ్రైవర్లకు బుధవారం అల్పాహారం, భోజనము అందజేసి వారితో పాటు అక్కడే ఆటో భోజనం చేసినారు. ఎన్నో వందల కిలోమీటర్ల నుండి లారీ డ్రైవర్లు పొట్టకూటి కోసం చేస్తున్న వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్ల పడుతున్న ఇబ్బందులను గ్రహించిన ఆయన సొంతంగా తయారు చేయించిన ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనాన్ని సుమారు 150మంది డ్రైవర్లకు అందజేశారు. వరదల సమయంలో నిత్యావసరాలు కూడా దొరకక స్థానికులే ఇబ్బంది పడుతున్న సమయంలో పొరుగు రాష్ట్రాల నుండి ఇతర సుదూర ప్రాంతాల నుండి వచ్చి వరదల వల్ల చిక్కుకున్న వారి పరిస్థితి దయనీయంగా ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ స్పందించి వారి ఆకలిని తీర్చే ప్రయత్నం చేయాలన్నారు. వరదలు తగ్గి రహదారులు పూర్తిగా ఏర్పడే వరకు తాను భోజన సౌకర్యం కల్పిస్తానని ఎటువంటి సమస్యలు ఉన్నా కానీ తన జేసిబి మరియు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వరదలో చిక్కుకున్న వాహనాలను కూడా బయటకు తీసేందుకు సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మనిషి కి మానవత్వం ఉండాలి కానీ ఆ భగవంతుడే అప్పుల వద్దకు ఆయనను పంపించి ఆదు కుంటున్నారు, సంపద ఉన్న మందు చేసే గుణం ఆయన సొంతం అనటం అతిశయోక్తి కాదు.ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్కే షాజహాన్. రియాజ్. అజీజ్. బాబు పాల్గొన్నారు.

## నేడు కూడా పాఠశాలలకు సెలవు : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, జూలై, 24, ప్రభాతవార్త

జిల్లాలో కురుస్తున్న వర్షా లు ఇంకా తగ్గుముఖం పట్టనందున, ఈనెల 25వ తేదీన కూడా అన్ని యాజమాన్య పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ .దినేష్ కుమార్ సెలవు ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు సెలవు అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులను తల్లిదండ్రులు బయటకు పంపించకూడదని, ప్రజలు గెడ్డలు, వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు.

## విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం....ఎస్‌వి పాపి నాయుడు



ఎలమంచిలి,జూలై, 24, ప్రభాతవార్త

మున్సిపాలిటీలో పరిధిలో బుధవారం సాయంత్రం తెరువుపల్లి గ్రామంలో శ్రీశ్రీ బురదమ్మ అమ్మవారి పండగ సందర్భంగా యలమంచిలి టౌన్ ఎస్‌వి పాపి నాయుడు, జనసేనపార్టీ పట్టణ అధ్యక్షుడు బోడ్డపు శ్రీనివాసరావు చేతుల మీదుగా క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌వి పాపనాయుడు మాట్లాడుతూ నేటి తరానికి చిత్తోపాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడల వలన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రత పట్టుదల పెరుగుతుందని గెలిపోవటములను సమానంగా స్వీకరించడం ఒక క్రీడల వల్ల జరుగుతుందనిబొడ్డపు శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు పెల్ల సత్యనారాయణ, టిడిపి.క్లస్టర్ ఇన్చార్జి కరణం రవి,జనసేనపార్టీ నాయకులు జయరాం, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



విశాఖ క్రైమ్, జూలై, 24, ప్రభాతవార్త

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు .. పోలీసుల సమాచారం మేరకు ఈ నెల 23న సాయంత్రం 06.30 గంటలకి దుర్గాలమ్మ గుడి, కృష్ణ గార్డెన్, దాబాగార్డెన్స్ దగ్గర కె. ఈశ్వర రావు( 55) అనే వ్యక్తి ఆటోలో అనారోగ్యంగా కదలలేని పరిస్థితిలో ఉండగా అక్కడ ఉన్న స్థానికులు గుర్తించి కేజీహెచ్ లో చేర్పించారు. ఈ మేరకు సదరు వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు . మృతినికి సంబంధించిన రక్త బంధువులు గాని తెలిసినవారు గానీ ఉన్న యెడల వెంటనే 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని టూటౌన్ సిఐ తిరుమలరావు పేర్కొన్నారు

## కేంద్ర బడ్జెట్లో ఆదివాసీలకు అన్యాయం

అంకెల గారడీతో మోసం చేశారు

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి - బాలదేవ్

అరకులోయ, జూలై, 24, ప్రభాతవార్త



కేంద్రం ప్రకటించిన బడ్జెట్ ఆదివాసీలకు అన్యాయం జరిగిందని, ఈ బడ్జెట్ అంకెల గారడీ బడ్జెట్ అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అన్నారు. బుధవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో ఆదివాసీలకు 13 వేల కోట్లు కేటాయించారని, గత బడ్జెట్ కన్న 4.31 శాతం అధికమని కేంద్ర గిరిజన మంత్రి ప్రకటించడాన్ని ఆయన అంకెల గారడీతో పోల్చారు. ఈ బడ్జెట్ ఆదివాసులను మోసగించే బడ్జెటన్నారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులో ఆదివాసీల జనాభా ప్రాతిపదికన 8.3 శాతం కేటాయింపులు ఉండాల్సి ఉండగా, జనాభా ప్రతి గా బడ్జెట్ కేటాయింపులు జరగలేదని చెప్పారు. ఆదివాసీ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, రోడ్లు లేక అంబులెన్స్ అందుబాటు లో లేక, డోలి మోతలే శరణ్యమవుతుందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 25 వేల ఇల్లు మంజూరు చేసినా, నేటికీ నిధులు లేక మధ్యలోనే అవి నిలిచి పోయాయని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్ లో పీవీటీజీ ఆదివాసీలకు దేశ వ్యాప్తంగా 64 వేల గ్రామాలకు 5 కోట్ల ఆదివాసీలకు ప్రధాన మంత్రి జన్మన్ యోజన లబ్ది చేకూరుతుందని ఆర్భాటంగా ప్రకటించడం ఆది వాసీలకు మోసగించడమేనని, 10 ఏళ్ళ బిజెపి పాలనలో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయింపు లేదని, నేటికీ పునాది పూర్తికాలేదని, జీవో నంబర్ 3 చట్టబద్ధత, నాన్ షెడ్యూల్ గ్రామాలు, షెడ్యూల్ ప్రాంతంలో కలపడం ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తారని ఆశించిన ఆదివాసీలకు నిరాశ కలిగించిందన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆదివాసీలకు అటవీ ఉత్పత్తుల మద్దతు ధర కు నిధులు కేటాయించలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులో ఆదివాసీలకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యలైన తెలుగుదేశం, జనసేన పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## మణి రాజును పరామర్శించిన వైకాపా రాష్ట్ర నాయకులు 'వీసం'



నక్కపల్లి, జూలై, 24, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం లోని వేంపాడు పి ఏ సి యస్ పూర్వపు అధ్యక్షులు అయినంపూడి మణిరాజు గుండె కు సంబంధించి ఆపరేషన్ చేయించుకుని హైదరాబాదు నుంచి ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ బుధవారం సాయంత్రం పరామర్శించి జరిగిన పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో గునుపూడి సర్పంచ్ సీనియర్ రాజకీయ నాయకులు అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) ,పాడిగాల్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, అయినంపూడి సురేష్ రాజు, సూరకాసుల గోవిందు, అల్లాడ కొండబాబు, తోట సత్తిబాబు, కురుందాసు నాని బాబు తదితరులు ఉన్నారు.

## ఈనెల 30న జీవీఎంసి 4వ జోన్‌లో వేలం

విశాఖపట్నం, జూలై, 24, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో ట్రెక్స్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్-2, పద్మనగర్, సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలలోని పలు దుకాణాలకు, అంబేద్కర్ కళ్యాణ మండపం, రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్టు, ఎస్.వి.పి (పూర్ణ) మార్కెట్ ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు ఒక ప్రకటన ద్వారా బుధవారం తెలిపారు.పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుకాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకివ్వుటకు గాను ఈ నెల 30న ఉ.గం.11 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ఎలమంచిలి,జూలై, 24, ప్రభాతవార్త



:పట్టణంలో ఎన్టీఆర్ కాలనీ లోగల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్‌వి పాపి నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో నేడు ప్రైవేటు పాఠశాల దీటుగా ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకమైన వసతులు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో శేషగిరిరావు, కూటమి నాయకులు జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలను సంరక్షించండి.. చదివించండి.

బేటీ బచావో -బేటీ పడావో కార్యక్రమం పై గ్రామాల్లో అవగాహన .

కొయ్యూరు, జూలై, 24, ప్రభాతవార్త



పిల్లలను సంరక్షించండి -పిల్లలు చదివించండి అంటూ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో గ్రామాల్లో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కొయ్యూరు ఐసీడీఎస్ పి ఓ విజయకుమారి, సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో బుధవారం మర్రిపాలెం సెక్టర్ పరిధిలో నిమ్మలపాలెం, తులబాలగెడ్డ, గొప్పువీధి, మర్రిపాలెం గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్ల ను సందర్శించిన పి ఓ ఆయా గ్రామాల్లో పిల్లలు తల్లిదండ్రులతో అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వంద రోజుల పాటు నిర్వహించే ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో గర్భవతులు, గర్భిణీలు బాలింత జాగ్రత్త లు, గృహ సందేశాలు, ఆరోగ్య సంరక్షణ పై వారికి వివరించారు. అనంతరం గ్రామాల్లో పుట్టిన పిల్లలను ఆరోగ్య వంతంగా సంరక్షణ కల్పించటంతో పాటు, వారికి విద్యా బుద్ధులు నేర్పించాలని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని, మాదేళ్లు దాటినా వారిని ప్రాథమిక పాఠశాలలకు పంపించాలని తెలియజేసారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యాలకు కాకూడదనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని పి ఓ విజయకుమారి వారికి అవగాహన కల్పించారు.వంద రోజులు ఈ బేటీ బచావో -బేటీ పడావో కార్యక్రమం పై గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపర్వైజర్ సునీత అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రహదారులు ఛిద్రం నడకతో నరకం - అయినా ఆగని వైద్యం

సాహసం చేసి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహణ

గూడెం కొత్తవీధి, జూలై, 24, ప్రభాతవార్త



మండలంలో అమ్మవారి దారకొండ గ్రామంలో అనారోగ్యంతో గ్రామస్తులు బాధపడుతున్నారనే సమాచారంతో వైద్య సేవలు అందిం చేందుకు సప్పర్ల వైద్య సిబ్బంది సాహసమే చేశారు. పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వంతెనలు ధ్వంసమై వాగులు పొంగి ప్రవ హిస్తున్న ధ్వంసమైన కల్వర్టులో కర్రల సహాయంతో సాహసం చేసి గ్రామానికి చేరుకొని వైద్య సేవలందించారు. మార్గమధ్యంలో అవంతరాలు ఎదురైనప్పటికీ వెను తిరగకుండా వైద్యం అందించిన వారి విధి నిర్వహణ బాధ్యతను పలువురు అభినందిస్తున్నారు. వర్షాల కారణంగా కొట్టుకుపోయిన రహదారులు,కల్వర్టుల పునర్నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలని అత్య వసర పరిస్థితులలో వైద్యం అందించేటట్లు ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్తులు అధికారులను కోరారు. ఏఎన్ఎం కలిమా, లలిత సచివాలయం ఏఎన్ఎం సత్యప్రభ,హెల్త్ అసిస్టెంట్ శివ పాల్గొన్నారు.

## వరద ముంపు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ విస్తృత పర్యటన



వి.ఆర్.పురం, జూలై, 24, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బుధవారం మండలంలోని జీడిగుప్ప, ములకపల్లి తదితర ముంపు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. సంభందిత గ్రామాల వెంబడి కొండలు, గుట్టల వద్ద పునరావాస కేంద్రాలను సందర్శించి, వరద బాధిత కుటుంబాలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాల్లోని వరద బాధితులకు కలెక్టర్ స్వయంగా భోజనాలు వడ్డించారు, బంగాళ దుంపలు, నూనె ప్యాకెట్లు, కూర గాయలను స్వయంగా పంపిణీ చేశారు. పునరావాస కేంద్రాల్లోని వరద బాధితులు తమకు దోమతెరలు, కిరోసిన్, భరకాలు అందించాలని కోరగా, కలెక్టర్ అధికారులు అన్ని అందిస్తారని భరోసా ఇచ్చారు. పర్యటనలో కలెక్టర్ వెంట సూరజ్ గనోర్ ఐఏఎస్, రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, తహసీల్దార్ మౌలానా ఫాజిల్, ఎటపాక సిఐ రామారావు, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి తదితర అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు..





నక్కపల్లి, జూలై, 24, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టంలోని చేనేత కాలనీ వద్ద ఉన్న గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలను అర్చకులు శేషాచార్యులు, అప్పలాచార్యులు బుధవారం వందలది మంది భక్తుల నడుమ స్వామివారికి పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేపట్టారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ -జివిఎంసి కమిషనర్‌తో కలిసి సమీక్ష -పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ**

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టచర్యలు చేపట్టాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని జిల్లాకలెక్టర్ఎంఎన్ హరేంధిరప్రసాద్ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల్లో స్వచ్ఛంద పారిశుద్య చర్యలు చేపట్టాలని, ఫ్రైడే డ్రై డేగా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. క్లీన్ విశాఖ క్లీన్ అవర్ ఆర్గనైజేషన్ మోటోతో అందరూ పనిచేయాలని నిర్ధేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో బుధవారం సాయంత్రం జివిఎంసికమిషనర్‌తో కలిసి కలెక్టరేట్ మీటింగ్ హాల్లో వివిధ అంశాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యాధులు వ్యాప్తిచెందకుండా పాటించాల్సిన పద్ధతులపై అవలంబించాల్సిన విధానాలపై కలెక్టర్ మార్గదర్శకాలు జారీచేసారు.కేవలం ఒక్క వైద్యారోగ్య ,మలేరియా విభాగంతోనే రపజల ఆరోగ్య పరిరక్షణ సాధ్యంకాదని అన్ని విభాగాల అధికారులుభాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో, కళాశాలల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో, కార్పొరేట్ సంస్థల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. టైర్లలో నీరు నిల్వఉండడం వల్లదోమలు వ్యాప్తిచెందే అవకాశం ఉందని జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అందరిలో చైతన్యం నింపాలని, స్వచ్ఛంద పారిశుద్య చర్యలు చేపట్టేలా అవగాహన కల్పించాలని హితవు పలికారు. కాలువల్లో చెత్తవేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి గంటూషియా చేపలను విడిచిపెట్టాలని చెప్పారు. దమల లార్వా వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా జ్వరాల కేసులు నమోదైతే సంబంధిత విభాగం అధికారులకు సమాచారం తెలియచేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రైవేటు ఆసుపత్రులపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అలాగే వసతి గృహాల్లో, ఆసుపత్రుల్లో దోమ తెరలను,మెస్‌లను వినియోగించాలని సూచించారు. ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. పట్టణ మురికి వాడలపై దృష్టిసారించి ప్రత్యేక పారిశుద్య చర్యలు చేపట్టాలని సమావేశంలో కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్ చల్లాలని, సురక్షిత తాగునీరు సరఫరా చేయాలని చెప్పారు. ఏరోజు తాగునీరు ఆ రోజే సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జివిఎంసి కమిషనర్ కు సూచించారు. జివిఎంసి కమిషనర్ పి.సంపత్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభావిత ప్రాం తాల్లో తక్షణ పారిశుద్య చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజలు కూడా భాద్యతగా మెలగాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయరాదని, ముఖ్యంగా కాలువల్లో చెత్తవేయరాదని హితవుపలికారు. ఎక్కడైనా అనుకోని విధంగా జ్వరాలు కేసులు నమోదైతే ఆ చుట్టుపక్కల ప్రాంతంలో శానిటైజ్ చేసేవిధంగా చర్యలుతీసుకుంటామని పేర్కొన్నారు. అన్ని విభాగాల అధిఆరులుసమన్వయంతో వ్యవహరించి వ్యాధులు ప్రబలకుండా కృషిచేయాలని సూచించారు. డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు, జిల్లా మలేరియా నివాన అధికారి తులసి, కెజిహెచ్ సూపరింటెండెంట్ కె.శివానంద, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధిఆరులు, పాల్గొన్నారు.

# మార్చి నాటికి 10వేల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్**

శాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

జిల్లాలో వచ్చే ఏడాది మార్చి నాటికి పదివేల మందికి శిక్షణనిచ్చి, ఉపాధి కల్పించే దిశగా ముందస్తు ప్రణాళికను సిద్దంచేయాలని జిల్లాకలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.సాయికృష్ణను అదేశించారు. పది వేల ఉద్యోగాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ (ఆర్సేటిఐ' ప్రోగ్రాం ద్వారా ఎంత మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించగలరో ప్రణాళికను సిద్దంచేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి నైపుణ్యాభివృద్ధి కమిటి సమావేశం బుధవారం ఆయన ఛాంబర్‌లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాబ్‌మేళా నిర్వహించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు వచ్చే నెల 15వ తేదీ తర్వాత ప్రతినెల జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేసేలా ప్రణాళికలు రచించాలన్నారు. జాబ్ క్యాలెండర్‌లో తేదీ, సమయం, సంస్థలోని ఉద్యోగాల ఖాళీలు, అ్హతలు తదితర వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. జాబ్ క్యాలెండర్‌లో విడుదలచేసిన పోస్టులన్నీ భర్తీ అయ్యేలా ముందుగానే అభ్యర్థుల దరఖాస్తులను సిద్దం చేసుకోవాలని సూచించారు. ఇలా ప్రతినెలా జాబ్ క్యాలెండర్‌లో విడుదల చేసిన పోస్టులన్నీ భర్తీ అయ్యే ్యల ముందుగానే అభ్యర్థుల దరఖాస్తులను సిద్దంచేసుకోవాలని సూచించారు. ఇలా ప్రతినెలా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తూ, ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో ఖాళీ పోస్టుల గురించి ఆయా యాజమాన్యాలతో మాట్లాడి వారికి అవసరమైన సిబ్బంది, విద్యార్హతలు, పోస్టులు తదితర వివరాలు సేకరించి, అందుకు తగిన విధంగా శిక్షణనిచ్చి ఉపాధి కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యార్హతలకు అనుగుణంగా వచ్చే ఉపాధి అవకాశాలపై అభ్యర్థులకు స్కిల్ గైడెన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. 10వ తరగతి తదుపరి విద్యార్థులకు కేరీర్‌కు ఉపయోగపడేలా కేరీర్ గైడెన్స్ కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సిహెచ్.గణపతి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఆర్ మురళీమోహన్, డిఆర్డీఏ పథక సంచాలకులు ఎంఎస్.శోభారాణి, ఎస్‌బిఐ ఆర్సేటిఐ డైరెక్టర్ బి.విజయకుమార్, నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్వీఎల్బి రవికుమార్, ఎంఎస్ఎంఇ ట్రైనింగ్ సెంటర్ కన్సల్టెంట్ అడ్మిన్ హెచ్ కాలెబు, ఎస్సీకార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎం.సత్యపద్మ, బిసి కార్పొరేషన్ కార్యనిర్వాహ సంచాలకులు ఆర్.ప్రసాద్, సాంకేతిక విద్యాశాఖ ప్రిన్సిపల్ డా.కె.నారాయణరావు,ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ వై.ఉమాశంకర్, ఇతర అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్యాకేజీతో ఉత్తరాంధ్ర అభివృద్ధి

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

కేంద్ర ప్యాకేజీతో ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని నారా చంద్రబాబు నాయుడు కృషి పట్టుదలకు ఈ బడ్జెట్ కేటాయింపులు నిదర్శనమన్నారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు కేటాయించడం రానున్న రోజుల్లో యువత, భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు ఈ బడ్జెట్ ద్వారా విద్య, ఆరోగ్యం, మైలిక సదుపాయాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభం అవుతాయి అని ఈప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి అభివృద్ధి పనులకు మరింత ఉత్సాహం నింపుతాయని తెలిపారు. రాజధాని ప్రాంత అభివృద్ధికి బడ్జెట్‌లో 15వేల కోట్లు పోలవరం ప్రాజెక్టు పూర్తి సహకారం ఈ బడ్జెట్‌లో ముఖ్యమైన అంశమని శ్రీభరత్ తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రబడ్జెట్‌లో కేటాయింపుల ద్వారా విశాఖలో ఫైఓవర్ల నిర్మాణానికి నిధులు వచ్చేలా కృషి చేస్తానని భరత్ తెలిపారు. త్వరలోనే రైల్వే జోన్‌కు సంబంధించిన భూ కేటాయింపులు తదితర పెండింగ్ పనులను పూర్తిచేసి జోన్ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ముఖ్యంగా మానవవనరుల అభివృద్ధికి ఈ బడ్జెట్ దిశానిర్దేశం చేసిందని భరత్ తెలిపారు. త్వరలోనే రైల్వే జోన్‌కు సంబంధించిన భూ కేటాయింపులు తదితర పెండింగ్ పనులను పూర్తి చేసి జోన్ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ముఖ్యంగా మానవవనరుల అభివృద్ధికి ఈ బడ్జెట్ దిశానిర్దేశం చేసిందని భరత్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించడం జరిగింది. కృత్రిమ మేధస్సు వంటి వాటి మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉందని శ్రీభరత్ అభిప్రాయపడ్డారు.

# ఏపికి రైల్వేజోన్ ప్రత్యేక నిధులు లేవు..

**ఒడిస్సాకు పెద్ద పీట వేసిన రైల్వే బడ్జెట్.. ఏపికి రూ.9,151 కోట్లు... ఒడిస్సాకు రూ.10,586 కోట్లు మంజూరు చేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ -రెండు రాష్ట్రాల పరిధిలో తెలుగు ప్రాంతాల్లో స్టేషన్లు, న్యూ ట్రాక్‌ల ఏర్పాటుకు భారీ నిధులు కేటాయింపు -రైల్వేలో రక్షణ ఏర్పాట్లకు భారీ నిధులు మంజూరు చేసిన మంత్రి**

జైనాపురం, జూలై 24, ప్రభాతవార్త

రైల్వే మంత్రి అశ్వినికుమార్ ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాలకు విడివిడిగా రైల్వే బడ్జెట్‌లో నిధులను కేటాయించారు. విభజన ఏపికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే అనే ప్రస్తావన తీసుకురాకుండా ఏపి కోసం అంటూ రూ. 9,151 కోట్లుతో ఆధునికరణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దక్షిణ కోస్తా రైల్వే ప్రాజెక్టు పనులకు అవసరమైన నిధులను ప్రత్యేకంగా ప్రకటించలేదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర పార్లమెంట్ సభ్యులు జోక్యం చేసుకుని దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించినప్పటికీ జోన్ ఏర్పాటు దిశగా అవసరమైన మౌలిక వసతులు కల్పనకు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఏపికి ఎంతో చేసామంటూ కేంద్రం చెబుతుండగా రైల్వేపరంగా పరిశీలన చేస్తే జోన్ ఏర్పాటుకు ఎందుకు ముందుకు రావడం లేదు. ఒడిస్సాకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే అంటూ ప్రస్తావిస్తున్న కేంద్రం, ఏపికి వచ్చేసరికి దక్షిణ కోస్తా రైల్వే అంటూ ఎందుకు పేర్కొనడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇది పూర్తిగా కూటమి ఎంపిల చేతిలో ఉండటంతో మనకు తెలిసింది. రాజకీయ ప్రమేయంతోనే ఈ ప్రకటన వస్తుందన్న నిజాన్ని కాదనలేము. ఇదిలా ఉండగా ఏపికి రైల్వే మంత్రి రూ. 9,151 కోట్లు మంజూరు చేయగా ఒడిస్సాకు ఆయన 10,586 కోట్లు మంజూరు చేశారు.

# శాంసంగ్ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6కి అనూహ్య స్పందన

ఆరిలోవ, జూలై 24, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, తమ ఆరవతరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 కోసం రికార్డ్ స్థాయిలో ముందస్తు బుకింగ్‌లను అందుకున్నట్లు ప్రకటించింది. మొదటి 24 గంటల్లో గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6 ప్రీ-ఆర్డర్‌లు మునుపటి తరం ఫోల్డబుల్‌లతో పోలిస్తే 40 శాతం అధికంగా జరిగాయి, తద్వారా కొత్త జెడ్ సిరీస్ భారతదేశంలో అత్యంత విజయవంతమైనదిగా నిలిచింది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6,జెడ్ ఫ్లిప్ 6 ప్రీ-ఆర్డర్లు ప్రపంచంలోని ఇతర దేశాలతో పాటు భారతదేశంలో జూలై 10న ప్రారంభమయ్యాయి. భారతదేశంలో మా కొత్త ఫోల్డబుల్స్-గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 కోసం వినియోగదారుల ప్రతిస్పందనతో మేము సంతోషిస్తున్నామని, కొత్త ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ల కోసం ప్రీ-ఆర్డర్‌లలో 1.4 పెరుగుదల కనిపించిందన్నారు.కొత్త టెక్నాలజీని అత్యంత వేగంగా స్వీకరించేవారిలో భారతీయ వినియోగదారులు ఉన్నారని తెలిపారు.

# వర్షాకాలంలో జుట్టు సంరక్షణ

ఆరిలోవ, జూలై 24, ప్రభాతవార్త

వర్షం వల్ల జుట్టు మరింత దెబ్బతినకుండా కాపాడుకోవడానికి చిట్లిపోవడాన్ని నియంత్రించడానికి జుట్టు యొక్క సహజ పోషణను రక్షించడానికి, నిర్దిష్ట జుట్టు సమస్యల నివారణకు పారాచూట్ అడ్వాన్స్‌డ్ ఆలోవెరా ఎన్‌రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ ఉపయోగపడుతుందని మీడియా ప్రతినిధి పేర్కొన్నారు. ఆలోవెరా, కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ప్రయోజనాలను మిళితం చేసి, చిట్లిపోవడాన్ని నియంత్రించడం అలాగే జుట్టును మృదువుగా చేయడంలో సహాయపడుతుంది. వర్షాకాలంలో అత్యంత సాధారణ జుట్టు సమస్యలను ప్రభావవంతంగా పరిష్కరిస్తున్నారు. ఆలోవెరా వర్షాకాలంలో మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ఒక గొప్ప పదార్థం ప్రసిద్ధి చెందడంతో ఈ రెండింటిని కలిపిస్తుంది. కొబ్బరి యొక్క అద్భుతమైన పోషణ ఆలోవెరా యొక్క కండిషనింగ్ ప్రయోజనాలు మృదువుగా జుట్టును పొందడానికి మీకు సహాయపడతాయన్నారు.

# రహదారిపై పేరుకొని పోయిన చెత్త తొలగింపు



చింతూరు జూలై 24 ప్రభాతవార్త

చింతూరు-శబరి ఒడ్డు మధ్య నీటమునిగిన రహదారిపై చెత్తను పంచాయితీ అధికారులు దగ్గరుండి తొలగించారు. వరద తగ్గటంతో వరదలో కొట్టుకొచ్చిన చెత్త రోడ్డుపై పేరుకొని పోయింది. దాంతో అధికారులు స్పందించి తొలగించారు. ఇవోపిఆర్‌డి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘు తదితరులు పర్యవేక్షించారు.

# వరదలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు

చింతూరు జూలై 24 ప్రభాతవార్త



వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సేలవను కొనసాగిస్తుంది. బుధవారం కూనవరం మండంలోని శబరికొత్తగూడెం తదితర గ్రామాల్లో పునరావాస కేంద్రాల్లో పర్యటించి సామాగ్రి అందజేశారు. సొసైటి స్వచ్ఛందంగా, సేవా భావంతో విపత్కర పరిస్థితుల్లో ముందు ఉంటుందని కోఆర్డీనేటర్ కోటేశ్వరరావు, చింతూరు ఎయస్‌యస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపనందేంద్ర సరస్వతికి భద్రత కుదింపు

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపనందేంద్ర సర్వసతి భద్రతను రాష్ట్ర ప్రభుత్వం కుదించింది వ్యక్తిగత భద్రత కోసం ఒక్క పోలీస్ మినహా మిగతా అందరినీ ప్రభుత్వం తొలగించింది. పీఠం ఉత్తరాదికారి స్వాత్మానందేంద్ర స్వామికి పూర్తిగా భద్రతను ప్రభుత్వం తొలగించింది గత ప్రభుత్వంలో శారదాపీఠం స్వామిజీకి సెక్యూరిటీ నిమిత్తం 2ప్లస్ 2 గన్‌మెన్ ఎస్కార్ట్ వాహనంతో పాటు 15మందికి పైగా సిబ్బంది పీఠం వద్ద నిధులు నిర్వహించేవారు స్వామీజీకి బయటకు వస్తే ఎస్కార్ట్ వాహనం ద్వారా ట్రాఫిక్ నియంత్రించేవారు నిరంతరం పహారా కోసం శారదాపీఠం ప్రవేశద్వారం వేద్ద మూడు షిఫ్ట్‌లు కలిపి 15మంది ఉండే వారు ప్రస్తుతం స్వరూపానందేంద్రకు కేవలం ఒక వ్యక్తిగత భద్రతా సిబ్బంది మినహా మిగతా అందరినీ ప్రభుత్వం తొలగించింది.

# అసెంబ్లీ సమావేశాల్లో పోర్టు కాలుష్యంపై గళం విప్పిన వంశీకృష్ణ

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గంలో ప్రవేట్ కంపెనీలు ఉన్నాయి. 33బెర్తులతో పోర్టు విస్తరించి ఉంది అని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెల్లడించారు.. హెచ్పిసిఎల్ ఎస్సార్, వేదాంత, విశాఖ కంటైనర్ టెర్ మినల్ వంటి కొన్ని కంపెనీలు బెర్తలు తీసుకొని ఉన్నాయన్నారు. కోరమండల్ ఫెర్టిలైజర్స్ కూడా అక్కడే ఉంది 33బెర్తల్లో 20బెర్తులు మాత్రమే పొల్యూషన్ కు సంబందించి కార్గోలు హ్యాండ్లింగ్ చేస్తున్నాయి అని అన్నారు. మిగిలినవన్నీ ఆయిల్ క్రూడ్ ఆయిల్, ఎల్పిజి ఉన్నాయి.ఈ 20బెర్తులకు సంబంధించి పోర్టు వారు జాగ్రత్తలు తీసుకున్న సౌత్ నియోజకవర్గంలో కాలుష్యం వస్తుందన్నారు. పొల్యూషన్ కార్గోలు స్టోరేజ్‌కు కోర్టులో పది షెడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని అన్నారు.విశాఖ కంటైనర్ వేదాంత వైజాగ్ సి పోర్టు వంటి ప్రయివేట్ బెర్తులు పొల్యూషన్ నిబంధనలు పాటించడం లేదు. ఎస్సార్ కంపెనీ మినహా మిగిలిన కంపెనీలు ఒక మొక్క నాటిన దాఖలాలు లేవు అన్నారు. పోర్టు గోడకు ఆనుకొని ఎస్ఎల్ కెనాల్ ఉంది దీన్ని ఆదునికరించి మొక్కలు పెంచాలి పోర్టుకు ఒక పక్క మాత్రమే 7.5మీటర్లు ఎత్తునగోడ నిర్మించారు ఈ గోడను పోర్టు చుట్టు నిర్మించాలి విదేశాల్లో పొల్యూషన్ కార్గోలు ట్యాంకులు ద్వారా ఆన్లోడ్ చేస్తారు. ఇతర ఆన్లోడ్ విధానం పోర్టులో ప్రవేశ పెడితే పొల్యూషన్ తగ్గుతుందన్నారు. అండర్ గ్రౌండ్‌లో పొల్యూషన్ సంబంధించి స్టాక్స్ భద్రపరడం వల్ల పొల్యూషన్ కంట్రోల్ చేసే అవకాశం ఉంది.. పోర్టులోచాలా కాలి స్థలాలు ఉన్నాయి ఆ స్థలాల్లో మరికొన్ని షెడ్లు నిర్మాణం చేస్తే స్టాక్ పెట్టుకోవచ్చు అని తెలిపారు. రోడ్డు ద్వారా పొల్యూషన్ కార్గో వాహనాలు ప్రయాణించడం కాలుష్యం పెరుగుతుందన్నారు. అమ్మోనియం నైట్రేట్, పొల్యూషన్ కార్గోలు ఆయా షెడ్లలో స్టాక్ పెట్టుకుంటే పొల్యూషన్ తగ్గుతుంది పోర్టు ఏరియాలో ప్రతి ఇండస్ట్రీ ప్రైవేట్ కంపెనీలకు ఉద్యోగాలు అడిగితే ఇవ్వడం లేదు. ఔట్‌సోర్సింగ్ ద్వారా మూడో వ్యక్తికి ఉద్యోగులు బాధ్యత అప్పగిస్తున్నాయి అని అన్నారు. ఔట్‌సోర్సింగ్ సంస్థలు తక్కువ వేతనాలు ఇచ్చి, అందులో కూడా రూ.2వేలు కమిషన్ తీసుకుంటున్నారు దక్షిణ నియోజకవర్గంలో లబ్ధి పొందుతున్న కంపెనీలు స్థానిక ప్రజలకు డైరెక్ట్ ఎంప్లాయ్మెంట్ ఇవ్వాలి అని అన్నారు. విశాఖ కంటైనర్ టెర్మినల్ వాహనాలు మత్సకార గ్రామాల మీదుగా ప్రయణించడం ద్వారా ఆ వాహనాలు టైర్లకు పట్టిననల్ల మట్టి కూడా కాలుష్య కారణం అవుతుందన్నారు. పోర్టులో వ్యాపారం చేస్తున్న కంపెనీలు కాలుష్య నిబందనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, జూలై 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం పక్కనే ఉన్న ఈవీఎం వేర్హౌస్ నందు భద్రపరిచిన ఈవీఎం మిషన్లను బుధవారం ఉదయం వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నెలవారి తనిఖీలలో భాగంగా తనిఖీ నిర్వహించారు. సిసి కెమెరాల పనితీరు ఇతర పరిస్థితులను గురించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరమైన చర్యలు గురించి తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అక్కడ అధికారులను ఆదేశించారు. అనంతరం లాగడ్ బుక్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ డిప్యూటీ తహాశీల్దార్‌లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతం పట్టభద్రుల దినోత్సవం

**3168మంది విద్యార్థులకు డిగ్రీలు అందజేత**

విశాఖపట్నం, జూలై 24, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పట్టభద్రుల దినోత్సవాన్ని (గాడ్యుయేషన్‌డే) ను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టభద్రుత దినోత్సవానికి ముఖ్య అతిధిగా ఎక్స్పెరస్ గ్రూప్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ శిల్యాపగుప్తా, హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు వినూత్న ఆలోచనలతో అవకాశాలను విద్యార్థులు చేజిక్కించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న పలు సవాళ్ల కు పరిష్కారం చూపాలన్నారు. గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు 35.23కోట్ల రూపాయల మేర స్కాలర్ షిప్‌లను అందించి ప్రోత్సహించిందని అలాగే 55మంది పరిశోధకులకు మూర్తి రీసెర్చి ఫెలోషిప్‌లను అందిం చామన్నారు. దేశంలోని ప్రముఖ సంస్థల నుంచి 63పరిశోధన ప్రాజెక్టులను నిర్వహిస్తున్నామన్నారు. గీతం జరుగుతున్న అధ్యయనాలను గుర్తిస్తూ భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం రూ.13.43కోట్లతో పర్స్ (ప్రోగ్రామ్ ప్రమోషన్ ఆఫ్ యూనివర్సిటీ రీసెర్చి అండ్ సైంటిఫిక్ ఎక్సలెన్స్) మంజూరు చేసిందని వెల్లడిం చారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ నెలకొల్పడాదనికి డిఎస్‌టి ముందుకు వచ్చిందని తెలిపారు. భారత ప్రభుత్వం టెలీకమ్యూనికేషన్ విభాగం (బిఎస్ఎన్ఎల్) గీతంలో 5జి టెక్నాలజీ అద్యయన కేంద్రాన్ని నెలకొల్పిందని వెల్లడించారు. గీతం రిజిస్ట్రార్ డా.డి.గుణశేఖరన్ అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల దినోత్సవంలో 3వేల మందికి పైగా విద్యార్థులు పట్టాలను అందుకున్నారు. గీతం పట్టభద్రుల దినోత్సవంలో గీతం ఉపాధ్య క్షుడు ఎం.గంగాధరరావు కార్యదర్శి ఎం.భరద్వాజ,జీమ్‌సర్ ప్రొవైస్ ఛాన్స్‌లర్ డా.బి.గీతాంజలి, విశ్వ విద్యాల యం అకడమిక్ డీన్‌లు డైరెక్టర్లు సంప్రదాయంగా నిర్వహించిన పట్టభద్రుల దినోత్సవ నడకలో (అకడమిక్ ప్రొసెషన్) లో పాల్గొన్నారు. విశాఖ ప్రాంగణం నుంచి 2023-24 విద్యాసంవత్సరానికి ఇంజనీరింగ్ ఫార్మశీ, ఆర్కిటెక్చర్ లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్, వంటి కోర్సులు పూర్తి చేసిన 2818మంది పట్టభద్రులకు డిగ్రీలను 99మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్‌లను (పిహెచ్‌డి)అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు 44మంది విద్యార్థులకు బంగారు పతకాలను పట్టభద్రుల దినోత్సవంలో అందజేశారు.

# నేడు రంపచోడవరంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రజావేదిక

**ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్**

రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై రంపచోడవరం రూరల్ సబ్‌డివిజన్ ఆఫీసులో 25 తేదీ గురువారం ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు రాజవొమ్మంగి ఏఇ చిన్నబాబు, సబ్‌ఇంజనీర్ సురేష్‌కుమార్ తెలియజేస్తున్నారు. ఉదయం 10.30ని.నుండి మధ్యాహ్నం 1.30 ని.వరకూ జరిగేకార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు నేరుగా పిర్యాదుల ఇవ్వవచ్చునని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విశాఖపట్టణం వారు నిర్వహించే సిజిఆర్.ఎఫ్. కార్యక్రమానికి చైర్‌పర్సన్ డా.బి.సత్యనారాయణ(రిటైర్డ్ జడ్జి), ఎం.శ్రీనివాస్, వి.జనార్ధనరావు, డా.రాయసం సురేంద్రకుమార్ వస్తున్నారన్నారు. విద్యుత్ అంతరాయం, బిల్లులు సమస్యలు అన్ని సమస్యలను తెలిపవచ్చునని ఏఇ చిన్నబాబు అన్నారు.



# కొనసాగుతున్న 'గోదావరి' వరద ఉధృతి

కూనవరం, జూలై 24, (ప్రభాతవార్త)

గోదావరి, శబరి ఉధృతి స్వల్పంగా తగ్గుతూ రెండవ ప్రమాద హెచ్చరిక వద్ద కొనసాగుతుంది. ఎగువ ప్రాంతమైన భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఆరు అడుగుల మేర తగ్గి బుధవారం సాయంత్రం 45 అడుగులకు చేరుకుంది. అల్లూరి జిల్లా కూన వరంలో గోదావరి వరద నీటిమట్టం రెండు అడుగుల మేర తగ్గి రెండవ ప్రమాద హెచ్చరిక వద్ద కొనసాగుతుంది. వరదల కారణంగా పలు గ్రామాల్లో వరదనీరు నిలిచి ఉంది. గ్రామాల మధ్య పడవలపై ప్రయాణం కొనసాగుతుంది. వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మండలంలోని 127 పునరావాసాలున్నాయని అన్ని చోట్ల పంపిణీ కార్యక్రమం జరుగు తుందని తహసీల్దార్ తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఎస్ఆర్‌డీఎఫ్ సిబ్బంది స్థానిక పోలీసులు వరద ప్రాంతాల్లో ఎటువం టి ప్రమాదాలు జరగకుండా గస్తీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వరద ముంపు మండలాల్లో ఐఎఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా ఏర్పాటు చేయడం, మండల అధికారుల కోఆర్డినేషన్‌తో పనిచేయ డంతో ప్రభుత్వ యంత్రాంగం సక్సెస్ అయ్యిందని చెప్పవచ్చు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, వరద స్పెషల్ ఆఫీసర్ సూరజ్ గనోరే, తహసీల్దార్లు శ్రీనివాస్, మురళీకృష్ణ, ఎస్సై శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ ను సందర్శించిన డిసిపి-2 తుహిన్ సిన్హా



విశాఖ క్రైమ్, జూలై, 24, ప్రభాతవార్త

నిర్మానుష్య ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని డిసిపి-2 తుహిన్ సిన్హా అన్నారు. బుధవారం ఆయన 1 టౌన్ పోలీస్ స్టేషన్ తో పాటుగా ఫిషింగ్ హార్బర్ ను సందర్శించారు. ఈ సందరబంగా ఆయన స్టేషన్ అధికారులు ,సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలన్నారు. స్టేషనుకు వచ్చే ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ ను సందర్శించిన అయన పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయాలనీ, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. అవసరం మేరకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు .

# ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం సహాయం ఎందుకు అవసరం అంటే?

## పార్లమెంట్ లో విశాఖ ఎమ్.పి. శ్రీభరత్ ప్రసంగం

విశాఖపట్నం, జూలై, 24, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక కేటాయింపులు చేయడం ఎందుకు అనివార్యమ్మో తెలియజేస్తూ విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ బుధవారం తేది.24.07.2024న చేసిన ప్రసంగం సర్వత్రా ప్రశంసలు అందుకుంది. చంద్రబాబునాయుడు సమర్థ ముఖ్యమంత్రిగా విపత్కర పరిస్థితులలో 1995, 2014 సంవత్సరాలలో రాష్ట్రాన్ని నడిపించిన పరిస్థితికి ప్రస్తుత 2024 లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టినప్పటికి రాష్ట్రం స్థితికి భిన్నమైన వాతావరణం ఉందని శ్రీభరత్ వెల్లడించారు. నేడు ఆంధ్రప్రదేశ్ లక్షల కోట్ల అప్పుల ఊబిలో చిక్కుకుని కేంద్రం సహాయం లేనిదే మనుగడ సాగించలేని స్థితిలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు భయపడి బడ్జెట్ సమావేశాలను వాయిదా వేసుకున్నామని, విద్యుత్తు సహ వివిధ రంగాలలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలవల్ల ఆంధ్రప్రదేశ్ కు కోలుకోలేనంత దెబ్బతగిలిందని, ప్రభుత్వం శాఖల వారీగా సమీక్షించి శ్వేత పత్రం విడుదల చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను సంక్షోభం నుంచి బయటకు తేవడంలో భాగంగానే తెలుగుదేశం, జనసేన, బి.జె.పి. కలసి పోటీ చేశాయని శ్రీభరత్ స్పష్టం చేశారు. విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని రెవెన్యూ పంపిణీ సరిగా జరగలేదన్నారు. విభజన అనంతరం 2014లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అమరావతిని నిర్మించాలని చంద్రబాబు నిర్ణయించారని అందుకు 30 వేల మంది రైతులు స్వచ్ఛంధంగా 33 వేల ఎకరాల భూమిని అందించారని తెలిపారు. ఐతే గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గత ఐదేళ్ళలో ఆంధ్రప్రదేశ్ కు రాజధాని అంటూ లేకుండా పోయిందన్నారు. అలాగే పోలవరం నిర్మాణం పూర్తికాలేదని వివరించారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి 15 వేల కోట్ల రూపాయలతో పాటు, పోలవరం నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేస్తామని ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన రాష్ట్ర ప్రజల ప్రశంసలు అందుకుందని పేర్కొన్నారు. పోలవరం పూర్తి చేయడం దేశంలోని వ్యవసాయ రంగానికి ముఖ్యమైనదని ఆర్థిక మంత్రి ప్రకటించడం ఆహ్వానించతగ్గ పరిణామమన్నారు.

**ఆ జాబితాలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను చేర్చండి**

200 సంస్థల ప్రైవేటీకరణ ను వెనక్కు తీసుకుంటాం అని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, ఆ జాబితాలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను కూడా జత చేయాలి అని విశాఖ ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది అని, అందుకు కావాల్సిన మార్గదర్శకాలను కేంద్రం అందజేయాలి ఆయన కోరారు.అంతే కాకుండా రైల్వే జోన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి అని ఆయన కోరారు.

**దేశ ప్రగతికి దోహదపడే విధంగా బడ్జెట్ కేటాయింపులు**

2027 సంవత్సరం నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చి దిద్దడం లక్ష్యంగా ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి బడ్జెట్ లో కేటాయింపులు చేశారని శ్రీభరత్ ప్రశంసించారు. రాష్ట్రాలు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందనేది ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం తో రూపొందించిన బడ్జెట్ రానున్న రోజుల్లో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జిల్లాల వారీగా యువతలో నైపుణ్యాలపై నివేధిక తయారు చేస్తున్నామని కేంద్ర బడ్జెట్ లో నైపుణ్యాభివృద్ధికి కేటాయించిన నిధులు ఉపయోగించుకునేలా పరిశ్రమలతో అనుసంధానం చేస్తామన్నారు. కృత్రిమ మేధ ప్రభావంతో యువత ఉపాధి దెబ్బతినకుండా శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సధుపాయాల మెరుగుకు, వెనక బడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న విశాఖ లో పట్టణ పారిశుధ్యం ప్రధాన సమస్య అని దేశంలో పట్టణ పారిశుద్య నిర్వహణకు నిధులు కేటాయించడం స్థానికంగా వసతుల మెరుగుకు ఉపకరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందన్న విపక్షాల విమర్శలు అర్థ రహితం అని శ్రీభరత్ పేర్కొన్నారు. ఎదుటి వారిని వేలెత్తి చూపితే నాలుగు వేళ్ళు మనవైపు చూపుతున్న విషయం మరవ కూడదని తెలిపారు. ఇండియా కూటమి కంటే ఎన్డిఎ కూటమి ఎన్నో రెట్లు బలమైనదని, దేశ ప్రయోజనాలు లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.

# వస్త్ర సంచుల వినియోగం పర్యావరణహితం

**కోరమండల్ ఫెర్టిలైజర్స్ సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకం**
**- జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్**

విశాఖపట్నం, జూలై, 24, ప్రభాతవార్త

విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు వస్త్ర సంచుల వినియోగం చాలా అవసరమని, కోరమండల్ ఫెర్టిలైజర్స్ విశాఖ నగరంలో చేస్తున్న సామాజిక సేవ స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. జులై 23 మంగళవారం కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ నగర ప్రజలకు ఉచితంగా అందించేందుకు గానూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024-ఎకో వైజాగ్ పేరున తయారు చేయించిన 30 వేల వస్త్ర సంచులను కమిషనర్ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎం. జ్ఞాన సుందరం ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా జీవీఎంసీ నూతన కమిషనర్ కు పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. నగర పర్యావరణ పరిరక్షణకై ప్రజల అవగాహన కొరకు జీవీఎంసీ సౌజన్యంతో కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ సామాజిక బాధ్యతతో పలు కార్యక్రమాలు ఎల్లప్పుడు చేపట్టడం జరుగుతుందని, ఆ దిశగా విశాఖ నగర ప్రజలకు అవగాహనపరమైన సందేశాలతో ఇప్పుడు 30 వేల వస్త్ర సంచులను ఉచితంగా అందిస్తున్నామని అందులో 15 వేల వస్త్ర సంచులు జీవీఎంసీకి అందించగా మిగిలిన 15 వేల వస్త్ర సంచులు కోరమండల్ ప్రతినిధులు మార్కెట్లో ,నివాసిత ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా అందిస్తామని కమిషనర్ కు వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిరక్షణకు, పరిశుభ్రతకు, నగరాభివృద్ధికి ప్రజలను చైతన్య పరుస్తూ వారి అవగాహన కొరకు కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత ఎంతో దోహదపడుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో విశాఖ నగరం దేశంలో నే ప్రథమ స్థానం సాధన దిశగా జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందని, విశాఖను పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజా సహకారమే ముఖ్య భూమికని అన్నారు. విశాఖ నగరంలో ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి చెబుతూ పర్యావరణహితమైన వస్తువులే వినియోగించే దిశగా ప్రజలను అవగాహన పరుస్తూ కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ 30 వేల వస్త్ర సంచులను నగర ప్రజలకు ఉచితంగా అందిస్తున్నందుకు ఆ కంపెనీ ప్రతినిధులకు కమిషనర్ అభినందనలు తెలుపుతూ .., ఇతర సంస్థలకు, కంపెనీలకు స్ఫూర్తిదాయకమని వారిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ మాన్యూఫ్యాక్చరింగ్ హెడ్ ఆర్.శ్రీనివాసరావు, సి ఎస్ ఆర్ డిప్యూటీ మేనేజర్ ఎస్. వి.రమణ, సీనియర్ మేనేజర్ (హెచ్. ఆర్) కె .శ్రీకాంత్, పి.ఆర్ కన్సల్టెంట్ యు.ఎస్. శర్మ పాల్గొన్నారు.

# పెళ్లికాని అబ్బాయిలే టార్గెట్

విశాఖ క్రైమ్, జూలై, 24, ప్రభాతవార్త

మోసపోయేవారు ఉన్నంత కాలం మోసం చేసేవారి ఆగడాలు కొనసాగుతాయి. ముఖ్యంగా మ్యాట్రిమోనీ పేరుతో మోసాలు కొత్త పొకడలకు దారితీస్తున్నాయి. అమ్మాయిలను , అబ్బాయిలు మోసం చెయ్యటమే కాదు అమ్మాయిలే అబ్బాయిలను మోసం చేస్తున్న సంఘటనలు నిత్యకృత్యంగా మారాయి . అబ్బాయిలను టార్గెట్ చేసి వల వేసిన ఓ కిలాడి పెళ్లి పేరు చెప్పి అడ్డంగా ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ని దోచేసింది . మ్యాట్రిమోనీ లో అందమైన ఫోటోలతో ప్రొఫైల్స్ క్రియేట్ చేయడం, ఆపై మంచి ప్రొఫైల్ ఉన్న అబ్బాయి లను చూసి వారి కాంటాక్ట్ నెంబర్ తీసుకుని చాటింగ్ చేయడం, ఫోన్ కాల్స్ ద్వారా దగ్గరవడం, పెళ్ళి చేసుకుంటానంటూ తీయటి మాటలు చెప్పడం, ఆపై వారి వద్దనుండి అందినకాడికి దండుకోవడం సదరు యువతి అబ్బాయిలను బకరాలు చేస్తుంది ..ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు పై విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు దృష్టి సారించడంతో కిలాడి లేడి బాగోతాన్ని గుర్తించారు. వివరాల్లోకి వెళితే నగరానికి చెందిన పెళ్లి కానీ సాఫ్ట్వేర్ ని ఓ కిలాడీ లేడి ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచియం చేసుకొంది. తర్వాత వాట్సాప్ నెంబర్ ని సంపాదించి అందమైన అమ్మాయిలు ఫోటో పెట్టి తన తో చాటింగ్ చేసి అతని వ్యక్తిగత సమాచారం ని సేకరించి, తరువాత ఎమోషనల్ గా దగ్గరైనట్టు మెసేజెస్ పెట్టి ప్రతి విషయం కల్పితంగా చెప్పి, డబ్బులు అవసరం అని నమ్మించింది. రూ. 22 లక్షలను కాజేసింది . ఒక్కసారిగా షాక్ గురైన బాధితుడు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. దీంతో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ భవాని ప్రసాద్ కేసు దర్యాప్తు చేసి సాంకేతిక సహాయంతో మోసగత్తెను కనుకొన్నారు. నిందితురాలు హైదరాబాద్ కి చెందిన బతిన సాయి ప్రియ అనే లేడీ గా గుర్తించి అరెస్ట్ చేసారు. ఎవరైనా సోషల్ మీడియాను ఉపయోగించి మోసం చేస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ భవాని ప్రసాద్ హెచ్చరించారు.

# మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను పట్టాలి

విశాఖపట్నం, జూలై, 24, ప్రభాతవార్త

మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను చేపట్టాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. బుధవారం విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) సమావేశ మందిరంలో సాంకేతిక విభాగపు సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసే విధముగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. . ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఉద్యోగభవన్ లోని అన్నిఅంతస్తులు తిరిగి భవన స్థితిగతులను క్షుణ్ణంగా అడిగితెలుసుకున్నారు.

## తాటిపూడి నీటిమట్టం 290 అడుగులు



శృంగవరపుకోట, జూలై 24 ప్రభాతవార్త : మండలంలోని తాటిపూడి జలాశయం నీటి మట్టం ప్రస్తుతం 290.06 అడుగులు చేరుకుందని తాటిపూడి ఇరిగేషన్ ఏఈ తమ్మునాయుడు తెలిపారు. జలాశయం పరిధిలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కొండ ప్రాంతాల్లో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో జలాశయంలోకి బారీగా వరదనీరు వచ్చి చేరిందన్నారు. దీంతో జలాశయం నీటి మట్టం రెండు అడుగులు మేర పెరిగిందని ఆయన తెలిపారు. కొండ ప్రాంతాలో ఇంకా బారీ వర్షాలు కురుస్తే జలాశయం నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 297 అడుగులు ఉందని ఉందని ఏఈ తమ్మునాయుడు తెలిపారు.

## ధాన్యం రవాణా ఛార్జీల పెండింగ్ డబ్బులు తేల్చాలి



దత్తిరాజేరు, జూలై 24 ప్రభాతవార్త : గత 2021 సంవత్సరంలో రైతులు ధాన్యం రవాణా చార్జీలు గోనె సంచి డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని ఎవరు ఖాతాలో ఎంతెంత జమ అయ్యాయని విచారణ చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల.జోసప్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతుభరోసా కేంద్రాలో డేటా ఆపరేటర్లు టెక్నికల్ అసిస్టెంట్ దగ్గర సమాచారం తీసుకుని ఎంతమంది రైతులు వ్యాపారస్తులు రైస్ మిల్లులకు పంపించారు. ఎవరెవరు అకౌంట్లో ఎంత డబ్బులు జమ అయ్యాయో విచారణ చేసి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లయి అధికారి ధనం పాల్గొన్నారు.

## అనాధలకు అండగా వి.కె.ట్రస్టు



బాడంగి, జూలై 24 ప్రభాతవార్త : స్థానిక బాడంగి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం చదువుతున్న తల్లిదండ్రులు లేని విద్యార్థులకు అమెరాకిలో స్థిర పడ్డ రెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వి.కె ట్రస్టు తరపున లక్ష రూపాయలు విలువైన 15 సైకిళ్లను ట్రస్టు ప్రతినిధి సత్యకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.కె.ట్రస్టు ప్రధానంగా వెనుబడిన ప్రాంతాలలో అనాధ విద్యార్థు చదువు కొనసాగేలా వారు ఉద్యోగంలో చేరే వరకు ఆర్థికంగా చేయూతనందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఒ 1,2 రాజేశ్వరి, లక్ష్మణదొర, హెచ్.ఎం దత్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## స్టూడెంట్స్‌కి కిట్లు పంపిణీ

లక్కవరపుకోట, జూలై 24 ప్రభాతవార్త : మండలంలోని కొట్యాడ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వం ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్న స్టూడెంట్స్ కిట్లను హెచ్.ఎం పద్మావతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కిట్స్‌లో పుస్తకాలు, బట్టలు, బ్యాగ్స్, షూస్ తదితర వస్తువులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మాజీ ఎంపిటిసి కొట్యాడ రాముడు గ్రామ పెద్ద కొట్యాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్‌ను పరిశీలించిన తహశీల్దార్



రామభద్రపురం, జూలై 24 ప్రభాతవార్త : మా ఆధార్ సెంటర్‌లో తహశీల్దార్ సులోచన రాణి కస్టమర్ డాక్యుమెంట్లను పరిశీలించారు. ఒరిజనల్ డాక్యుమెంట్‌లు ఉన్నవారికి మాత్రమే అప్‌డేట్ చేయమని ఆమె చెప్పారు. ప్రభుత్వం, కలెక్టర ఆదేశాల మేరకు 27వ తేఈ వరకు ఈ ఆదార్ ఆప్‌డేట్‌లు కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.


## కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

### - ఎడిఎ మహరాజన్




గజపతినగరం, జూలై 24 ప్రభాతవార్త : కౌలు రైతులకు రుణాలు మంజూరుచేయాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కె.మహారాజన్ బ్యాంకు అధికారులను కోరారు. బుధవారం ఆయన వ్యవసాయ మండల స్థాయి అధికారులతో కలిసి మండలంలోని కెఎస్ఆర్ పురంలోని యూనియన్ బ్యాంకు ఆప ఇండియా కు వెళ్లి బ్యాంకు మేనేజర్‌తో పలు విషయాలు చర్చించారు. ఇందుకు స్పందించిన బ్యాంకు మేనేజర్ నాగార్జున మాట్లాడుతూ తమ పరిధిలోని గ్రామాలకు చెందిన కౌలు దారులకు రుణాలు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారుల ద్వారా ఇప్పటికే అందించిన సిసిఆర్‌సి రైతుల జాబితాను బ్యాంకు అధికారులకు అందించారు. కౌలు దారులు బ్యాంకు అధికారులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహరాజన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ప్రమీల పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి అధిక నిధులు మంజూరు పట్ల హర్షం



గరివిడి, జూలై 24 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుంచి అధిక నిధులు సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి గరివిడి మండల టీడీపీ నాయకులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు నిధులు మంజూరుకి ఆంధ్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తికి కేంద్రం ముందుకు వచ్చేందుకు చంద్రబాబు నాయుడు చేసిన కృషి అమోఘమని గరివిడి మండల మాజీ ఎంపిపి పైలబలరాం, మండల టీడీపీ అద్యక్షుడు సారేపాక సురేష్, మాజీ ఎఎంసి డైరెక్టర్ గొట్టిముక్కల సత్తిరాజు, మాజీ సర్పంచ్ మన్నెపురి సూర్యనారాయణ, దిండి రమేష్ అన్నారు. బుధవారం గరివిడిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కాగా స్కూళ్ళకు వెళ్ళి ప్రతి చిన్నారి పిల్లలందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించడం అభినందనీయమని బలరాం, సురేష్, సత్తిరాజు, మన్నెపు రమేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పాఠశాల విద్యార్థులకి 15 వేలు అందించే బృహత్తర పథకంకి శ్రీకారం చుట్టడం ప్రశంసనీయమని వారు అన్నారు.

## ప్రకృతి వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలి



పార్వతీపురం, జూలై 24 ప్రభాతవార్త : జిల్లాలో ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానశాఖాధి కారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అవసరమైన సంపదను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో ఏ ప్రాంతాలలో పశు సంపద అధికంగా ఉంది, ప్రకృతి వ్యవసాయం పండించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారా, ప్రకృతి వ్యవసాయం సాగుకు సానుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఎరువులు, రసాయన మందులు వినియోగం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం పండించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన పంటల ఉపయోగాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కరపత్రాలు, పుస్తకాలు, వీడియోలు ద్వారా ప్రకృతి వ్యవసాయం సాగును పెంచేందుకు ప్రజలకులో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖాధికారులు, ఎన్జీవో ప్రతినిధులు, ఏపిసిఎన్‌ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## తోటపల్లి పార్యటక అభివృద్ధికి చర్యలు



గరుగుబిల్లి, జూలై 24 ప్రభాతవార్త : తోటపల్లి ప్రాజెక్టు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక తెలిపారు. బుధవారం ప్రధాన రహదారికి అనుకుని ఉన్న సుంకి రెవెన్యూ పరిధిలోని ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తోటపల్లి ప్రాజెక్టుకు కొంతమేర భూములు సేకరించగా కొంచెం ఖాళీ ప్రాంతం ఉందన్నారు. ఇప్పటికే కుడి మటి కట్టుకు ఆనుకుని బోటుషికారు ఐటిడిఎ పార్కులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో ఏవియేషన్ హబ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నివేదికలను త్వరితగతిన అందించాలని తహశీల్దార్ కె.జయను ఆదేశించారు. ఈ పరిశీలనలో పార్వతీపురం ఆర్డీవో హేమలత, సర్వేయర్ బి.శ్రీనివాసరావు, ఆర్.ఐ మండంగి కృష్ణ, విఆర్‌వోలు పి.రామకృష్ణ, దనుంజయరావు, సర్వే సిబ్బంది వి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రహదారులు బాగు చేయాలి

గరగుబిల్లి, జూలై 24 ప్రభాతవార్త : మండలంలోని నందివలస గ్రామంలోని తామర చెరువు రహదారి, ఊర చెరువు రహదారి బాగో లేక పోవడం వల్ల రైతులు పండించే పంట ఆహార ఉత్పత్తు లను మార్కెట్ చేయాలన్న, ఇంటికి చేరవేయాలన్న చాలా కష్టంగా ఉందని, ఈ పొలాలకు వెళ్ళాలన్న రైతులు చాలా ఇబ్బంది పడుతున్నామని గతంలో ప్రజాప్రతినిధులు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం కానరావడం లేదని ఇప్పటికైనా స్పందించి ఈ రహదారులు మరమ్మతులు చేస్తే రైతులకు చాలా ఉపయోగకరంతో పాటు తోటపల్లి, సింగనాపురం, గదవలస గ్రామాలు కూడా రహదారి సౌకర్యం కలుగుతుందని గ్రామ పెద్దలు ప్రజలు విన్నవించుకోవడం జరుగుతుంది.

## స్పెషల్ డ్రైవ్‌లో వాహన తనిఖీలు



సాలూరు, జూలై 24 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లా పిటిఒ మల్లి కార్జున రావు ఆదేశాల మేరకు సాలూరు పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లో బాగంగా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.ఎస్.ఎస్ ప్రసాద్ ఇంకా ఆర్టీసీ డిపో మేనేజర్ బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనా లను తనిఖీ నిర్వహించారు. వాహనాల్లో అనుమతికి మించి ఓవర్‌లోడ్ అలాగే ఓవర్ స్పీడ్ వెళ్లే వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేసి వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా వాహనదారులకు జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సిబ్బంది ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## రవాణాశాఖాధికారులు తనిఖీలు



మక్కువ, జూలై 24 ప్రభాతవార్త : సాలూరు, మక్కువ రహదారిలో సాలూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.ఎస్.ఎస్. ప్రసాద్, ఎపిఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్, సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఆటోరిక్షాల మీద అధిక లోడు ఎక్కించుకున్న ఆటో రిక్షాలకు కేసులు విధించారు. నిర్దేశించిన వ్యక్తులకు మంచి ఎక్కువ మందిని ఎక్కించుకుంటే కేసులు తప్పని సరి అని వారికి అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహన రికార్డులను అన్ని తప్పనిసరిగా ఉండాలని, ద్విచక్ర వాహనంపైన ప్రయాణించేవారు హెల్మెంట్‌ను తప్పనిసరిగా ధరించాలని వాహనదారులకు అధికారులు సూచించారు.

## దోచుకోవడం దాచుకోవడమే ఐదేళ్ల జగన్ పాలన



చీపురుపల్లి, జూలై 24 ప్రభాతవార్త : గడిచిపోయిన ఐదేళ్ళలో జగన్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకోవడం దాచుకోవడం లక్ష్యంగా పని చేసిందని తెలుగుదేశం పార్టీ మాజీ విప్ గద్దే బాబూరావు అన్నారు. బుధవారం చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఐదేళ్ళ వైఎస్సార్ సిపి పాలనలో ప్రజలు ప్రత్యేక నరకాన్ని చూడటం వల్లే నరకాసుర వదను తమ ఓటుతో గుణపాఠం చెప్పి జగన్‌కి సరైన తీర్పుని రుచి చూపించారన్నారు. రాష్ట్ర ప్రగతిని పదేళ్ళు వెనుక్కి తీసుకెళ్ళిన జగన్‌కి రాజ్యాంగాలు, చట్టాలు, నిబంధనలు హక్కులు, ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువల కోసం మాట్లాడే హక్కు జగన్మోహన్‌రెడ్డికి లేదన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రధానమంత్రి నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు దశలవారీగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా కేటాయించిన బడ్జెట్లో అమరావతి పోలవరంల అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించడం హర్షణీయమన్నారు. బడ్జెట్‌లో ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి బాడ్మింటన్ విజేతగా నిలిచిన శ్రీనివాసరావు

### - రాష్ట్ర స్థాయి పోటీలకు రెండోసారి ఎంపిక




నెల్లిమర్ల, జూలై 24 ప్రభాతవార్త : జిల్లా స్థాయి బాడ్మింటన్ పోటీల్లో నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన వెటరన్ క్రీడాకారుడు తాడుతూరి శ్రీనివాసరావు సత్తా చాటి జిల్లా స్థాయి విజేతగా నిలిచాడు. 50ప్లస్ కేటగిరీలో పోటీల్లో పాల్గొన్న శ్రీనివాసరావు జిల్లా విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కేటగిరీలో జిల్లా స్తాయి విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రీనివాసరావు ఎంపిక కావడం ఇది రెండో సారి. రాష్ట్ర స్థాయి పోటీలు త్వరలో గుంటూరులో జరుగునున్నాయి. ఆ తర్వాత జాతీయ స్థాయి పోటీలు గోవాలో నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారయింది. జిల్లా స్థాయి బాడ్మింటన్ విజేతగా నిలిచిన శ్రీనివాసరావును నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, జనసేన నాయకులు ఎం.ఎం.నాయుడు, నల్లి చంద్రశేఖర్, తుమ్మ వెంకటరమణ, వైసిపి నాయకులు నల్లి శ్రీనివాసరావు, తుమ్మ నారాయణ మూర్తి, మద్దిల వాసు, పోలుబోతు నారాయణమూర్తి, జరజాపుపేట బాడ్మింటన్ క్రీడాకారులు, నెల్లిమర్ల క్రీడాకారులు అభినందించారు.

## జ్యోతిబాపూలే పాఠశాలలో సప్తాహ్ స్పోర్ట్స్ డే



లక్కవరపుకోట, జూలై 24 ప్రభాతవార్త : మండలంలోని జమ్మాదేవిపేట గ్రామ కేంద్రంగా నడుపడుతున్న జ్యోతిబాపూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా విధానం 4వ వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 22 నుంచి 28వరకు నిర్వహించే శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు బోదనా విద్యార్థినీలకు స్పోర్ట్స్‌డే నిర్వహించినట్లు ఎన్ఎంయు విజయకుమార్‌పాత్రో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు పలు పోటీలు నిర్వహించారు.

## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, షూస్, బెల్టు పంపిణీ



చీపురుపల్లి, జూలై 24 ప్రభాతవార్త : మండలంలోని చీపురుపల్లి ఫైర్‌స్టేషన్ వెనుక బాగాన రామాజంనేయ కానీ ఎం.పి.యు.పి స్కూల్ విద్యార్థులకు తెలుగు దేశం పార్టీ నాయకులు మాజీ ఎంపిపి రౌతు కాంతమ్మ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు స్కూల్ బ్యాగ్స్ షూస్ బెల్టలను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి వెంకట్రావు ఆదేశాల మేరకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయ కాలనీ ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది గోపి, మండల పార్టీ టౌన్ అధ్యఓఉడు గవిడి నాగరాజు, మాజీ టౌన్ అధ్యక్షుడు రౌతు నారాయణరావు, వెంపడాపు లక్ష్మణ్‌నాయుడు, అరతిసాహు, ఇల్లాపు ఆదిబాబు, రామకృష్ణ, అంబల్ ఆది, లెంక లక్ష్మణ, వెంపటాపు శాంతరావు, రౌతు కనకరాజు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

### మంత్రి కొండపల్లిని కలిసిన

## మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు





విజయనగరం, జూలై 24 ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు బుధవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి కార్యాలయం ఉన్న ఐదవ బ్లాక్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, ఆనం రామ నారాయణ రెడ్డి, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ఊపిరి పోసింది : వబ్బిన సత్యనారాయణ




శృంగవరపుకోట, జూలై 24 ప్రభాతవార్త : కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు ఊపిరిపోసిందని ఎస్.కోట నియోజక వర్గ జనసేన పార్టీ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి 15వేల కోట్లు మంజూరు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అహర్నిశలు సహకరిస్తామని, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి కింద నిధులు ఇస్తామని అలాగే రాష్ట్రాబివృద్ధి కోసం పూర్తిస్థాయలో అన్ని విధానాలుగా సహకరిస్తామని కేంద్రం హామీ ఇవ్వడం హర్షణీయమన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్ట పోయిందన్నారు. రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బిజెపి నాయకులు ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈసందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### నరసాపురం ఎంపిడిఓ మృతికి

## కారకులైనవారిపై చర్యలు తీసుకోవాలి



పాచిపెంట, జూలై 24 ప్రభాతవార్త : మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయంలో స్వర్గీయ వెంకటరమణరావు మృతికి దిగ్ర్భాంతి పాచిపెంట ఎంపిడిఒ సిబ్బంది దిగ్ర్భాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు రెండు నిముషాలు పాటు మౌనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎంపిడిఒ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ నిబద్ధత విధి నిర్వహణ చేసిన వెంకటరమణరావు అకాల మరణానికి కారణం రాజకీయ వత్తిళ్లే కారణమన్నారు. ఎంపిడిఒ ఈ నెల అదృశ్యం ఇటీవల ఏలూరు కెనాల్ మృతదేహం లభ్యం కావడం జరిగిందన్నారు. ఇబ్బంది పెట్టి ఆయన మృతికి కారకులను ప్రభుత్వం చర్యలు చేపట్టి శిక్షించాలన్నారు. ఈమృతి కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి సూపరింటెండెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాశాఖామంత్రి లోకేష్‌ను కలిసిన ఎంపిటిసి



బాడంగి, జూలై 24 ప్రభాతవార్త : ఏపి సెక్రటేరియట్లో విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ను బాడంగి ఎంపిటిసి పాలవలస గౌరు కలిశారు. సమస్యలపై బాడంగి వేదికగా నారా లోకేష్‌బాబుతో వైసిపి నాయకులు పెట్టిన ఇబ్బందులను మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన మంత్రి లోకేష్ రెడ్‌బుక్ సాక్షిగా మీకు అండగా ఉంటానని చెప్పారు. ఊటిడిఎలను నిర్వీర్యం చేసి ఎరుకుల, ఇతర గిరిజన తెగ ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. కాబట్టి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో మళ్ళీ ఎస్టీ కార్పొరేషన్, ఐటిడిఎకు నిదులు కేటాయించి ఎరుకుల గిరిజనులకు తమ వృత్తులపై సబ్సిడీ లోన్లను మంజూరు చేసి గిరిజనుల అభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యమంత్రి, నారాలోకేష్ కలడం జరిగిందని ఎంపిటిసి గౌరు తెలిపారు.

### రాష్ట్రంలో కూటమి విజయం ఫలితమే

## ఏపీకి నిధులు కేటాయింపు : వనజాక్షి



నెల్లిమర్ల, జూలై 24 ప్రభాతవార్త : కేంద్ర బడ్జెట్‌లో ఎపికి వేల కోట్లాది రూపాయిల నిదులు కేటాయింపులు జరగడం రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయం ఫలితమేనని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయింపును పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి మహిళా విబాగం ఆద్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్లెక్సీకి టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి తదితరులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతో సాధ్యమని అన్నారు. రాష్ట్రానికి అధిక నిధులు తెచ్చిన చంద్రబాబునాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు 2024-25 బడ్జెట్‌లో కేంద్రం ఎపికి 15 వేల కోట్ల రూపాయిలను కేటయించిందని ఆమె వివరించార. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రోజెక్టు పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సుముఖత తెలపడం శుభపరిణామమని అన్నారు. వైజాగ్-చెన్నై క్యారిడార్‌కు నిదులు మంజూరు చేయడం, రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం ఎన్‌డిఎ ప్రభుత్వం మద్దతు నివ్వడం ఆంధ్ర రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయనడానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అనూరాధ బేగం, కింతాడ కళావతి, చీకటి సుహాసిని, రెడ్డి సంతోషి, నరవ రామలక్ష్మి, యడ్ల లక్ష్మి, కాల్ల సత్యవతి, పొడుగు కృష్ణవేణి, ఈపు మీనాక్షి, మద్దు ఆదిలక్ష్మి, చందక గౌరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య I.T.I
Affiliated to NCVT, Newdelhi.
బొబ్బిలి, విజయనగరం జిల్లా. సెల్ : 9492591918
ట్రేడులు : ఎలక్ట్రీషియన్, ఫిట్టర్
అడ్మిషన్లు జరుగుచున్నవి

## ఆధార్ నవీకరణ తప్పనిసరి : డిఎల్‌డిఓ



ఆముదాలవలస, జూలై 24 ప్రభాతవార్త : గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ నెల 23 నుంచి 27 వరకు చేపడుతున్న ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాల సేవలను సద్విని యోగం చేసుకోవాలని డిఎల్‌డిఓ మరియు జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు సూచించారు. ఈ మేరకు బుధవారం పురపాలక పరిధి కృష్ణాపురం వార్డు సచివాలయంలో జరుగుతున్న ఆధార్ నమోదు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నమోదు ప్రక్రియ మందకొడిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి చేసిందని, కావున అందరూ ఆధార్ నవీకరణ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. 0-5 సంవత్స రాల చిన్నారులకు ఆధార్ నమోదు 5 మరియు 15 సంవత్సరాల బాల బాలికలకు బయోమెట్రిక్ నవీకరణ, ఆధార్‌కార్డు పొంది 10 సంవత్సరాలు దాటిన వారు వారి నివాస ధృవీకరణపత్రం నవీకరణ (డాక్యుమెంట్ అప్‌డేట్) ఆధార్‌కు సెల్ నెంబర్ జోడింపు వంటివి తప్పనిసరిగా చేయించు కోవాలని తెలిపారు. లేని పక్షంలో ఆధార్ ద్వారా పొందే అన్ని రకాల పౌర సేవలకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నిర్లిప్తత వీడి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల సిబ్బందితో సమన్వయం చేసుకుని ఆధార్ నమోదు ప్రక్రియ విజయవంతం చేయాలని చెప్పారు. తనఖీలో ఆముదాలవలస ఎంపీడీఓ వాసుదేవరావు, ఎ.వి.శ్రీనవాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం పంపిణీ



సంతకవిటి, జూలై 24 ప్రభాతవార్త : మండలంలో ఎంపీయుపి స్కూల్, హైస్కూల్ విద్యార్థులకు పుస్తకాలు మరియు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం మండల సర్పంచ్ గట్టి భాను చేతుల మీదుగా జరిగింది. విద్యార్థులందరూ చక్కగా చదువు కుని మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన చెప్పడం జరిగింది. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు బానిస కాకుండా చక్కగా చదువుకోవాలని ఆయన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్, ఎంఈఓలు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై ఎరువులు పంపిణీ



సంతబొమ్మాళి, జూలై 24 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలం మేఘవరం రైతు సేవ కేంద్రం వద్ద బుధవారం మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు రైతులకు సబ్సిడీపై ఎరువుల బస్తాలను అంద జేశారు. ఈ సందర్భంగా దాసురాజు మాట్లా డుతూ ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దాసురాజు కోరారు. కార్యక్రమంలో మేఘవరం మాజీ సర్పంచ్ ప్రతినిధి పరపటి రాజశేఖర్‌రెడ్డి, వ్యవసాయ సహాయకులు సుప్రియ, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓడిఎఫ్ సర్వేపై సమావేశం



కంచిలి, జూలై 24 ప్రభాతవార్త : కంచిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్య దర్శులు, సచివాలయం ఇంజనీరింగ్ అసి స్టెంట్లుతో ఓడిఎఫ్ (ఓపెన్ డిఫెక్షన్ ఫ్రీ) సర్వేపై సమావేశం నిర్వహించారు. వచ్చే వారం రోజుల్లోగా ఈ సర్వేను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామాల స్వచ్ఛతను ఈ సర్వే ద్వారా అంచనా వేసి స్వచ్ఛ గ్రామాలుగా చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఈ సర్వేను ఏ విధంగా యాప్ ద్వారా చేయాలో మండల సచివాలయం ఇంజనీరింగ్ ఆసిస్టెంట్లు, ఎంఓటి పి.చాణిక్య వివరించారు.

## రాజాం ప్రభుత్వ ఐటిఐలో ఉపాధి శిక్షణా తరగతులు

రాజాం, జూలై 24 ప్రభాతవార్త : రాజాం ప్రభుత్వ ఐటిఐలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వల్పకాలిక ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఐటిఐ ప్రిన్సిపాల్ బండారు భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 31 నుంచి ప్రారంభమై మూడు నెలల పాటు ఉంటాయని తెలిపారు. శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని డిఎస్‌డిఓ గోవిందరావు అన్నారు. ఈ కోర్సుల్లో చేరబోయేవారు పదవ తరగతి, ఇంటర్మీడియెట్, డిగ్రీ ఉత్తీర్ణత పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లుతో పాటు ఆధార్ కార్డు, ఫోటోలు, జెరాక్స్‌లతో స్థానిక ఐటిఐలో ఇంటర్వ్యూకు హాజరు కాగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు వంశీకృష్ణ 7286042743, శ్రీకాంత్ 8121450657 సంప్రదించవచ్చునని తెలిపారు.

## కాలిబాటలు వలన దోమపోటు నివారించవచ్చు

### - మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ



కొత్తూరు, జూలై 24 ప్రభాతవార్త : కొత్తూరు మండలం బమ్మిడి గ్రామంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు షన్ముఖ రావుల ఆధ్వర్యంలో బుధవారం గ్రామానికి చెందిన బర్రి మోహనరావు అనే రైతు రెండెకరాల విస్తీర్ణంలో కాలిబాటలు తీయిం చడం జరిగింది. అనంతరం కాలిబాటలు వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకుని కాలిబాటలు తీస్తున్నట్లు రైతు తన అనుభవాలను ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే కాలిబాటలు వలన దోమపోటు నివారించవచ్చన్నారు. దీంతో పాటు సూర్యకిరణాలు నేరుగా వరి దుబ్బులకు బాగా తగిలి పిలకలు బాగా పెరుగుతాయన్నారు. అదేవిధంగా కషాయాలు పిచికారి చేయడానికి ఈజీగా ఉంటుందన్నారు. కావుని రైతులు వారి వారి వ్యవసాయ క్షేత్రాల్లో కాలిబాటలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంటి సూర్యనారాయణ రైతులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీసిఎన్ఎఫ్ ప్రోజెక్ట్ సిబ్బంది, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు షన్ముఖరావు, యూనిట్ ఇన్‌చార్జ్ రవి, ఐసిఆర్‌పిలు బాలకృష్ణ, చిన్న, ముఖలింగం రైతులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



వీరఘట్టం, జూలై 24 ప్రభాతవార్త : అగ్నిప్రమాదాలు సంభవించేటప్పుడు తీసుకో వల్సిన జాగ్రత్తలపై పాలకొండ అగ్ని మాపక అధికారి జామి సర్వేశ్వరరావు విద్యా ర్థులకు అవగా హన కల్పించారు. బుధవారం వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. మండే స్వభావం ఉన్న వస్తువు, తగినంత వేడి, తగినంత ఆక్సిజన్‌ల సమక్షంలో అగ్ని ఏర్పడుతుందని, అగ్ని నుంచి మండే వస్తువును వేరు చేసే పద్ధతి స్టార్వేషన్, మండుతున్న వస్తువు యొక్క వేడిని తగ్గించే పద్ధతి కూలింగ్, మంటకు ఆక్సిజన్ అందకుండా చేసే పద్ధతి బ్లాంకెటింగ్ అనే మూడు పద్ధతుల్లో అగ్నిప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. అగ్నిప్రమాదంలో గాయపడిన లేదా స్పృహ కోల్పోయిన వారిని సురక్షిత ప్రదేశానికి తరలించే ఫైర్‌మ్యాన్ లిఫ్ట్ పద్ధతి, నాలుగు చేతుల పద్ధతి, ముందు వెనుక పద్ధతులపై తర్ఫీదు ఇచ్చారు. నీటిలో ప్రమాదవశాత్తు పడినా పొడవాటి కర్ర అందించి బయటకు లాగడం, లైఫ్ బాయ్‌ని ఆ వ్యక్త దగ్గరకు విసిరి పట్టుకుని మునగకుండా కాపాడవచ్చునని వివరించారు. నీటిలో బోటింగ్ వెళ్లేటప్పుడు తప్పనిసరిగా లైఫ్ జాకెట్ ధరించాలని, నీటిలో లోతైన ప్రదేశాలకు వెళ్లకూడదని తెలిపారు.

### కోల్డ్ స్టోరేజీ మంజూరు చేసి

## రైతులను ఆదుకోవాలి : ఎమ్మెల్యే ఎంజీఆర్



కొత్తూరు, జూలై 24 ప్రభాతవార్త : మండల కేంద్రం కొత్తూరులో కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశు సంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్ మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పలు అంశాలను వివరిస్తూ ప్రధానంగా కొత్తూరు పరిసర ప్రాంతంలో రైతులు పండించే కూరగాయలను నేరుగా బహిరంగ మార్కెట్‌కు తీసుకు వచ్చి అమ్మేందుకు వీలుగా నియోజకవర్గం, కొత్తూరు మండల కేంద్రంలో రైతు బజార్ ఏర్పాటుకు సహకరించాలని మంత్రిని ఎంజీఆర్ కోరారు. కొత్తూరు మండల కేంద్రంలో గిరిజన రైతులు, రైతులు పండించే పంటలు నిల్వ చేసుకునేందుకు వీలుగా కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేసి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఎమ్మెల్యే ఎంజీఆర్ మంత్రిని విన్నవించగా విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే ఎంజీఆర్ అందజేసిన విన్నపంపై సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎంజీఆర్ పార్టీ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

## జేసీని సన్మానించిన సర్వేయర్ల సంఘం



రణస్థలం, జూలై 24ప్రభాతవార్త : జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ నవీన్ బదిలీ అయిన సందర్భంగా ఆయనను సర్వేయర్ల సంఘం రాష్ట్ర అద్యక్షులు మదుబాబు బూరాడ ఆద్వర్యంలో సర్వేయర్లంతా ఘనంగా సన్మానించారు. జిల్లాకు జాయింట కలెక్టర్‌గా నవీన సేవలు మరువలేనివని సర్వేయర్ల సరఘం అధ్యక్షులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ల సంఘం జిల్లా కార్యదర్శి జగదీష్, స్టేట్ స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీ కిరణ్, స్టేట్ కో ఆర్డినేటర్ లోకేష్, జిల్లా కో ఆర్డినేటర్ అయ్యప్పలనాయుడు, సంఘ నాయకులు మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ స్పెషల్ డ్రైవ్‌కు విశేష స్పందన



ఇచ్ఛాపురం, జూలై 24 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలో 7, 8 వార్డులు మరియు 23, 4 వార్డుల సచివాలయాలలో ఆధార్ స్పెషల్ డ్రైవ్‌కు విశేష స్పందన లభిం చింది. ఐదేళ్లలోపు చిన్న పిల్లలకు ఆధార్ కార్డులు జారీ జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ రంగాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొ న్నారు. సచివాలయం కార్యదర్శి విజయ్‌కుమార్ అప్‌డేట్ చేశారు. సచివాలయం సిబ్బంది ఉష, అంగన్వాడీ టీచర్స్ నందికి బాలామణి, దుర్గాసి సత్యవతి, ఊర్వశి, యామిని, సంతోషిని, విజయలక్ష్మి, రాజలక్ష్మి, దొరబాబు, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

జలుమూరు, జూలై 24 ప్రభాతవార్త : 11 కెవి తిలారు ఫీడర్ మరమ్మతులు చెట్లుకొమ్మలు తొలగించుట నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున లింగాలవలస, తిలారు, రావిపాడు, టెక్కలిపాడు, చిన్నదూగాం, పెద్దదూగం, రావాడపేట తదితర గ్రామాల్లో విద్యుత్ నిలిపివేయబడునని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఈఈ జి.శంకరరావు, ఏఈ వారణాశి వెంకటేశ్వరరావు తెలిపారు.

## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్

### - నియోజకవర్గ సమస్యలపై వినతి



రణస్థలం, జూలై 24 ప్రభాతవార్త : రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్రను విజయవాడలో బుధవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి కొవ్వాడ అణువిద్యుత్ పునరావాస కాలనీ నిర్మాణం కోసం, 18ఏళ్ల నిండిన మత్స్యకార యువకులకు ఆర్ఆర్ ప్యాకేజ్ అమలు, మండలంలో ఆక్రమ మైనింగ్ వంటి పలు అంశాలపై ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలకు ఆదేశాలు జారీ చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో లంక ప్రభాకరరావు, దుమ్ము అశోక్, మైలపల్లి పోలీస్, కోరాడ రమణ, బస్వ కన్నయ్యరెడ్డి, వెలిచేటి సురేష్‌కుమార్, గురాల రఘునాధ్ తదితరులు ఉన్నారు.

### డబుల్ ఇంజిన్ సర్కారులతో

## రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది

### - బీజేపీ నేత సిరిపురం



కొత్తూరు, జూలై 24 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత పదేళ్లుగా రాజధాని లేని రాష్ట్రాన్ని బిజెపి ప్రభుత్వం తెరదిం చుతూ అమరావతి పునర్నిర్మాణం కోసం పదిహేను వేలకోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడంపై పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ నేత, ప్రముఖ విద్యావేత్త, పారిశ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరరావు హర్షం వెల్లడించారు. దేశ రాజధాని ఢిల్లీ నుంచి 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పన చేస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానులపై మూడు ముక్కలాట ఆడుతూ రాజధాని నిర్మాణంపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోయందన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో రానున్న కాలంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా పిలవబడుతున్న పోలవరానికి పూర్తి సహాయం చేస్తామని పార్లమెంట్‌లో కేంద్రం ప్రకటించడం, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించడం వల్ల ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి వీలు కలుగుతుందన్నారు. విశాఖ ఉక్కుకు 620 కోట్ల రూపా యలు మంజూరు చేయడంతో విశాఖ ఉక్కు ఆందోళనకు కేంద్ర ప్రభుత్వం తెర దించిందన్నారు. రాష్ట్రంలో బిజెపి మిత్ర ధర్మం పాటించిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పారిశ్రామిక పెట్టుబడులు భారీగా వస్తాయన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## వర్షాకాలంలో తీసుకునే ఆహారంపై జాగ్రత్త వహించాలి

టెక్కలి, జూలై 24 ప్రభాతవార్త : వర్షాకాలంలో తీసుకునే ఆహార పదార్థాలు తగిన విధంగా ఎంపిక చేసుకోవల్సి ఉంటుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ రోహిణి పాటిల్ అన్నారు. బుధవారం హోటల్‌లో ఆమారం, ఆరోగ్యం అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణ మార్పుల కారణంగా ప్రజలు తరచుగా డెంగ్యూ, టైఫాయిడ్, జీర్ణకోశ ఇన్ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యలు, చర్మ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. సమతుల్య మరియు పోషకాహారాన్ని తీసుకోవడం ఉత్తమమన్నారు. రోజువారీ భోజనంలో బాదం, తాజా పండ్లు కాలానుగుణ కూరగాయలు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవాలన్నారు. ప్రతిరోజై కొన్ని బాదంపప్పులను తీసుకోవడం వాటిలో రాగి, జింక్, ఫోలేట్ ఐరన్ వంటి 15 ముఖ్య పోషకాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. యాపిల్స్, దానిమ్మ పండ్లు, జెర్రీలు, అరటపండ్లు వంటి తాజాపండ్లలో విటమిన్లు, యాంటీ అక్సిడెంట్లు అధికంగా ఉన్నాయన్నారు. బచ్చలికూర, క్యాబేజీ, పాలకూర వంటి కూరగాయలను పూర్తిగా శుభ్రం చేసిన తర్వాత మాత్రమే వినియోగించాలన్నారు. ఇలా చేస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ముంపు పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే మురళీమోహన్



సంతకవిటి, జూలై 24 ప్రభాతవార్త : మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు కారణంగా సంతకవిటి మండలం మల్లయ్యపేట, రామారాయపురం, మంతిన ప్రాంతాల్లో ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న సాయన్న కాలువ వరద ముంపునకు గురైన పొలాలను రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడుతో కలిసి పర్యటించారు. ముంపు ప్రాంతాన్ని పరిశీలించి ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, మండల నాయాకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సహకరించాలి



పాతపట్నం, జూలై 24 ప్రభాతవార్త : రాష్ట్రంలో అత్యంత వెనుకబాటుకు గురైన పాతపట్నం నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించిన పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు. ఈ సందర్భంగా నియోజకవర్గంను అత్యధిక నిధులను మంజూరు చేయాలని అలాగే రైతుల పంటలకు అనువుగా ఉండేందుకు మహేంద్రతనయ, వంశధార నదులపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల మంజూరుకు సహకారం అందించడంతో పాటు రహదారుల నిర్మాణానికి, మరమ్మతులకు నిధులు వెచ్చించాలని కోరగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి పాతపట్నం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేసినట్లు ఎమ్మెల్యే గోవిందరావు తెలిపారు.

## విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి



ఆముదాలవలస, జూలై 24 ప్రభాతవార్త : విద్యార్థులందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు అలవర్చుకో వాలని సరుబుజ్జిలి ఎస్సై బి.నీహార్ అన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్య క్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. స్థానిక ఎస్సై నిహార్ మాట్లాడుతూ విద్యార్థులు తెలిసీ తెలియని వయసులో చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, సిగరెట్‌తో ప్రారంభించ తర్వాత ఆల్కహాల్, ఆ తర్వాత డ్రగ్స్‌కు కూడా అలవాటు పడుతున్నారని అన్నారు. యువత చెడు మార్గంలో పడకుండా చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ భూషణరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, నిరోధించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ సాహు మాట్లాడుతూ పోలీసు సబ్బంది సహకారంతో విద్యార్థులకు అవగాహన కల్పించడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సబ్బంది జనార్ధనరావు, అధ్యాపకులు నాగేంద్ర, ఆకెళ్ల రామారావు, శ్రీనివాసరావు, విజయ, వినోద్, విజయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆముదాలవలస, జూలై 24 ప్రభాతవార్త : మండలంలో తొగరాం 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ జీకెవలస, దూసి ఫీడర్ల పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ ఎస్.బయ్యన్నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరధిలో చెట్లు కొమ్మలు తొలగించుట, విద్యుత్ లైన్లు మరమ్మతులు కారణంగా ఈ అంతరాయం కలుగుతుందన్నారు. దీనివలన మండలంలో నిమ్మతొర్లాడ, జీకె.వలస, కొరపం, చేపేనపేట, పాతూరు, కొర్లకోట, చీమలవలస, హనుమంతుపురం, కట్టాచార్యులపేట, వెదుళ్లవలస, తురకపేట, నెల్లిపర్తి, కలివరం, ముద్దాడపేట, పీర్‌సాహెబ్‌పేట, దూసిపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెప్పారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## దేవాదాయశాఖ కమిషనర్‌ను కలిసిన వీరఘట్టం యువత



వీరఘట్టం, జూలై 24 ప్రభాతవార్త రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీరామ్ సత్య నారాయణ (ఐఎఎస్)ను బుధవారం విజయవాడలో వీరఘట్టం యువత మర్యాదపూర్వకంగా కలిశారు. వీరఘట్టం మండలం ఆధ్యాత్మికతను నిలయమని, ఇక్కడ ప్రజల్లో భక్తి భావాలు ఎక్కువ అని, దేవాలయాల అభివృద్ధికి నూతన దేవాలయాలు ఏర్పాటుకు సహకరించాలని వారు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో దేవాలయాల పట్ల మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో దైవత్వాన్ని నింపే విధంగా పలు దైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతో బాగుంటుందని ఆయన కమిషనర్‌ను అభ్యర్థించారు. అలాగే వీరఘట్టం మండలంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో వీరఘట్టం మండలం తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల చంటిబాబులు ఉన్నారు.

## పశువులకు వ్యాధి నిరోదక టీకాలు వేయించాలి



పాతపట్నం, జూలై 24 ప్రభాతవార్త : నాలుగు మాసాలు దాటిన ఆవుజాతి దూడలన్నింటికి, పెద్ద పశువులకు ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు ఖచ్చితంగా వేయించాలని పాతపట్నం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు చెప్పారు. పాతపట్నం గ్రామంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్ద చర్మవ్యాధి సోకితే పాడి రైతుకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగులుతుందని వివరించారు. ఆవుజాతి దూడల్లో ఈ వ్యాధి ఉధృతంగా ఉంటుందని, వ్యాధి తీవ్రత ఎక్కువైతే మరణాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. కనుక పశు పెంపకందారులు అందరూ గ్రామాల్లో పశువైద్య సిబ్బంది వచ్చినప్పుడు వారికి సహకరించి ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. పాతపట్నంలో ప్రాంతీయ పశువుల ఆసుపత్రి పరిధిలో 17600 డోసుల టీకాలు లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. రైతు సేవా కేంద్రాల్లో ఉన్న పశువైద్య సిబ్బంది మరియు పశువైద్య కేంద్రాల్లో ఉన్న సిబ్బంది గ్రామ గ్రామాల్లో తిరిగి ఈ వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు చెప్పారు. ఈ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కుమారి, విజయ్‌కుమార్, మోహన్, నారాయణ, ట్రైనీ పశువైద్య సహాయకులు చరణ్, ప్రదీప్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

25-7pg10.qxd:25-7pg10.qxd 1/1/02 5:51 AM Page 1



# ఛాంపియన్ ట్రోఫీకి భారత్‌పైనే చూపు



## పాక్‌లో పర్యటన కోసం ఒప్పించేందుకు ఐసిసి రెడీ
## బిసిసిఐపై ఒత్తిడి తెచ్చేలా పాక్ బోర్డు యత్నం
## అదనపు నిధులు కేటాయించిన క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ టోర్నీలో భరత్ ఆడేలా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) తీవ్ర యత్నాలు చేస్తోంది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా పాల్గొనడంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఇదే సమయంలో ఛాంపియన్ ట్రోఫీకై పాకిస్థాన్ పర్యటనకు రావడం లేదనే సంకేతాలు వెలువడడంతో పాక్‌తో పాటు, అన్ని దేశాలు ఆతృతగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఈ మెగా టోర్నీ ప్రతిపాదిత షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు పిసిబి సమర్పించింది. భద్రతా, రవాణాపరమైన కారణాల దృష్ట్యా భారత్‌జట్టు లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆడేలా షెడ్యూల్ ఏర్పాటు చేశారు. కానీ పాకిస్థాన్‌కు వెళ్లేందుకు భారత్ సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఛాంపియన్ ట్రోఫీ కోసం టీమిండియాను పాకిస్థాన్‌క పంపేలా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ)ను ఒప్పించే బాధ్యతను ఐసీసీకి పాక్ బోర్డు అప్పగించినట్లు తెలుస్తోంది. తాజాగా కొలంబోలో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన బడ్జెట్, షెడ్యూల్‌ను ఐసీసీకి సమర్పించింది. పన్ను విధివిధానాలు, వేదికల ఎంపిక, భారత్ జట్టుకు ఆతిథ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం నుండి అనుమతికి సంబంధించిన వివరాలు సైతం ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా ఏదో విధంగా టీమిండియాను పాక్ వచ్చేలా చేసే బాధ్యతను క్రికెట్ కౌన్సిల్‌కు అప్పగించినట్లు తెలియవచ్చింది. దీంతో ఇక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ఖరారు చేయడం ఇప్పుడు ఐసీసీ పరిధిలో ఉంది. మరోపక్క భారత్ పాకిస్థాన్‌కు వెళ్లేలా ఒప్పించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుతో సంప్రదింపులు జరిపేందుకు ఐసీసీ యత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లక పోయినట్లయితే ప్రత్యమ్నాయ మార్గాలను సైతం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లోనే మరో దేశంలో నిర్వహించాల్సిన అవకాశాలపై క్రికెట్ కౌన్సిల్ దృష్టిసారించింది. టీమిండియా ఆడే మ్యాచ్‌లు మరో దేశంలో నిర్వహించాల్సిన పరిస్థితి తప్పనిసరి అయినట్లయితే అందుకు అవసరమైన అదనపు నిధులను సైతం బడ్జెట్‌లో కేటాయించడం విశేషం.



# మేజర్ లీగ్‌లో సూపర్ కింగ్స్ మరో విజయం

## డూప్లెసిస్ మెరుపు ఇన్నింగ్స్.. 37 పరుగుల తేడాతో ఓర్కాస్ ఓటమి

**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024 ఎడిషనల్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ తన ఖాతాలో మరో విజయాన్ని నమోదు చేసుకుంది. సియాటిల్ ఓర్కాస్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 37 పరుగుల తేడాతో సూపర్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ప్లే ఆఫ్ బెర్తులు ఇప్పటికే ఖరారు కావడంతో ఈ మ్యాచ్ నామమాత్రంగానే సాగింది. సూపర్ కింగ్స్ తొలుత బ్యాటింగ్ చేస్తూ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. అనంతరం ఓర్కాస్‌ను 140 పరుగులకే పరిమితం చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ కింగ్స్ జట్టులోని డుప్లెసిస్ 17 బంతుల్లో 39 పరుగులు, 6 ఫోర్లు, ఒకసిక్స్, సావేజ్ 27 బంతుల్లో 45 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్సర్లుతో నాటౌట్‌గా మ ఎరుపు ఇన్నింగ్స్‌లతో సత్తా చాటడంతో ఓమోస్తరు స్కోరు చేసింది. విధ్వంసకర బ్యాటర్లు డెవాన్ కాన్వే ఒక్క పరుగు కూడా ఘోర వైఫల్యం చెందాడు. దీనికి తగినట్లుగా స్టోయినిస్ సైతం 11 పరుగులకే పరిమితమై నిరాశపరిచాడు. ఓర్కాస్ బౌలర్లలో అయాన్ దేశాయ్, డిమో పాల్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా, గానస్, సంద్రే బర్గర్, బ్రేస్‌వెల్ తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా 178 పరుగులు లక్ష్య ఛేదనలో ఓర్కాస్ దారుణంగా విఫలమైంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 140 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఒట్నీల్ బార్టమన్ (4-0-20-3) నూర్ అహ్మద్ (4-0-19-2) అద్భుతంగా బౌలింగ్ చేశారు. బ్యాటింగ్‌లో చెలరేగిన సావేజ్ బౌలింగ్‌లోనూ (3-0-23-2) సత్తా చాటాడు. మిచెల్ సాంట్నర్ ఓ వికెట్ దక్కింది. ఓర్కాస్ ఇన్నింగ్స్‌లో డికాక్ 26 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా ఈ గెలుపుతో సంబంధం లేకుండానే సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయింది. ఈ మ్యాచ్‌తో లీగ్ పూర్తయ్యాయి. వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. భారత కాలమానం ప్రకారం ఈ నెల 25న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ పోటీపడతాయి.

# విశ్వ క్రీడలకు 117 మంది భారత్ అథ్లెట్లు

## పూర్తి షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** పారిస్ వేదికగా ఈ నెల 26వ తేదీ నుండి ఒలింపిక్స్ ప్రారంభమవుతున్నాయి. ఈ క్రీడల్లో భారత్ దేశం తరపున 117 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. వీరి జాబితాను భారత్ ఒలింపిక్ సంఘం (ఐఒఎ)



బుధవారం విడుదల చేసింది. ఒలింపిక్స్‌లో భారత్ నుండి 20 క్రీడా విభాగాల్లో అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లో ఒక్కొక్కరు పోటీ పడుతుండగా, టేబ్బుల్ టెన్నిస్‌లో 8 మంది, బ్యాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్‌లో 6 గురు, ఆర్చరీలో 6 గురు, బాక్సింగ్‌లో 6 గురురు, గోల్ఫ్‌లో 4 గురు, టెన్నిస్‌లో ముగ్గరు, స్విమ్మింగ్స్‌లో ఇద్దరు, సెయిలింగ్‌లో ఇద్దరు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ నెల 25 నుండి అగస్టు 4వ తేదీ వరకూ ఆర్చరీలోను, అగస్టు 1 నుండి 10వ తేదీ వరకూ అథ్లెటిక్స్‌లో, ఈ నెల 27 నుండి అగస్టు 5వ తేదీ వరకూ బ్యాడ్మింటన్, ఈ నెల 27 నుండి అగస్టు 10వ తేదీ వరకూ బాక్సింగ్, ఈ నెల 30 నుండి అగస్టు 4వ తేదీ వరకూ గుర్రపు స్వారీ, అగస్టు 1 నుండి 10వ తేదీ వరకూ గోల్ఫ్, ఈ నెల 27 నుండి అగస్టు 8వ తేదీ వరకూ హాకీ, అగస్టు 2వ తేదీన జూడో, ఈ నెల 27 నుండి అగస్టు 3వ తేదీ వరకూ రోయింగ్, అగస్టు 1 నుండి 6వ తేదీ వరకూ సెయిలింగ్, ఈ నెల 27 నుండి అగస్టు 5వ తేదీ వరకూ షూటింగ్, ఈ నెల 28,29వ తేదీల్లో స్విమ్మింగ్, ఈ నెల 27 నుండి అగస్టు 10వ తేదీ వరకూ టేబుల్ టెన్నిస్, ఈ నెల 27 నుండి అగస్టు 4వ తేదీ వరకూ టెన్నిస్, అగస్టు 5 నుండి 11వ తేదీ వరకూ రెజ్లింగ్, అగస్టు 7వ తేదీన వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో జరిగే పోటీల్లో భారత్ పాల్గొంటోంది. కాగా వీరితో పాటు ఒలిపిక్స్ క్రీడకు 140 మంది సహాయ సిబ్బంది కూడా వెళుతున్నట్లు వెల్లడించింది. అథ్లెట్లతో పాటు, పారిస్ వెళుతున్న సహాయక సిబ్బందిలో 72 మంది ఖర్చులు మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరించనుంది. నిబంధనల ప్రకారం సహాయక సిబ్బంది సంఖ్య 67కు మించకూడదు. దీంతో ఐదుగురు వైద్య బృందం, సహాయక సిబ్బంది కలిపి మొత్తం 72 మందికి ప్రభుత్వం ఖర్చులు భరించనుంది.



# గౌతమ్ గంభీర్ శిక్షణ షురూ

**ఢిల్లీ:** భారత్ కొత్త కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతం గంభీర్ శిక్షణ మొదలుపెట్టాడు. శ్రీలంకతో ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కు టీమిండియా ప్లేయర్లకు శిక్షణ ఇచ్చే పనిలో నిమగ్నమయ్యాడు. టీ 20 సిరీస్ కోసం ఇప్పటికే శ్రీలంక చేరుకున్న టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంది. చీఫ్ కోచ్ గౌతమ్ ప్రాక్టీసులో సంజు శాంసన్‌కు బ్యాటింగ్‌లో చిట్కాలు చెప్పాడు. అలాగే ఆలౌ రౌండర్ శివమ్ దూబేతో మెళుకువల గూర్చి ముచ్చటించాడు.

గంభీర్ కోచింగ్ టీమ్‌లో ప్రస్తుతం అభిషేక్ నాయర్, ర్యాన్‌టెన్ దస్కటె, దిలీప్, సాయిరాజ్ బహుతులే ఉన్నా రు. ఈ నెల 27వ తేదీన శ్రీలంకతో టీమిం డియా తొలి టీ 20 పోరులో తలపడనుంది.

# టీమిండియా భవిష్యత్ కెప్టెన్‌గా గిల్!



**ఢిల్లీ:** భారత జట్టుకు గత కొన్నేళ్లుగా చాలా మంది కెప్టెన్లు మారారు. తాజాగా ప్రధాన కెప్టెన్ రోహిత్ శర్మ రెస్ట్ తీసుకోవడంతో కెప్టెన్ల విషయంలో గందరగోళం నెలకొంది. ముఖ్యంగా పరిమితి ఓవర్ల క్రికెట్‌లో దాదాపు అరడజను మంది భారత్ జట్టుకు నాయకత్వం వహించారు. హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా, శుభమాన్ గిల్ ఈ జాబితాలో ఉన్నారు. ఇప్పటికే రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ 20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు మరో రెండు, మూడేళ్లలో వన్డే, టెస్ట్ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పడం ఖాయం. ఈ నేపథ్యంలో భారత్ జట్టుకు భవిష్యత్ కెప్టెన్ ఎవరనే విషయంలో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ హింట్ ఇచ్చాడు. అద్భుత ప్రతిభ కలిగిన యువ ఆటగాడు శుభమాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా కితాబునిచ్చాడు. గిల్ ఎంతో ప్రతిభ గల ఆటగాడని, అతను మూడు ఫార్మాట్లలో ఆడతాడని వ్యాఖ్యానించాడు. డ్రెస్సింగ్ రూం నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా గత సంవత్సరంలో మంచి ఆటను కనపరిచాడని చెప్పాడు. సూర్య, రోహిత్ వంటి సీనియర్ ఆటగాళ్ల నుండి మెళుకువలను నేర్చుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. గిల్‌లో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అతను తన ఆటను కెప్టెన్సీను మెరుగు పరుచుకోవడానికి తాము అతనికి అనుభవాన్ని అందించాలని భావిస్తున్నట్లు అగార్కర్ అన్నాడు. కాగా రెండేళ్ల నుండి గిల్ తన బ్యాటింగ్‌తో జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. మూడు ఫార్మాట్‌లలో రెగ్యులర్ ప్లేయర్‌గా మారాడు. దీంతో అతన్ని ఇటీవలే ముగిసిన జింబాబ్వే టూర్‌కు యువ భారత్ జట్టుకు కెప్టెన్‌గా ప్రకటించారు ఈ సిరీస్‌లో భారత్ 4-1 తేడాతో సిరీస్ గెలిచింది. ఇక తాజాగా శ్రీలంకతో జరగబోయే సిరీస్‌కు గిల్‌ను టీ 20, వన్డే జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టీ 20ల్లో సూర్యకుమార్ యాదవ్ భారత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## వాణిజ్యం

**ముంబై, జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. బడ్జెట్ లో ప్రతిపాదించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక పన్ను ప్రభావం బుధవారమూ కొనసాగింది. హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు వంటి ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతి కూల సంకేతాలు దీనికి తోడయ్యాయి. దీంతో ఓ దశలో 650 పాయింట్లకుపైగా సెన్సెక్స్ నష్టపోగా, చివరికి కాస్త కోలుకుంది. సెన్సెక్స్ ఉదయం 80,343.38 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,750.51 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది, చివరికి 280.16 పాయింట్ల నష్టంతో 80,148.88 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 65.55 పాయింట్ల నష్టంతో 24,413.50 పాయింట్ల నష్టంతో 24,413.50పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువరూ.83.64గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోగా, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.65 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,414 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా బంగారం గరిష్టాల వద్ద కొనసాగుతున్నా, కస్టమ్స్ డ్యూటీ తగ్గించడంతో దేశీయంగా బంగారం ధర తగ్గడం విశేషం.



## కటారియా ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 24:** స్మాల్ క్యాప్ కంపెనీ కటారియా ఇండస్ట్రీస్ స్టాక్ మార్కెట్లో బుధవారం బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. కంపెనీ షేర్లు తొలిరోజే ఇన్వెస్టర్ల సొమ్మును డబుల్ చేశాయి. బుధవారం కటారియా ఇండస్ట్రీస్ షేర్లు మార్కెట్లో 90శాతం ప్రీమియంతో రూ.182.40వద్ద ఒక్కోటి లిస్ట్ అయ్యాయి. అయితే వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో షేరు గరిష్ట ధరను రూ.96గా నిర్ణయించింది. వాస్తవానికి కటారియా ఐపిఒ జులై 16 నుంచి 19వరకు రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.54.58 కోట్లను సమీకరించింది. విజయవంతంగా లిస్టింగ్ జరిగిన తర్వాత కటారియా ఇండస్ట్రీస్‌షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో స్టాక్ ధర రూ.191.50కి చేరాయి. ఇష్యూ ధర రూ.96తో పోలిస్తే కటారియా ఇండస్ట్రీస్ షేర్లు దాదాపు 100 శాతం పెరిగాయి. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో లిస్టింగ్ రోజునే కంపెనీ షేర్లు ఇన్వెస్టర్ల సొమ్మును రెట్టింపు చేశాయి. కంపెనీ ఐపిఒ ద్వారా వచ్చిన మొత్తాన్ని యంత్రాల కొనుగోలుకు, రుణాల చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కంపెనీ ప్రమోటర్లుగా సునీలన కటారియా, అరుణ్ కటారియా, అనుప్ కటారి



యా ఉన్నారు. కటారియా ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 393.87 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 274.61 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో ఐపిఒలో 970.17 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 171.04 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో ఐపిఒలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా ఉంచింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు కనీసం రూ.1,15,200 ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది.

## బడ్జెట్‌తో లాభపడ్డ, నష్టపోయిన కంపెనీలివే..

**ముంబై, జులై 24:** బడ్జెట్ రోజున దేశీయ స్టాక్ మార్కెట్ల లో భారీ హెచ్చుతగ్గులు భారతీయ బిలియనీర్ల సంపద పై కూడా ప్రభావం చూపాయి. సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీల్లో లార్సెన్ అండ్ టూబ్రో, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు బడ్జెట్ రోజున నష్టపోయాయి. మార్కెట్లలో లాభపడిన షేర్ల యజమానులపై కాసుల పంట కురియగా, నష్టపోయిన స్టాక్స్ తమ యజమానుల విలువను తగ్గించాయి. బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం టాప్-10 బిలియనీర్లలో కేవలం ముగ్గురు మాత్రమే తమ సంపదలో క్షీణతను చూశారని వెల్లడైంది. ఈ క్రమంలో ముందుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ సందప 1.10 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయి అంబానీ విలువ 112 బిలియన్ డాలర్లకు తగ్గింది. ఇక నష్టాల్లో రెండవ స్థానంలో అజీమ్ ప్రేమ్‌జీ నిలిచారు. ఈయనకు చెందిన విప్రో షేర్లలో పతనం నికర విలువలో 123 మిలియన్ డాలర్ల పతనాన్ని కలిగించి 28.4 బిలియన్ డాలర్లకు చేరుకునేలా చేసింది. ఇక నష్టపోయిన వారిలో చివరి స్థానంలో కుమార మంగళం బిర్లా 200 మిలియన్ డాలర్ల సంపద కోల్పోయి 22.2 బిలియన్ డాలర్ల సందపతో మిగిలారు. ఇక నిర్మలమ్మ బడ్జెట్ ప్రధానంగా గౌతమ్ అదానీని సంతోషంలో ముంచేసిందని చెప్పుకోవచ్చు. అదానీ సందప 751 మిలియన్ డాలర్లు పెరిగి నికర విలువ 102 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే షాపూర్ మిస్త్రీ సంపద 219 మిలియన్‌డాలర్లు పెరిగి 40.50 బిలియన్ డాలర్లకు చేరుకుంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కుచెందిన శివ్ నాడార్ బడ్జెట్ రోజున 409 మిలియన్ డాలర్లు సంపాదించి నికర విలువను 37.2 బిలియన్ డాలర్లకు పెంచుకున్నారు. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ యజమాని సావిత్రి జిందాల్ సంపద 10.5 మిలియన్ డాలర్లు పెరిగి 33.7 బిలియన్ డాలర్లుగా మారింది. దిలీప్ షాంఘ్వీ నికర విలువ 264 మిలియన్ డాలర్లు పెరిగి 26.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక డీమార్ట్ రిటైల్ స్టోర్ల అధినేత రాధాకిషన్ దమానీ సంపద బడ్జెట్ ఒక్కరోజు 234 మిలియన్ డాలర్లు పెరిగి 24 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక లిస్టులో చివరిగా ఉన్న సునీల్ మిట్టల్ సందప స్వలనపంగా 4 మిలియన్ డాలర్లు మాత్రమే పెరగడంతో మొత్తం సంపద 23.2 డాలర్లకు చేరుకుంది.



## వడ్డీరేట్లు సవరించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, జులై 24:** దేశీయ ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. రూ.3 కోట్ల కంటే తక్కువ మొత్తం గత ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును పెంచింది. పెరిగిన ఈ కొత్త వడ్డీరేట్లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది. పెంపు తర్వాత, సాధారణ పౌరులకు గరిష్టంగా 7.40 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.90 శాతం గరిష్ట వడ్డీరేటు లభిస్తుంది. బ్యాంకు తన అధికారిక సైట్‌లో పేర్కొన్నదాని ప్రకారం, వడ్డీరేట్లు ఇలా ఉన్నాయి. 7 నుంచి 29 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3శాతం వడ్డీరేటు లభిస్తుంది. 30-45 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50శాతం, 46 రోజుల నుంచి ఆరు నెలలలోపు ఎఫ్‌డిల పై 4.50శాతం, ఒక సంవత్సరం-15 నెలలలోపు 6.60శాతం, 15 నెలల నుంచి 18 నెలలలోపు 7.10శాతం వడ్డీరేటు లభిస్తుంది. 18 నెలలనుంచి 21 నెలలకు 7.25 శాతం, 21 నెలల నుంచి రెండు యేళ్ల పదకొండు నెలలలోపు 7శాతం వడ్డీరేటు లభిస్తుంది. అయితే సీనియర్ సిటిజన్లకు మరింత ఎక్కువ వడ్డీ ఉంది.



## డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహకాలు తగ్గింపు

**న్యూఢిల్లీ, జులై 24:** రూపే డెబిట్ కార్డులు, యుపిఐ ద్వారా చేసే డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహనికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారు. ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.3,500 కోట్లతో పోలిస్తే ఇటీవల ప్రవేశపెట్టిన పూర్తికాల బడ్జెట్‌లో కేటాయింపులను రూ.1,441 కోట్లకు తగ్గిస్తున్నట్లు చెప్పారు. గత యేడాది బడ్జెట్‌లో రూపే డెబిట్ కార్డులు, తక్కువ మొత్తంలో జరిగే బిహెచ్ఐఎం-యుపిఐ లావాదేవీలను ప్రోత్సహించేందుకు యూనియన్ రూ.2,485 కోట్లకు కేటాయించారు. ఫిబ్రవరి, 2024లో విడుదల చేసిన మధ్యంతర బడ్జెట్‌లోనూ ఇందు కోసం రూ.3,500 కోట్లను ప్రతిపాదించారు. కానీ తాజా కేంద్ర పద్దుల లెక్కల్లో మాత్రం ఈ ప్రోత్సాహకాలను రూ.1,441 కోట్లకు తగ్గించారు. బడ్జెట్‌లో కేంద్రం విడుదల చేసే డిజిటల్ పేమెంట్ ప్రోత్సాహక నిధులు ఫిన్‌టెక్, బ్యాంకింగ్ పరిశ్రమపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని థర్డ్‌పార్టీ పేమెంట్ యాప్‌లు ఈ విభాగంలో ఆధిపత్యం సాగిస్తున్నాయని ఆర్‌బిఐ హెచ్చరించింది. ఆ సంస్థలు అందించే సేవల్లో ఏదైనా అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగదారులు ఇబ్బందులుపడాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. భారతీయ వ్యాపార లావాదేవీలు 69 శాతం డిజిటల్ చెల్లింపుల ద్వారానే జరుగుతున్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. పాన్ షాపులు, పండ్లు, పూల విక్రయదారులు, ఫుడ్ స్టాల్స్, కిరాణా దుకాణాలు వంటి వీధి వ్యాపారులు కూడా డిజిటల్ పేమెంట్స్ మీద ఆసక్తి చూపుతున్నారు. రాబోయే రోజుల్లో డిజిటల్ లావాదేవీలు మరింత పెరుగుతాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.



## చమురు దిగుమతికి అమెరికా ఓకే!

**న్యూఢిల్లీ, జులై 24:** వెనిజువెలా నుంచి ముడిచమురు దిగుమతికి దేశీయ అతిపెద్ద చమురుశుద్ధి సంస్థ 'రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్'కు మార్గం సుగమమైనట్లు తెలిసింది. అందుకు అమెరికా అనుమతించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ కీలక వ్యక్తి వెల్లడించారు. ఆ దేశం నుంచి చమురు దిగుమతిపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించిన విషయం విదితమే. అనుమతి లభించినట్లు ఇటు రిలయన్స్ గానీ, అటు అమెరికా గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గత యేడాది వెనిజువెలా నుంచి భారత్ దిగుమతి చేసుకున్న చమురులో 90శాతం వాటా రిలయన్స్‌దే కావడం విశేషం. అమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేయడంతో భారత్ మళ్లీ అక్కడి నుంచి దిగుమతులు పునరుద్ధరించింది. అధ్యక్షుడు నికోలస్ మదురో, ప్రతిపక్షాల మధ్య నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఒప్పందం కుదరటంతో అమెరికా ఆంక్షలు ఎత్తివేసింది. కానీ, దీన్ని అమలు చేయడంలో విఫలమవడంతో ఏప్రిల్‌లో తిరిగి విధించింది. అప్పటి నుంచి రిలయన్స్ సహా కొన్ని చమురు సంస్థలు చమురు దిగుమతి కోసం అమెరికా ట్రెజరీ విభాగానికి దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జిసి అనుబంధ కంపెనీ ఓఎన్‌జిసి విదేశ్ కూడా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.